www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం
26-2-2024

సంపుటి : 20 సంచిక : 166

పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## విఐపి డ్రైవర్లందరికీ డ్రైవింగ్ పరీక్షలు



హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) : కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అనుమానాస్పద మృతి నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఇతర వీఐపీల డ్రైవర్లకు డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల వీఐపీలకు సంబంధించిన ప్రమాదాలు, కొన్ని ప్రమాదాలు ప్రాణాంతకంగా మారడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన

➤ మిగతా 2వ పేజీలో..

### అరేబియా సముద్ర నీటి అడుగున

# ద్వారకాధీశుడికి

## మోడీ పూజలు



- అరేబియా సముద్రం నీటి అడుగున పూజలు నిర్వహించిన పీఎం మోడీ..
- రూ.41వేల కోట్లతో 2వేలకు పైగా రైల్వే మౌళిక సౌకర్యాలకు ప్రధాని మోదీ శ్రీకారం..
- మంగళగిరి సహా ఐదు ఎయిమ్స్‌లను ప్రారంభించిన ప్రధాని మోదీ



భారతీయ రైల్వేలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం బిజీగా ఉన్నారు. సెమీ హైస్పీడ్ రైళ్లను నడపడం ద్వారా భారతీయ రైల్వేల సామర్థ్యాన్ని పెంచారు. ముఖ్యంగా రైల్వే మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రధాని మోదీ ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి సంబంధించి అమృత్ భారత్ స్టేషన్ల ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇన్స్పిరేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యునికేషన్ క్యాంపెయిన్ కింద ఫిబ్రవరి 26న భారతీయ రైల్వేలకు ప్రధాని మోదీ పెద్ద బహుమతి ఇవ్వనున్నారు. అదే సమయంలో మేక్ ఇన్ ఇండియా వందే భారత్ రైలు కూడా 5 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) : ప్రధాని నరేంద్రమోడీ ఈ రోజు గుజరాత్ రాష్ట్రంలో పర్యటించారు. శ్రీకృష్ణుడు నడయాడిన నేలగా ప్రసిద్ధి చెందిన ద్వారక ప్రస్తుతం అరేబియా సముద్రంలో మునిగిందని భావిస్తుంటారు. పీఎం మోడీ అరేబియా సముద్ర నీటి అడుగున ద్వారకాధీశుడికి పూజలు నిర్వహించారు. శతాబ్దాల క్రితం శ్రీకృష్ణుడు పాలించిన ద్వారకా సముద్ర అడుగు భాగంలో ఉందని హిందువులు నమ్ముతారు. బెట్ ద్వారకా ద్వీపం సమీపంలో స్కూబా డైవింగ్ నిర్వహిస్తారు. ఈ ప్రాంతంలో పురాతత్వ శాస్త్రవేత్తలు కనుగొన్న పురాతన ద్వారక నగరం అవశేషాలను చూడవచ్చు. హిందూ గ్రంథాల్లో ఈ పురాతన ద్వారక నగరం గురించి ప్రస్తావించారు. శ్రీకృష్ణుడు ద్వారక నుంచి నిష్క్రమించిన తర్వాత ఈ నగరం సముద్రంలో కలిసిపోయినట్లు పురాణాల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రధాని నిర్వహించిన పూజలకు సంబంధించి ఫోటోలు వైరల్ అయ్యాయి. "నీటిలో మునిగిపోయిన ద్వారకా నగరంలో ప్రార్థన చేయడం చాలా దివ్యమైన అనుభవం. నేను ఆధ్యాత్మిక వైభవం మరియు కాలాతీత భక్తితో ముడిపడి ఉన్నానని భావించాను. భగవాన్ శ్రీ కృష్ణుడు మా అందరినీ ఆశీర్వదించాలి" అని ప్రధాని ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. "నేను సముద్రం లోతుకి వెళ్లినప్పుడు, దైవత్వాన్ని అనుభవించానని, ద్వారకాధీశుడి ముందు నమస్కరించి, నెమలి ఈకలను శ్రీకృష్ణుడి పాదాల ముందు ఉంచానని, పురాతన ద్వారకా నగర అవశేషాలను చూడటంతో నా దశాబ్దాల కల నెరవేరింది" అని ఆయన అన్నారు. ఆదివారం ఉదయం గుజరాత్ లోని దేవభూమి ద్వారక జిల్లాలో బెట్ ద్వారకా ద్వీపాన్ని ఓఖా ప్రధాన భూభాగాన్ని కలిపేందుకు అరేబియా సముద్రంపై 2.32 కి.మీ.ల పొడవైన, దేశంలోనే అతి పొడవైన తీగల వంతెన 'సుదర్శన్ సేతు'ని ప్రధాని ప్రారంభించారు.

➤ మిగతా 2వ పేజీలో..

### రేవంత్‌రెడ్డి పాత బుద్ధులు

# బయటకొస్తున్నయ్



*అప్పుడేమో అందరికీ 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఇస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా అచ్చంపేటలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పాల్గొన్నారు.*

- తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్
- రూ.500కే సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్నారు..
- తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆరే..
- అప్పుడేమో అందరికీ 200 యూనిట్ల ఫ్రీ కరెంటు అన్నడు..
- ఇప్పుడు కొందరికే అంటున్నడు : కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) : ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మరి కొద్ది రోజులు భరిస్తామని.. తర్వాత వాళ్లు ఇటుకలతోని కొడితే తాము రాళ్లతోనే కొడతామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతడని ముందే చెప్పి ఉంటే కాంగ్రెస్‌కి 30 సీట్లు కూడా రాకపోవునన్నారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎవరూ అనుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లెక్క మాట్లాడడం లేదని.. లంకె బిందెల దొంగ లెక్క మాట్లాడుతున్నాడన్నారు. లంకె బిందెల కోసం దొంగలు అర్ధరాత్రి తిరుగుతారని.. కానీ సచివాలయంలో రాజకీయ నాయకులు తిరుగరన్నారు. లంకె బిందెలు వెతికే రేవంత్ రెడ్డి పాత బుద్ధులు మళ్లీ బయటకి వస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన

➤ మిగతా 2వ పేజీలో..




## తెలంగాణలో 6 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన బీజేపీ

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) : భారతీయ జనతా పార్టీ తెలంగాణలో ఆరు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ప్రస్తుతం ఉన్న నలుగురు సిట్టింగ్ ఎంపీల్లో ముగ్గురికి మళ్లీ సీట్లు ఖరారయ్యాయి. మరో సిట్టింగ్ ఎంపీ సోయం బాపూరావు పేరును బీజేపీ అధిష్ఠానం తొలి జాబితాలో ప్రకటించలేదు. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్ సభ స్థానాలకుగాను 6 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన బీజేపీ మరో 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

2లో..

### భవిష్యత్తు లేని పార్టీ

# బీఆర్ఎస్

**బీజేపీ విజయ సంకల్ప యాత్రలో కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు**




### విచారణకు...

# హాజరుకాలేను



- నోటీసులు రద్దు చేయండి
- లేదంటే ఉపసంహరించుకోండి
- సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) : సీఆర్పీసీ సెక్షన్ 41 కింద జారీ చేసిన నోటీసులు రద్దయినా చేయాలని లేదంటే ఉపసంహరించుకోవాలని సీబీఐని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. ఈ మేరకు ఆమె ఆదివారం సీబీఐకి లేఖ రాశారు. ఒకవేళ నా నుంచి సీబీఐకి ఏవైనా ప్రశ్నలకు సమాధానం, సమాచారం కావాలనుకుంటే వర్చువల్ పద్ధతిలో హాజరయ్యేందుకు అందుబాటులో ఉంటానన్నారు. ముందే నిర్ణయించిన కార్యక్రమాలు

➤ మిగతా 2వ పేజీలో..

### సంక్షేమానికి కాంగ్రెస్

# కట్టుబడి ఉంది

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**




### అవగాహన లేక అప్పట్లో

# బీజేపీలో చేరా

- కవితకు నోటీసుల విషయం డ్రామానే
- అరెస్ట్‌పై జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా కాకుండా బీఆర్ఎస్, బీజేపీ కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఆరోపించారు. ఆదివారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో 14 ఎంపీ సీట్లు

➤ 2వ పేజీలో..

### మార్చి 10న జరిగేది

# టీజర్ మాత్రమే

**ప్రధాని మోడీ బెంగాల్ పర్యటన నేపథ్యంలో.. భారీ ర్యాలీకి పిలుపునిచ్చిన మమతా బెనర్జీ**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) : పశ్చిమ బెంగాల్ రాజకీయాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడటంతో సందేశ్‌ఖలీ ప్రాంతంలో మహిళలు తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) నేతలకు వ్యతిరేకంగా తిరగబడుతున్నారు. గత రెండు వారాలుగా ఈ ప్రాంతం నిరసనలతో అట్టుడుకుతోంది. మహిళల ఆందోళనలకు బీజేపీ మద్దతు ఇచ్చింది. సందేశ్‌ఖలి ఘటన లోక్‌సభ

➤ 2వ పేజీలో..

### పెద్దల మదిలో

# పెద్దపల్లి వాసు

**కాంగ్రెస్ నుండి అవకాశం • అగ్ర నాయకులతో సత్సంబంధాలు • కలిసి రానున్న విధేయత**



(ప్రత్యేక ప్రతినిధి, నినాదం న్యూస్):తెలంగాణలో ఉన్న పార్లమెంటు స్థానాల్లో ఎస్సీ స్థానాలపై కాంగ్రెస్ పార్టీ కాస్త ఎక్కువ దృష్టి పెట్టినట్లు ప్రచారం ఉంది. పార్టీ విధేయులకు ఈసారి అవకాశం ఇస్తారన్న ప్రచారమూ ఉంది. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లా జూలపల్లి కి చెందిన సామా జిక సేవ కుడు, కాంగ్రెస్ పార్టీ విధేయుడు, అందరూ ఆప్తుడుగా భావిస్తూ 'వాసు' అని పిలుచుకునే ఆసంపల్లి శ్రీనివాస్ పేరును కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుత మంథని ఎమ్మెల్యే, ఐటి, సమాచార శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రధాన అనుచరుడుగా ఉండి, వైఎస్ ఆర్ హయాంలో కూడా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన వాడిగా వాసుకు పేరుంది. ఈయన పెద్దపల్లి, గోదా వరిఖనిలలో నిత్యం కార్యకర్తలతో టచ్‌లో ఉంటాడు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వాసు చాలాకాలంగా మాదిగ మిత్ర మండలితో పాటు పలు సామాజిక కార్యక్ర మాలు చేస్తున్నాడు. రామగుండం మంథని లతోపా టులోక్ సభ నియో జకవర్గంలోని ఎమ్మెల్యేలతో సత్సంబంధాలు ఉన్నాయి. ఇటీవలే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవ హారాల ఇన్చార్జ్ దీపా దాస్ మున్షీని కూడా వాసు కలి శారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాకముందు నుంచి కూడా పార్టీలో ఉన్న వాసు...,

పార్టీ కష్ట కాలంలోనూ కార్య కర్తలకు అండగా ఉంటూ పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారు. ఇదే అంశం ఆయనకు ఇప్పుడు కలిసి వచ్చే అవకాశం ఉంది.





# సీట్ల పంపకం కుదిరింది

**ఇక పొత్తు కుదిరినట్టే.. ఎట్టకేలకు రాహుల్ న్యాయ యాత్రలో అఖిలేశ్ యాదవ్..**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) : రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల పొత్తు పొసగక ఎడమొహం పెడమొహంగా ఉన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, బీఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ లు ఇవాళ ఒక్కచోట కలుసుకున్నారు. రాహుల్ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఆగ్రాలో అఖిలేష్ యాదవ్ ఈ యాత్రలో చేరారు. ఈ మేరకు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించడమే రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాల్ అని రాహుల్ అన్నారు. 'బీజేపీ హటావో, దేశ్ బచావో" అని అఖిలేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఎంపీ ఎలక్షన్ల కోసం కాంగ్రెస్, ఎస్పీల మధ్య సీట్ల పంపకాల ఒప్పందం ప్రకారం ఉత్తరప్రదేశ్‌లోని 80 లోక్‌సభ స్థానాలకుగాను ఎస్పీ 63 స్థానాల్లో, కాంగ్రెస్ 17 స్థానాల్లో పోటీ చేయనుంది. ఈ రోజు తెల్లవారుజామున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ అలీగఢ్‌లో యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్ర అలీఘర్ డివిజన్ నుంచి అమ్రోహా, సంభాల్, బులంద్‌షహర్, అలీఘర్,

➤ 2వ పేజీలో..

## విచారణకు హాజరుకాలేను..

ఉన్న రీత్యా ఈ నెల 26న విచారణకు హాజరుకావడం సాధ్యం కాదన్నారు. సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు ఇవ్వడం సబబు కాదన్నారు. 2022 డిసెంబర్‌లో అప్పటి ఐఓ ఇదే తరహా నోటీసును సెక్షన్ 160 కింద ఇచ్చారన్నారు. గతంలో జారీ చేసిన సెక్షన్ 160 నోటీసుకు ప్రస్తుత సెక్షన్ 41ఏ నోటీసు పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. సెక్షన్ 41ఏ కింద ఎందుకు, ఏ పరిస్థితుల్లో నోటీసులు ఇచ్చారో స్పష్టత లేదన్నారు. నోటీసు జారీ చేసిన సందర్భం కూడా ఆలోచింపజేస్తున్నదన్నారు.. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నోటీసులు జారీ చేయడం అనేక ప్రశ్నలకు తావునిస్తోందన్న కవిత.. నాకు ఎన్నికల ప్రచార బాధ్యతలు ఉన్నందున ఢిల్లీకి పిలవడం అనేది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా అవరోధం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఇది నా ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. సీబీఐ చేస్తున్న ఆరోపణల్లో నా పాత్ర లేదని.. పైగా కేసుకోర్టులో పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. ఈడీ నోటీసులు జారీ చేయగా తాను సుప్రీం కోర్టును ఆశ్రయించానని తెలిపారు. ఆ కేసు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్నందున.. తనను విచారణకు పిలవబోమని అదనపు సొలిసిటర్ జనరల్ సుప్రీం కోర్టుకు హామీ ఇచ్చారని ప్రస్తావించారు. సుప్రీంకోర్టులో హామీ సీబీఐకి కూడా వర్తిస్తుందని.. గతంలోనూ సీబీఐ బృందం హైదరాబాద్‌లోని తన నివాసానికి వచ్చినప్పుడు విచారణకు సహకరించానని తెలిపారు. నియమ నిబంధనలను కట్టుబడి ఉండే దేశ పౌరురాలిగా సీబీఐ దర్యాప్తుకు ఎప్పుడైనా తప్పకుండా సహకరిస్తానన్నారు. కానీ, 15 నెలల విరామం తర్వాత ఇప్పుడు పిలవడం, సెక్షన్ల మార్పు అనేక అనుమానాలకు తావిస్తుందంటూ అనుమానం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తమ పార్టీ కొన్ని బాధ్యతలు అప్పగించిందని.. రానున్న ఆరు వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం, సమావేశాల షెడ్యూల్ ఖరారైందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రానున్న 6 వారాల పాటు పార్టీ సమావేశాల్లో పాల్గొంటానన్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 26వ తేదీన విచారణకు హాజరుకాలేనని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జారీ చేసిన నోటీసులను నిలిపివేతకు పరిశీలించాలని కోరారు.

### అరేబియా సముద్ర నీటి అడుగున

# ద్వారకాధీశుడికి మోడీ పూజలు

ఈ వంతెన నిర్మాణానికి రూ. 979 కోట్ల వ్యయం అయ్యింది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న 2000కు పైగా రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవంతో పాటు శంకుస్థాపన చేస్తారు. ఇందులో ముఖ్యంగా అమృత్ స్టేషన్, ఉన్నాయి. ఫిబ్రవరి 26న అమృత్ స్టేషన్ పథకం కింద కోట్లాది రూపాయల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దీని కింద దేశవ్యాప్తంగా 553 రైల్వే స్టేషన్లు , 1,500 రోడ్డు ఓవర్‌బ్రిడ్జిలు, అండర్‌పాస్‌ల పునరాభివృద్ధికి పునాది రాయి వేయనున్నారు. 26 ఫిబ్రవరి, 2024 సోమవారం రోజున మధ్యాహ్నం 12.30 గం?టలకు దేశవ్యాప్తంగా రూ.41,000 కోట్ల విలువ గల సుమారు 2000 రైల్వే మౌలిక సౌకర్యాల కల్పన ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా జాతికి అంకితం చేయనున్నారు. ప్రధాన మంత్రి తరచుగా రైల్వే స్టేషన్లలో ప్రపంచ స్థాయి సదుపాయాల కల్పన ఆవశ్యకతను ప్రస్తావిస్తున్న విషయం తెలిసిందే. ఈ దిశగా ఆయన అమృత్ భారత్ స్టేషన్ పథక కింద 553 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడం పెద్ద ముందడుగు. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న ఈ స్టేషన్లను రూ.19,000 కోట్లతో పునరాభివృద్ధి చేయడం జరుగుతుంది. ఈ స్టేషన్లు నగరాల ఇరువైపులను కలుపుతూ 'సిటీ కేంద్రాలుగా' వ్యవహరిస్తాయి. ఈ స్టేషన్లలో రూఫ్ ప్లాజా, సుందరీకరణ, అంతర్గత మోడల్ అనుసంధానం, మెరుగుపరిచిన ఆధునిక ముఖద్వారాలు, పిల్లల ఆటస్థలం, కియోస్కలు, ఫుడ్ కోర్టులు వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. ఇవి పర్యావరణహితంగానూ, దివ్యాంగులకు సౌకర్యవంతగానూ తీర్చిదిద్దుతున్నారు. ఈ స్టేషన్ భవనాలను స్థానిక సంస్కృతి, వారసత్వం, రూపశైలితో కూడి ఉంటాయి. అంతేగాకుండా, ప్రధాన మంత్రి రూ.385 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేయబడిన ఉత్తరప్రదేశ్, గోమతి నగర్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తారు. భవిష్యత్తులో ఈ రైల్వే స్టేషనులో పెరుగనున్న ప్రయాణికుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని స్టేషన్‌కు వేర్వేరు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయడం జరిగింది. సెంట్రల్ ఎయిర్‌కండిషనింగ్ చేయబడిన ఈ రైల్వే స్టేషనులో ఎయిర్ కాంకోర్స్, సాఫీ రాకోకలు, ఫుడ్ కోర్టులు, సరపడా పార్కింగ్ ప్రదేశాల వంటి ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధాన మంత్రి 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వ్యాప్తంగా రూ.21,520 కోట్ల వ్యయం కాగల 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌లకు కూడా శంకుస్థాపన, ప్రారంభోత్సవం ద్వారా జాతికి అంకితం చేయనున్నారు. ఈ ప్రాజెక్టులు రైలు ప్రయాణంలో రద్దీని తగ్గించడమే కాకుండా భద్రత, అనుసంధానంలో పెంపుదల, సామర్థ్యంలో పెరుగుదల, సమర్థతను పెంచుతాయి.

దేశవ్యాప్తంగా ఒకేరోజు ఐదు ఎయిమ్స్ ఆసుపత్రులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతికి అంకితం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం గుంటూరు జిల్లా మంగళగిరిలో నిర్మించిన ఎయిమ్స్‌ను ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. మంగళగిరితో పాటు రాజ్‌కోట్ (గుజరాత్), బఠిండా (పంజాబ్), రాయ్‌బరేలి (ఉత్తరప్రదేశ్), కల్యాణి (పశ్చిమబెంగాల్) నగరాల్లో ఎయిమ్స్ ఆస్పత్రులను ప్రారంభించిన సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగించారు. "స్వాతంత్ర్యం వచ్చాక 50ఏళ్ల వరకు దేశంలో ఒకే ఒక్క ఎయిమ్స్ ఉండేది. అది కూడా దిల్లీలోనే. ఏడు ఎయిమ్స్‌లకు మాత్రమే ఆమోదం లభించింది. కానీ అవీ పూర్తి కాలేదు. ఈరోజు ఏడు కొత్త ఎయిమ్స్‌లకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు జరిగాయి. గత ఆరేడు దశాబ్దాల్లో జరిగిన దానికంటే చాలా వేగంగా దేశాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నా" అని ప్రధాని మోదీ అన్నారు.

## రేవంత్‌రెడ్డి పాత బుద్ధులు బయటకొస్తున్నయ్

తర్వాత రైతుబంధు కోసం మొహాలు చూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కరెంటు కోతలు, తాగునీటి గోసలు ప్రారంభమయ్యాయన్నారు. ఇదే మార్పు అంటే అని ప్రశ్నించారు. మిషన్ భగీరథను నిర్వహించే తెలివి కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే అధికారంలోకి వస్తామని అనుకోలేదని.. అందుకే అడ్డగోలుగా హామీలు ఇచ్చారని.. అందరికీ అన్ని ఇస్తామన్నారు. అప్పుడేమో అందరికీ అన్ని ఇప్పుడేమో కొందరికి మాత్రమే కొన్ని ఇస్తామంటున్నారన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారన్నారు. ఆడబిడ్డలకి రూ.2,500 ప్రతినెలా ఇస్తామన్నారని.. ఇంట్లో అవ్వతాతలకు ఇద్దరికీ రూ. 4వేల చొప్పున ఇస్తామని చెప్పారని.. ఎలక్షన్ కమిషన్ లెక్క ప్రకారం.. ఒకటి కాదు రెండు కాదు 1.67 లక్షల మంది ఆడబిడ్డలున్నారన్నారు. వాళ్లందరి నెలకు రూ.2,500 ఎప్పుడిస్తారని ఎదురుచూస్తున్నారన్నారు. రూ.500 సిలిండర్ అన్నాడని.. 1.24కోట్ల గ్యాస్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయని.. వాళ్లంతా సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. 200 యూనిట్లు ఫ్రీ అని అప్పుడేమో అందరికీ అన్ని ఇస్తా అన్నాడని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని మండిపడ్డారు. వందరోజుల పాటు ప్రభుత్వానికి అవకాశం ఇద్దాం అనుకున్నామని.. శ్రీకృష్ణుడు శిశుపాలుడి 100 తప్పులు లెక్కపెట్టినట్లు ఆగుదామనుకున్నాం కానీ.. కానీ తొలి అసెంబ్లీ సమావేశంలోనే బీఆర్ఎస్ పార్టీపై, తమపై, పార్టీ అధినేతపై అడ్డగోలుగా విమర్శలు చేశారన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి పదవులు ఆశించకుండా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ కోసం సంవత్సరాల పాటు కష్టపడి పని చేశారన్నారు. వారందరికీ భవిష్యత్తు పైన భరోసా ఉంది నమ్మకం ఉన్నదన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలను ఒక్క సంవత్సరం కాపాడుకుంటే ఆ కార్యకర్తలే నాయకులను కాపాడుకుంటారన్నారు. వచ్చిపోయే ముఖ్యమంత్రులు ఎంతమంది ఉన్నా.. తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్ ఒక్కరేనన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చరిత్రను ఎవరు చెరిపేయలేరన్నారు. మోదీ హవా లేదని.. ఏం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డికి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వని ప్రధాని మోదీ గురించి మనమెందుకు ఆలోచించాలన్నారు. కృష్ణానదిపై ఉన్న నీళ్లన్నింటిని కేఆర్ఎంబీకి అప్పజెప్పి, ఢిల్లీ వాళ్ల చేతిలో పెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. నల్లగొండలో పార్టీ మీటింగ్ పెడితే దెబ్బకు అసెంబ్లీలో తీర్మానం పెట్టి కేఆర్ఎంబీకి ఇయ్యలేనని తీర్మానం పెట్టిండన్నారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలకు దెబ్బకొడుతున్నాయని ఆరోపించారు. అందుకే ఏ రోజు అయినా ఈ గులాబీ జెండా ఉంటేనే తెలంగాణ ప్రయోజనాలు గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాపాడబడతాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీ సాధించి పూర్వవైభవాన్ని సాధించుకుందామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారును వంద కిలోమీటర్ల స్పీడ్‌తో నడిపిద్దామన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని మళ్లీ గెలిపిస్తారన్న విశ్వాసం మాకు ఉన్నదన్నారు.

### తెలంగాణలో 6 లోక్‌సభ స్థానాలకు

## అభ్యర్థులను ఖరారు చేసిన బీజేపీ..

ప్రస్తుతం ప్రకటించిన ఆరుగురు అభ్యర్థుల్లో కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్ ముగ్గురికి మళ్లీ వారి సిట్టింగ్ స్థానాలనే బీజేపీ హైకమాండ్ కేటాయించింది. కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నుంచి, బండి సంజయ్ కరీంనగర్ నుంచి, ధర్మపురి అరవింద్ నిజామాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీలుగా బరిలో దిగనున్నారు. వారితోపాటు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేవెళ్ల నుంచి, డాక్టర్ వెంకటేశ్వరరావు ఖమ్మం నుంచి, బూర నర్సయ్య గౌడ్ భువనగిరి నుంచి బీజేపీ అభ్యర్థులుగా ఖరారయ్యారు. కాగా, తెలంగాణలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో 16 స్థానాలు గెలువాలని బీజేపీ ప్రయత్నిస్తున్నది. అందులో భాగంగా గెలుపుగుర్రాలకే టికెట్‌లు ఇవ్వాలని నిర్ణయించింది. ఆ మేరకు ఇవాళ ఆరుగురు అభ్యర్థులతో తొలి జాబితాను వెల్లడించింది. వీరితోపాటు ఆదిలాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావుకు, మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణకు, మల్కాజ్‌గిరి నుంచి ఈటల రాజేందర్‌కు ఎంపీ టికెట్‌లు ఇవ్వాలని బీజేపీ నిర్ణయించినట్లు సమాచారం. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నుంచి పోటీచేసి ఓడిపోయిన రఘునందనరావుకు కూడా మెదక్ ఎంపీ టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది.

## మార్చి 10న జరిగేది టీజర్ మాత్రమే

ఎన్నికల ముందు మమతా బెనర్జీకి తీవ్ర ఇబ్బందిగా మారింది. ఇదిలా ఉంటే మార్చి 1,2,6 తేదీల్లో పశ్చిమ బెంగాల్‌లోని పలు ప్రాంతాల్లో ప్రధాని నరేంద్రమోడీ ర్యాలీలు నిర్వహించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. ప్రధాని మోదీ మార్చి 1న హుగ్లీ జిల్లాలోని ఆరంబాగ్, మార్చి 2న నదియా జిల్లాలోని కృష్ణానగర్ మరియు మార్చి 6న ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాసత్‌లో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అల్లర్లతో హింసాత్మకంగా ఉన్న సందేశ్‌ఖలీ ప్రాంతం ఉత్తర 24 పరగణాల జిల్లాలోనే ఉంది. ఇదిలా ఉంటే, టీఎంసీ నేతలు, కార్యకర్తలపై భూ కుంభకోణాలు, లైంగిక నేరాల వంటి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తృణమూల్ భారీ ర్యాలీకి పిలుపునిచ్చింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో మార్చి 10న సీఎం మమతా బెనర్జీ ఆధ్వర్యంలో 'జన గర్జన' సభ జరగబోతున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ చెప్పారు. "మార్చి 10న జరిగేది టీజర్ మాత్రమే అని, అసలు సినిమా ఎన్నికల్లో ఉంటుంది" అని అన్నారు.

## భారీగా పెరిగిన వెల్లుల్లి ధరలు..

### పంటకు సీసీటీవీ, తుపాకీలతో కాపలా



ఇప్పటి వరకు ఆభరణాల దుకాణాలు లేదా బ్యాంకుల వద్ద కాపలా కాస్తున్న తుపాకీ పట్టుకున్న గార్డులను చూసి ఉంటారు. అయితే పొలాల్లో ఇలాంటి దృశ్యాలు చూడడం కాస్త వింతగా అనిపించవచ్చు. కానీ మధ్యప్రదేశ్‌లో ప్రస్తుతం అలాంటిదే జరుగుతోంది. కారణం ఇక్కడ వెల్లుల్లి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రాష్ట్రంలో వెల్లుల్లి ధర బాగా పెరిగిపోవడంతో రైతులు తమ పొలాల్లో కాపలాగా ఉండేందుకు తుపాకీ పట్టుకునే గార్డులను, సీసీ కెమెరాలను పెట్టుకోవాల్సి వస్తోంది. రాష్ట్రంలో వెల్లుల్లి ధర రిటైల్ మార్కెట్‌లో రూ.400 దాటిందని, హోల్‌సేల్ మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు పలుకుతున్నాయని పలువురు రైతులు పేర్కొంటున్నారు. జిల్లా కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలోని ఉజ్జయినిలోని చింతామన్ రోడ్డులోని మంగ్రోలా గ్రామంలో సెక్యూరిటీ గార్డులు, రైతులు తుపాకులు పట్టుకుని పంటలు పండిన పొలాల్లో తిరుగుతూ కనిపించారు. చాలా మంది సంపన్న రైతులు లను అమర్చారు. మానిటర్లలో తమ పొలాలను పర్యవేక్షిస్తున్నారు. చాలా మంది రైతుల పంటలను దొంగలు ఎత్తుకెళ్లారని రైతు భరత్‌సింగ్ బాయిస్ తెలిపారు. కాబట్టి ఇప్పుడు అతను వెల్లుల్లి పంటను తన 13 బిఘాలలో వేసి భూమిని కాపాడుతున్నాడు. గత రెండేళ్లుగా వెల్లుల్లి సాగులో భారీ నష్టాలు చవిచూడాల్సి వచ్చిందని, అయితే ఈ ఏడాది అదృష్టం కలిసివచ్చిందని బైస్ తెలిపారు. రైతులకు కిలో పంటకు రూ.200 లభిస్తోంది. మా వెల్లుల్లి పంట మరో 15 రోజుల్లో పండుతుంది కాబట్టి మేము మా పొలాన్ని ఈ విధంగా కాపాడుతున్నాము. భోపాల్‌కు చెందిన కూరగాయల వ్యాపారి మహ్మద్ సలీం, ఎకెఎస్ కంపెనీని నడుపుతూ, వెల్లుల్లి ధరలు ఈ స్థాయికి చేరుకోవడం తానెప్పుడూ చూడలేదన్నారు. 'హోల్ సేల్ మార్కెట్ లో నాణ్యమైన వెల్లుల్లి ధర కిలో రూ.200 పలుకుతోంది. మధ్యప్రదేశ్ అంతటా హోల్‌సేల్ ధరలు ప్రతిరోజూ హెచ్చుతగ్గులకు గురవుతున్నాయని సలీం చెప్పారు.

## భవిష్యత్తు లేని పార్టీ బీఆర్ఎస్

**మెదక్:** ఏప్రిల్ మొదటివారంలో పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నాడు బీజేపీ విజయ సంకల్ప యాత్ర తూప్రాన్ చేరుకుంది. ఈ యాత్రలో కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ ఒక్క ఎంపీ సీటు గెలవకున్న నష్టం లేదని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవినీతి పార్టీలు, కుటుంబ పార్టీలు అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంపీ ఎన్నికల్లో బీజేపీని దెబ్బతీసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని విరుచుకుపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17కి 17 సీట్లు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్‌ను రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఓడిస్తామని హెచ్చరించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంపీ ఎన్నికల తర్వాత విదేశాలకు వెళ్లిపోతారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేరని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకి ఓటేస్తే వృథా అయినట్టేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే సత్తా సీఎం రేవంత్ రెడ్డికి లేదని చెప్పారు. ఇంకో రెండు నెలలు అయితే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుందని వివరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే నాయకులను గ్రామాల్లో తిరగనీయబోమని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

## వివిపి డ్రైవర్లందరికీ డ్రైవింగ్ పరీక్షలు..

రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందడం తాజా ఘటన. విఐపి కార్లు నడిపే డ్రైవర్లందరికీ రవాణా శాఖ డ్రైవింగ్ పరీక్షలు నిర్వహిస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విఐపిలందరికీ సహకరించాలని కోరుతూ లేఖలు పంపుతామని ఆయన పేర్కొన్నారు. ఫిట్, అనుభవం, సమర్థులైన డ్రైవర్లను మాత్రమే వీఐపీ వాహనాలను నడిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. మారుమూల ప్రాంతాలకు వెళ్లేందుకు ఎంపిక చేసిన డ్రైవర్లను మాత్రమే నియమించాలని స్పష్టం చేశారు. లైసెన్సింగ్ నిబంధనలను మరింత కఠినతరం చేస్తామని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికే డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయనున్నారు. పెరుగుతున్న ప్రమాదాలు, మరణాలను అరికట్టడానికి ఇలాంటి నిబంధనలు అవసరమని ఆయన వాదించారు. కుల గణన గురించి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. బీహార్ తరహాలో అమలు చేయాలని యోచిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఇళ్ల నిర్మాణం కోసం లక్ష మందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తామని వివరించారు. కుల సర్వే విధివిధానాలపై చర్చించేందుకు త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కుల గణనపై విషయాలపై పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. బీహార్ తరహాలో అమలు చేయాలని యోచిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఇళ్ల నిర్మాణం కోసం లక్ష మందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తామని వివరించారు. కుల సర్వే విధివిధానాలపై చర్చించేందుకు త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

### బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు.. ఎనిమిదిమంది మృతి!

ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలోని ఓ బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు ఎనిమిది మృతదేహాలు లభ్యమైనట్లు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనలో పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక యంత్రాలు మంటలను ఆపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ఘటన జిల్లాలోని కోఖ్‌రాజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భర్వారీ పట్టణంలో చోటుచేసుకుంది. ఇప్పటి వరకు ఫ్యాక్టరీలో చిక్కుకున్న 10 మంది బాధితులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. వీరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ఫ్యాక్టరీలో ఇంకా ఎనిమిది మంది చిక్కుకున్నారని స్థానికులు అంటున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న యూపీ సీఎం యోగి అధికారులను అప్రమత్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, సహాయక చర్యలను వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు తగిన చికిత్స అందించాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.

## సీట్ల పంపకం కుదిరింది

హత్రాస్ మీదుగా సాగి ఆగ్రా డివిజన్‌లోకి ప్రవేశించింది. దేశంలో నిరుద్యోగం, రైతు సమస్యలు, ద్రవ్యోల్బణం పెరిగిపోయాయంటూ బీజేపీపై ప్రియాంక గాంధీ మండిపడ్డారు. మోదీ ప్రభుత్వంలో పేదలు అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌లు ఏడేళ్ల క్రితం ఆగ్రాలోనే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు - 2017 సందర్భంగా 12 కిలోమీటర్లు రోడ్ షో చేశారు. కాగా.. ప్రస్తుతం భారత్ జోడో న్యాయ్ యాత్ర సాగుతున్న అలీగఢ్, హత్రాస్ (రిజర్వ్‌డ్), ఆగ్రా (రిజర్వ్‌డ్), ఫతేపూర్ సిక్రీలను 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలుచుకోవడం గమనార్హం.

## రోగి ముక్కులో 150పురుగులు..

### ఏకంగా ఇళ్లే కట్టేసుకున్నాయి



ముక్కులో రక్తస్రావంతో బాధపడుతున్న ఓ వ్యక్తి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి చేరుకోగా.. అతడి పరిస్థితి చూసి వైద్యులు సైతం ఆశ్చర్యపోయారు. ముక్కులో ఈ అసాధారణ దృగ్విషయం ఘటన అమెరికాలో వెలుగు చూసింది. ఫ్లోరిడాకు చెందిన ఒక వ్యక్తి గత అక్టోబర్‌లో ముక్కు నుండి రక్తం నిరంతరం కారడంతో బాధపడుతున్నాడు. అంతకుముందు కొన్నిసార్లు రక్తస్రావం అప్పుడప్పుడు మాత్రమే అయ్యేది. ఆ తర్వాత క్రమంగా సమస్య తీవ్రత పెరిగింది. ఫిబ్రవరి 7న అతని సమస్య ఊహించని మలుపు తిరిగింది. అతని ముక్కు నుంచి నిరంతరం రక్తం కారుతోంది. దాంతో పాటు అతని ముక్కు, పెదవులు వాచిపోయాయి. వ్యక్తి పరిస్థితిని చూసిన వైద్యులు వెంటనే పలు పరీక్షలు నిర్వహించారు. రక్తస్రావం కావడానికి కారణం తెలియగానే వారు కూడా ఆశ్చర్యపోయారు. డాక్టర్లు అతని ముక్కులో సైనస్ తో పాటు దాదాపు 150 కీటకాలు తమ నివాసాన్ని ఏర్పరచుకున్నాయి. ఈ కీటకాలు అక్కడ మాంసాన్ని తింటుండడం డాక్టర్లు గమనించారు. దాని కారణంగా ముక్కు కుళ్ళిపోవడం, ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందడం ప్రారంభించాయి. అందులోని కొన్ని కీటకాలు మనుషుల గోళ్లంత పెద్దవి. ఈ సమస్యను పరిష్కరించేందుకు వైద్యులు వెంటనే రంగంలోకి దిగారు. ముక్కులో నుంచి క్రిములను ఒక్కొక్కటిగా తొలగించారు. ఆ వ్యక్తి ముక్కులోని మృతకణాలన్నింటినీ తొలగించి, యాంటీ పరాసిటిక్ మందులను ప్రయోగించారు. ఇదే పరిస్థితి ఎక్కువ కాలం ఉండి ఉంటే ప్రాణాపాయం జరిగేదని వైద్యులు తెలిపారు. రోగి సమస్య గురించి వైద్యులు చాలా ముఖ్యమైన విషయాలను చెప్పారు. రోగికి 30 సంవత్సరాల క్రితం ముక్కు క్యాన్సర్ వచ్చింది. ఆ సమయంలో వైద్యులు నాసికా కుహరంలో కొంత భాగాన్ని తొలగించారు . అక్కడ ఖాళీ ఉంది. దీని కారణంగా సంక్రమణకు అనుకూలమైన పరిస్థితులు సృష్టించబడ్డాయి. అక్టోబర్ నెలలో రోగి చేపలు పట్టేటప్పుడు నదిలో చేతులు కడుక్కోవడంతో అతని అజాగ్రత్త కారణంగా తన చేతుల నుండి క్రిములు ముక్కులోకి ప్రవేశించాయి. అప్పటికే ఇన్ ఫెక్షన్ కు అనుకూలమైన వాతావరణం ఉండడంతో పురుగులు పెరిగి రక్తస్రావానికి కారణమవుతాయి. ప్రస్తుతం రోగికి యాంటీ పరాసిటిక్ చికిత్స అందిస్తున్నామని, ఆ వ్యక్తి నెమ్మదిగా కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు.

## సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :**ఆరు గ్యారంటీల్లో రెండు అమలు అవుతున్నాయి మరో రెండు ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు. ఉచిత బస్ ప్రయాణం వల్లే మేడారం జాతరకు మహిళా భక్తులు పోటెత్తారని అన్నారు. ఈయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. 'సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటుంది. ఉద్యమం జరిగిందే ఉద్యోగాల కోసం. ఉద్యోగులు గత ప్రభుత్వం తెచ్చిన 317 జీవోతో స్థానికతకు దూరంగా వెళ్లారు. జీవో 46, జీవో 317లను సమీక్షించేందుకు సబ్ కమిటీ వేయడం హర్షణీయం. ఉమ్మడి జిల్లా మొత్తం ఒక జోన్ ఉండేలా ఉంటే మంచిది. ఉమ్మడి కరీంనగర్ 4 జోన్లుగా విభజించారు.దీంతో జూనియర్లు చేరిన చోట ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉండవు. సీనియర్లు అందరూ దగ్గరగా ఉండే చోటుకు వెళ్తే ఆ జోన్‌లో పదవీ విరమణ జరిగి ఉద్యోగ ఖాళీలు ఏర్పడతాయి. రాష్ట్రపతి ఉత్తర్వులకు లోబడే సవరణలు ఉంటాయి. ఏప్రిల్ చివరివారం లోపు కమిటీ నివేదిక ఇస్తే సంతోషం' అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు.

## వేరే కులానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నందుకు వ్యక్తి దారుణహత్య..



తమిళనాడులో పరువు హత్య జరిగింది. వేరే కులానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడనే కోపంతో అమ్మాయి బంధువులు ఒక వ్యక్తిని దారుణంగా నరికి హత్య చేశాడు. తల్లిదండ్రులకు ఇష్టం లేని పెళ్లి చేసుకోవడంతోనే హత్య జరిగినట్లు తెలుస్తోంది. ఈ నేరంలో అమ్మాయి బావ సహా ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితుడిని మెకానిక్‌గా పనిచేస్తున్న ప్రవీణ్(26)గా గుర్తించారు. ఈ ఘటన చెన్నై నగరంలోని పల్లికరణై సమీపంలో శనివారం చోటు చేసుకుంది. తీవ్రగాయాలైన ప్రవీణ్‌ని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. పోలీసులు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి నిందితులు స్టీఫెన్ కుమార్, జోతి లింగం, శ్రీరామ్, అశోక్, విష్ణు రాజ్, దినేష్‌లను అరెస్టు చేశారు. నాలుగు నెలల క్రితం ప్రవీణ్, షర్మిలలు తల్లిదండ్రులకు ఇష్టం లేకుండా పెళ్లి చేసుకున్నట్లు విచారణలో తేలింది. శనివారం ప్రవీణ్ భోజనం తీసుకువచ్చేందుకు ఇంటి నుంచి బటయకు వెళ్లిన సందర్భంతో షర్మిల సోదరుడు దినేష్, మరో నలుగురు ప్రవీణ్‌ని చుట్టుముట్టి దాడి చేశారు. ఆహారం తీసుకువచ్చేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి రెండు గంటలు గడిచినా ఇంటికి తిరిగి రాలేదని, నా కోడులు ఏడవడంతో ఏదో తప్పు జరిగిందని భావించానని, అప్పుడే విషయం తెలిసిందని ప్రవీణ్ తండ్రి గోపి కన్నీరుమున్నీరయ్యారు. నిందితులందరికి కఠిన శిక్ష పడాలని కోరారు. ఈ కేసులో తదుపరి విచారణ జరుగుతోంది.

## అవగాహనా లేక అప్పట్లో బీజేపీలో చేరా

గెలవడమే తమ టార్గెట్ అన్నారు. లిక్కర్ స్కామ్ తెరపైకి వచ్చినప్పుడు ఎంపీ బండి సంజయ్.. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అవుతుందని చెప్పారని ఏమైంది..? అని ప్రశ్నించారు. ఇప్పుడు కవితకు నోటీసుల విషయం కూడా అంతా డ్రామానే అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందంలో భాగంగానే కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చింది. వారు ఇప్పుడు మరో కొత్త నాటకానికి తెరలేపారు. ఆమెను అరెస్టు చేస్తే సానుభూతి వచ్చి.. ఓట్లు డైవర్ట్ అవుతాయని.. తర్వాత కాంగ్రెస్ ఓట్లు చీల్చాలనేది ఆ పార్టీ నేతల ఆలోచన అని ఆక్షేపించారు. గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం అని చెప్పారు. రాహుల్‌ను ప్రధానిగా చేయడం కోసం నిర్విరామంగా పనిచేస్తానని తెలిపారు. వైఎస్సార్ హయంలో తనను ఇబ్బంది పెట్టారని అన్నారు. వైఎస్సార్ లాంటి నేతను తాను ఎదురించానని.. అలాంటి నేత తనపై ప్రశంసలు కురిపించారని గుర్తుచేశారు. అప్పటి ఎస్పీ వ్యాస్ తన నియోజకవర్గంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారని చెప్పారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తనపై ఆయన తీవ్ర ఒత్తిడి చేశారని చెప్పారు. ఎన్నికల రోజు తనను అరెస్ట్ చేయాలని ప్రయత్నం చేశారని గుర్తుచేశారు. తనను 12 గంటల పాటు హౌస్ అరెస్ట్ చేశారని.. అయిన తన వర్గమే ఆ ఎన్నికల్లో గెలిచిందని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు.. కేసీఆర్‌ను పక్కన పెట్టడం వల్లే.. అప్పటి టీఆర్ఎస్ పార్టీను పెట్టారని.. తెలంగాణ కోసం కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ ఎక్కడ లేరని చెప్పారు. పార్లమెంట్‌లో మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మధుయాష్కి, పెద్దపల్లి వివేక్ వెంకటస్వామి, సిరిసిల్ల రాజయ్య, మంద జగన్నాధం తెలంగాణ కోసం పోరాడారని గుర్తుచేశారు. మాజీ ఎంపీ అంజన్ కూమర్ యాదవ్, సురేష్ షెట్కార్‌లు పార్టీ లైన్‌లో పని చేశారని వివరించారు. ఢిల్లీ గెస్ట్ హౌస్‌లో టీవీ చూసుకుంటూ కేసీఆర్ ఉన్నాడని చెప్పారు. తెలంగాణ ప్రకటించిన అనంతరం కేసీఆర్ మీడియా సమావేశం పెట్టి ఉద్యమాన్ని తన ఖాతాలో వేసుకున్నారని చెప్పారు.10 ఏళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని జగ్గారెడ్డి మండిపడ్డారు.


నినాదం
సోమవారం | తెలంగాణ
26-2- 2024
www.ninadam.co.in

## ఆచరణాత్మక మానవతావాది

# హేమలతా లవణం

జోగినీ దురాచార నిర్మూలన, నేరస్థుల సంస్కరణల కోసం అవిరళ కృషి జరిపిన మహిళా సంఘ సంస్కర్త, ప్రముఖ రచయిత్రి డాక్టర్ హేమలతా లవణం. స్వాతంత్ర్యానంతర భారత దేశంలో సంఘ సంస్కరణ ఉద్యమానికి అవిరళకృషి చేసిన ప్రముఖ సామాజిక సేవకురాలు. సంఘం విస్మృతుల్కైన దళితులను, గిరిజనులను సంస్కరణోద్యమ అజెండాలో చేర్చి సమకాలీన భారత చరిత్రలో ఒక ప్రధాన మైలురాయిగా మిగిలారు. సుప్రసిద్ధ కవి గుఱ్ఱం జాషువా కుమార్తెగా, సంఘసేవకుడు గోపరాజు రామచంద్రరావు (గోరా) కోడలిగా, లవణానికి జీవన సహచరిగా, అన్నింటినీ మించి సాంఘిక సంస్కర్తగా చిరపరిచితులు ఆమె. ఆస్తికురాలిగా జీవితం ప్రారంభించి, వాస్తవికత, సంఘదృష్టి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్న ఆమె నాస్తికురాలిగా మారారు. ప్రశ్నించే చైతన్యం, పరీక్షించే మనస్తత్వం, సమాజంలో అణగారిన ప్రజల అభ్యున్నతికి పాటుపడాలన్న తపన, దారిద్ర్యాన్ని, అసమానతలను తొలగించి తోటి మానవులకు తోడ్పడాలన్న ఆలోచన ఆమెను క్రొత్తపుంతలు తొక్కడానికి పురికొల్పాయి. తనలో నిహితమైన శక్తి సామర్థ్యాలను, సంఘ సంస్కరణాభిలాషను, సమాజ కళ్యాణ కార్యక్రమాలను పెంపొందించేందుకు ఆమె ముందడుగు వేశారు. స్టువర్టుపురం దొంగతనాలు వృత్తిగా జీవించిన కుటుంబాలను మంచి మార్గంలో పెట్టిన మనత హేమలతదే. హేమలతా లవణం (ఫిబ్రవరి 26, 1932 – మార్చి 20, 2008) గుంటూరు జిల్లా వినుకొండలో జాషువా మరియమ్మలకు 1932 సంవత్సరం ఫిబ్రవరి 26 న ఆఖరి సంతానంగా జన్మించారు. ఆమె ప్రాథమిక, మాధ్యమిక విద్య గుంటూరులో సాగింది. మద్రాసు క్వీన్స్ కళాశాలలో బి.ఏ బంగారు పతక గ్రహీత. నాస్తికత్వం, ప్రజాస్వామ్య విలువలు, గాంధేయ వాదం తదితర విలువలకు కట్టుబడిన గోరా కుమారుడు లవణంతో ఆమె వివాహం జరిగింది. వర్ణభేదాలను అతిక్రమించి జరిగిన ఆమె వివాహం అప్పట్లో సంచలనం కలిగించింది. వినోబా భావే భూదాన యాత్రలో ఆయనతో పాటు చంబల్ లోయలో పర్యటించి బందిపోటు దొంగల్లో మానసిక పరివర్తన తెచ్చేందుకు కృషిచ్టేశారు. 1961లో వాసవ్య విద్యాలయాన్ని స్థాపించి సమత, మమతల కోసం పాటు పడ్డారు. శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల్లో ఆర్థిక సమతా మండలి అని సేవా సంస్థను స్థాపించి వెనుక బడిన వారిలో, నిమ్న కులాల్లో చైతన్యం కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. 1981లో కావలిలో 'నవవికాస్' అనే సంస్థను స్థాపించి దాని ద్వారా అణగారిన వర్గాలను ఆదుకొన్నారు. జోగినులను, వారి పిల్లలను ఆదుకోవడానికి 'సంస్కార్' చెల్లి నిలయం అనే సంస్థలు ఏర్పరచారు. అంధ విశ్వాసాలు 'బాణామతి' మహిళల జీవితాలను ధ్వంసం చేస్తోన్న వైనాన్ని గుర్తించి వాటిని ఆరోగ్య సమస్యగా గుర్తింప చేయడానికి కృషి చేశారు. రెండు వేలకు పైగా జోగినులను సంస్కరించడమే కాక ప్రభుత్వం చేత వారికి పొలాలు ఇప్పించి, జోగినులకు వివాహాలు జరిపించారు. సంస్కార్ సంస్థను స్థాపించి, నిజామాబాదు జిల్లాలో జోగినీ వ్యవస్థ నిర్మూలణకు ఆమె చేసిన కృషి ఫలితంగా "ఎన్టీ రామారావు ప్రభుత్వం జోగినీ వ్యవస్థ నిర్మూలణ చట్టాన్ని" తెచ్చింది. వర్ణాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించారు. బాలికల కోసం నిజామాబాద్ జిల్లా, గాంధారి గ్రామంలో ప్రత్యేక పాఠశాల నిర్మించారు. చైల్డ్ ఎట్ రిస్క్ (సి.ఎ.ఆర్) పేరుతో దొంగలు, తాగు బోతులు, వ్యభిచార వృత్తిలో కూరుకు పోయిన వారి పిల్లల కోసం సంస్కరణ కేంద్రం స్థాపించారు. "గోరా కోడలు కావడం తన జీవితంలో జరిగిన గొప్ప విషయం" అనేవారు హేమలత. అప్పటి వరకు ఇంటి బాధ్యతలు చదువుకి మాత్రమే పరిమితమైన ఆమె బయటి ప్రపంచాన్ని చూసింది లవణంతో కలిసి చేసిన యాత్రల్లోనే. అయితే, అతి తక్కువ కాలంలోనే సంఘసేవికగా మారి పోగలగడం వెనుక ఆమెలో ఉన్న దయా గుణం, స్పందించే హృదయం కారణాలు అంటారు. జాషువా కావ్యాలు అందరికీ అందుబాటులో ఉండాలన్న దృఢసంకల్పంతో వాటన్నిటినీ ముద్రించారు. స్వయంగా పలు ప్రక్రియల్లో రచనలు చేశారు. అహింసా మూర్తులు – అమర గాథలు, నేరస్థుల సంస్కరణం, జీవన ప్రభాతం, జాషువా కలం చెప్పిన కథ, మా నాన్నగారు, జీవన సాగరం, అనుభవ తరంగాలు, నేరస్తుల సంస్కరణ, తాయెత్తు – గమ్మత్తు, మృత్యోర్మా అమృతంగమయ వంటి పలు రచనలు చేసిన ఆమె 'జీవన ప్రభాతం' నవలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఆత్మగౌరవ పురస్కారం, కర్ణాటక ప్రభుత్వం నుంచి దేశస్నేహి పురస్కారం, అమెరికా నుంచి ఎథీయిస్ట్ ఎచీవ్‌మెంట్ అవార్డు, 2003 సంవత్సరానికి రెడ్ అండ్ వైట్ బ్రేవరి అవార్డు, సావిత్రి పూలే అవార్డు వంటివి ఎన్నో పొందారు. ఆంధ్ర, నాగార్జున విశ్వ విద్యాలయాల సిండికేట్ మెంబరుగా పనిచేశారు. స్టూవర్టుపురం దొంగల పునరావాసం – సంస్కరణ దురాచారంపై హేమలతా లవణం విశేషంగా కృషి చేశారు. 1977 దివిసీమ ఉప్పెనలో బాధితులకు పునరావాస సేవలందించారు. 1979లో ప్రకాశం, నెల్లూరు, 1996 తూర్పుగోదావరి జిల్లా తుపాను విపత్తు సమయంలో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమె సంఘ సేవికగా చేసిన కృషికి, రచనలకు తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్, తానా ఎచ్చీవ్‌మెంట్, వరల్డ్ ఎచ్చీవ్‌మెంట్ అవార్డులు అందుకున్నారు. మాజీ ముఖ్య మంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నుంచి తెలుగు ఆత్మగౌరవ అవార్డులు తీసుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి నుంచి ఉగాది పురస్కారాన్ని, అంబేద్కర్ శతజయంతి సందర్భంగా భీమరత్న అవార్డును పొందిన ఏకైక మహిళ హేమలత. గుఱ్ఱం జాషువా ఫౌండేషన్ స్థాపించి దేశంలో తొమ్మిది మంది కవులకు పురస్కారాలు అంద చేశారు. అండాశయపు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ విజయవాడ లోని నాస్తిక కేంద్రంలో మార్చి 20, 2008 న శాశ్వత నిద్రలోకి జారుకున్నారు హేమలతా లవణం.

## వర్క్ ఫ్రమ్ హోం ఉద్యోగులకు బంపరాఫర్.. ఐడియా వర్కవుట్!



వర్క్ ఫ్రమ్ హోం ఉద్యోగులకు అమెరికాలోని ఓ నగరం కొన్నాళ్ల క్రితం బంపరాఫర్ ప్రకటించింది. యూఎస్‌లోని ఎక్కడ వర్క్ ఫ్రమ్ చేస్తున్న ఉద్యోగులైనా తమ నగరానికి వచ్చి నివాసం ఉంటే 10,000 డాలర్లు (సుమారు రూ.8 లక్షలు) డబ్బులిస్తామని వెల్లడించింది. అమెరికాలో ఒక్లహోమా రాష్ట్రంలో ఉన్న తుల్సా అనే నగరం ఈ ఆఫర్ ప్రకటించింది. 'తుల్సా రిమోట్' అనే ప్రోగ్రామ్ ద్వారా అందించిన ఈ ఆఫర్ యూఎస్‌లోని ఇతర ప్రాంతాల నుంచి రిమోట్‌గా పూర్తి సమయం పని చేయగల నిపుణులను తమ నగరానికి ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీని వెనుక ఆలోచన ఏమిటంటే ఉద్యోగులు ఇక్కడికి స్థిరపడతారు. ఇక్కడే ఖర్చు చేస్తారు. తుల్సా రిమోట్ ప్రోగ్రామ్ పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రోగ్రామ్ ఎకనమిక్ ఇంపాక్ట్ రిపోర్ట్ ప్రకారం.. 2022 డిసెంబర్ నాటికి తుల్సాకు 2,000 మందికి పైగా మకాం మార్చారు . 2022 చివరి నాటికి, తుల్సా రిమోట్ దాదాపు 307 మిలియన్ డాలర్ల ప్రత్యక్ష కార్మిక ఆదాయాన్ని ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చింది. నగరానికి వచ్చిన ప్రతి ఇద్దరు తుల్సా రిమోట్ సభ్యులతోపాటు పాటు మరో ముగ్గురు వచ్చారు. 2019 నుంచి ఇప్పటి వరకు అక్కడ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న వారిలో 76 శాతం మంది ఇక్కడే స్థిరపడిపోయారు.

## అవయవ దానం చేయండి...

# మరణించి బ్రతకండి

- అవయవ దాన అవగాహన కోసం మారథాన్ రన్
- యెగ్గన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు
- రక్త దానం కు యువకుల భారీ స్పందన






**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** మంచిరాల జిల్లా కేంద్రంలో యెగ్గన చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యం లో అవయవ దానం పై అవగాహన సదస్సు, భారీ రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్. ఎయిమ్స్ ఆసుపత్రి ఛైర్మెన్ యెగ్గన ఆగారావ్ ముఖ్య అతిథిగా హాజరై అవయవ దానం పై అవగాహన కోసం ఏర్పాటు చేసిన మారథాన్ రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఐబీ చౌరస్తా నుంచి ఎయిమ్స్ ఆసుపత్రి వరకు మారథాన్ రన్ సాగగా ఉత్సహంగా పాల్గొన్న మొదటి 50 మందిని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ మెడల్స్ తో సత్కరించారు. మారథాన్ రన్ కార్యక్రమం అనంతరం ఎయిమ్స్ ఆసుపత్రి లో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు అనేక మంది రక్త దాతలు స్వచ్చందంగా రక్త దానం చేశారు. ఈ సదర్భంగా యెగ్గన ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశా వ్యాప్తంగా దాదాపు 40లక్షల మంది కార్నియా ఆపరేషన్ కోసం ఎదురుచూస్తున్నారని జిల్లాలో రక్త హీనతతో , సికిల్ సెల్ వ్యాధి తో చాల మంది భాద పడుతున్నారని వారికి అవయవ, రక్త దాతలు ప్రాణ దానం చేసి ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.రక్త దానం చేయడమంటే ప్రాణ దానం చేసినట్టే అని రక్తాన్ని సృష్టించలేమని మనల్ని మనం కాపాడుకోవాలంటే మనమే ఇంకొకరికి రక్తం దానం చేయాలని తెలిపారు . ప్రతి ఆరోగ్య వంతమైన మానవుడు మూడు నెలలకోసారి రక్త దానం చేయవచ్చని సూచించారు. మనం జీవించి లేకున్నా ఇంకొకరి రూపం లో బ్రతికి ఉండాలంటే అవయవ దానం కంటే మించిన మార్గం లేదు అని మనం వెళ్తూ ఇంకొకరికి జీవితాన్ని ఇవ్వడమంటే ఒక తల్లి గర్భ శోకాన్ని , ఒక చెల్లి మాంగళ్యాన్ని , ఒక కుటుంబాన్ని కాపాడినట్టేనని యెగ్గన శ్రీనివాస్ తెలిపారు . వైద్య వృత్తి లో ఉంటూ ప్రజా సేవ చేయడం చాలా అనందంగా ఉందని భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమాని సహకరించిన రెడ్ క్రాస్ సొసైటీ వారికి, పోలీస్ సిబ్బందికి ,ఎయిమ్స్ హాస్పిటల్ వైద్య బృందానికి ట్రస్ట్ కార్య వర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.రక్త దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, జిల్లా వైద్యాధికారి సుబ్బా రాయుడు, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు సత్యనారాయణ, న్యాయవాదులు ఆకుల రవీందర్, కర్రె లచ్చన్న ,నేస్తం స్వచ్చంద సేవా సంస్థ అధ్యక్షుడు సల్ల నరేష్, యెగ్గన ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు యెగ్గన శ్రీధర్, యెగ్గన శ్రీకాంత్, యువత పాల్గొన్నారు.

# కేరళ వరదల్లో ఇల్లు మునిగింది..

## కానీ ముంబైని సిక్సర్‌తో గెలిపించింది.. ఎవరీ సజన సాజీవన్?

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్ సంచలనాలతో మొదలైంది. యువ, ఔత్సాహిక మహిళా క్రికెటర్లకు వేదికగా మారుతున్న డబ్ల్యూపీఎల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్‌కు తొలి మ్యాచ్‌లోనే మట్టిలో మాణిక్యాన్ని వెలికితీసింది. రెండ్రోజుల క్రితం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై విజయానికి ఆఖరి బంతికి ఐదు పరుగులు చేస్తే విజయం వరిస్తుందనగా ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సజన సజీవన్.. సిక్సర్ కొట్టి ముంబైని గెలిపించి ఓవర్ నైట్ స్టార్ అయింది. ఈ మ్యాచ్‌లో 34 బంతుల్లోనే 55 పరుగులు చేసిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కంటే సజనపైనే అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఒకే ఒక్క సిక్సర్‌తో ఆమె పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. కేరళ వరదలకు ఇల్లు కొట్టుకుపోయిన స్థితి నుంచి ముంబైని గెలిపించేదాకా సాగిన ఆమె ఆసక్తికర ప్రస్థానంపై కథనం..

ఎవరీ సజనా..?

కేరళలోని వయనాడ్ జిల్లా మనంతవడి గ్రామం సజన సొంతవూరు. ఆమె తండ్రి ఆటో డ్రైవర్. పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ చేసిన సజనకు క్రికెట్ పై అమితాసక్తి. చిన్నప్పట్నుంచి క్రికెటర్ కావాలని కలలు కన్నా పేదరికం ఆమెను ఆ దిశగా సాగనివ్వలేదు. పేద కుటుంబం నుంచి వచ్చిన ఆమె.. డిగ్రీ చదువుకునే రోజుల్లో కాలేజీ ఫీజులకే ఇబ్బందులు పడిన ఆమెకు.. క్రికెట్ కోచింగ్ తీసుకుని టోర్నమెంట్లు ఆడేంత స్తోమత లేదు. కొబ్బరి మట్టలే బ్యాట్‌గా.. తన ఆర్థిక స్థితిగతులు ఆమెను క్రికెట్ నుంచి దూరం చేయాలని చూసినా సజన మాత్రం పట్టువిడవలేదు. టోర్నమెంట్లు, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ఆడకపోయినా తమ వ్యవసాయ భూమిలోనే ఆమె ప్రాక్టీస్ చేసింది. కొబ్బరి మట్టలే ఆమెకు బ్యాట్‌లు అయ్యాయి. 'మా కుటుంబ ఆదాయం అంతంతమాత్రమే. నేను ఆటో డ్రైవర్‌ను. నా కూతురును టోర్నమెంట్లకు తీసుకెళ్లేంత డబ్బులు నా దగ్గరలేవు. అయినా ఆమె మాత్రం ఈ ఆట పట్ల తనకున్న అభిరుచిని ఎప్పుడూ మానలేదు. మా పొలంలో కొబ్బరి మట్టలతోనే బ్యాట్ తయారుచేసుకుని స్నేహితులు, బంధువులతో కలిసి ఆడేది..' అని సజన తండ్రి సాజీవన్ చెప్పుకొచ్చాడు. బ్యాట్ గిఫ్ట్‌గా ఇచ్చిన గంభీర్.. 'ఒకరోజు ఇక్కడ ఉన్న కృష్ణగిరి స్టేడియంలో మ్యాచ్‌కు అతిథిగా వచ్చిన గౌతం గంభీర్.. ఆయన సైన్ చేసిన ఆటోగ్రాఫ్‌ను బ్యాట్‌గా ఇచ్చాడు. అప్పట్నుంచి సజనకు ఆట మీద మక్కువ పెరిగింది. ఆమెలోని ఆసక్తిని గమనించిన ఎల్సమ్మ బేబీ (పీఈటీ టీచర్) నా కూతురును ప్రోత్సహించింది.. 'అని సాజీవన్ తెలిపాడు. ఎల్సమ్మ ప్రోత్సాహంతో సజనా.. స్థానికంగా ఉన్న టోర్నీలలో ఆడేందుకు వెళ్లేది. దానికి గాను ఆమెకు కొంత నగదు కూడా వచ్చేది. ఒక్కో మ్యాచ్ ఆడినందుకు గాను రూ. 150, రూ. 300, రూ. 900 దాకా




సంపాదించేది. ఇక అక్కడ్నుంచి ఆమె పూర్తిగా ఆటపైనే దృష్టిపెట్టింది. కొద్దిరోజుల్లోనే సజన కేరళ స్టేట్ అండర్ %--% 19 టీమ్‌కు.. అక్కడా నిరూపించుకుని ఇండియా ఎ లోనూ స్థానం దక్కించుకుంది. కేరళ వరదల్లో ఇల్లు కోల్పోయి క్రికెటర్‌గా కెరీర్ అప్పుడప్పుడే మొదలవుతున్న సజనకు 2018లో ప్రకృతి కోలుకోలేని నష్టాన్ని మిగిల్చింది. ఆ ఏడాది కేరళలో ముంచెత్తిన వరదల్లో ఆమె తన ఇంటిని కోల్పోయింది. ఇది ఆమెకు పెద్ద షాక్ కాగా.. ఆ తర్వాత వచ్చిన కరోనా వల్ల ఆమె ఆర్థిక స్థితి మళ్లీ మొదటికొచ్చింది. గతేడాది మొదలైన డబ్ల్యూపీఎల్‌లో భాగంగా నిర్వహించిన తొలి వేలంలో ఆమెను ఏ జట్టు తీసుకోకపోవడంతో సజనా బాగా నిరాశకు లోనైంది. కాలం కలిసిరాకున్నా ఆమె తన ధైర్యాన్ని కోల్పోలేదని ఆమె వ్యక్తిగత కోచ్ కె. రాజగోపాల్ చెప్పుకొచ్చాడు. 'కేరళ వరదల్లో ఆమె తన ఇంటిని కోల్పోయినా కరోనా వల్ల ఆర్థిక కష్టాలు చుట్టుముట్టినా ఆమె తన ధైర్యాన్ని కోల్పోలేదు. గతేడాది డబ్ల్యూపీఎల్ వేలంలో తన పేరు లేకపోవడంతో ఆమె నిరాశకు లోనైంది. కానీ దేశవాళీతో పాటు తనకు అవకాశం వచ్చిన ప్రతిచోట నిరూపించుకుని రెండో వేలంలో ముంబై తరఫున ఎంపికైంది..' అని ఆయన అన్నాడు.

లేడీ పొలార్డ్.. ఢిల్లీతో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆఖరి బంతికి అత్యంత ఒత్తిడిలోనూ సిక్సర్ బాదిన సజనను ముంబై టీమ్ వికెట్ కీపర్ విండీస్ దిగ్గజం, ప్రస్తుతం ముంబై ఇండియన్స్ పురుషుల క్రికెట్ జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న కీరన్ పొలార్డ్‌తో పోల్చింది. పొలార్డ్ మాదిరిగానే సజన కూడా ఆల్ రౌండర్‌గానే రాణిస్తోంది. త్వరలోనే భారత జాతీయ జట్టులోకి రావాలని ఆశపడుతున్న ఈ కేరళ అమ్మాయి.. డబ్ల్యూపీఎల్ రెండో సీజన్‌లో రాణిస్తే తన లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో మరో మెట్టు ఎక్కినట్టే.. సజన తమిళ్‌లో ఒక చిత్రంలోనూ నటించింది. ప్రముఖ నటుడు శివ కార్తికేయన్ నిర్మాతగా వ్యవహరించిన 'కనా' సినిమాలో ఆమె క్రికెటర్‌గా నటించింది. ఐశ్వర్య రాజేశ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా తెలుగులోనూ తీసిన విషయం తెలిసిందే.

**IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT , AT L B NAGAR**

O.S.NO. 1197 OF 2019

**BETWEEN**
CANARA BANK
Erstwhile SYNDICATE BANK, Balapur Branch. ...Plaintiff

**AND**
1. Sri Shahroz Khan, S/o: Ahad Yar Khan, aged about Major, R/o: H.No.16-11-54/1, Musarambagh, malakpet, Hyderabad, T.S. ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs 5,20,878-28 PS together with subsequent interest With monthly rests from the date of suit till therealization of the entire amount and the same stands posted to Dt. 11-03-2024 for yourappearance in person or through duly appoint Advocate at 10.30 AM and if you fail to soappear the matter will be decided on merits, in absence.

**// BY ORDER OF THE COURT//**
M/S G.K. LAW ASSOCIATES
G K Deshpande & B.Balaji
Advocates
# Flat Nos. 101 & 102,
S.V. Pride Apartment,
H.No.2-2-18/18/3/1/A,
Plot No.8, D.D Colony,
Bagh Amberpet, Hyderabad,
Telangana - 500013.
Cell: 9391051674

**IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT : AT KUSHAIGUDA.**

O.S.NO. 902 OF 2023

**BETWEEN**
1. G. SULOCHANA & 3 OTHERS ... Plaintiffs

**AND**
1. The Tahsildar, Malkajgiri Revenue Mandal
2. Allconcerned ...Defendant

**PUBLICNOTICE**

Please take notice that the above mentioned Plaintiffs have filled the above suit to declare them as Legal Heirs of Late G. RAJESHWAR, against Malkajgiri Revenue Mandal.

2) All concerned. The above matter is posted on 28.02.2024 for calling objections from concern persons and their Written Statement if any. Hence the concern person if any are hereby requested to appear before Hon'ble Court on 28.02.2024 at 10.30am either in person or through an Advocate duly instructed by you, failing which the matter will be decided exparte.

**//BYTHEORDEROFTHECOURT**
SRI R.VIJAYABHASKAR Advocate
Counsel for Plaintiff
#H.No. 10-3-6, Flat No.104, 1st Floor, Sai Pithamram Residency, East Marredpally, Secunderabad-26.
Mob. No.9849841623.

**IN THE COURT OF THE HON'BLE I-ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA**

I.A.NO. 3639 of 2019
IN
O.S.NO. 57 OF 2017

**BETWEEN**
Shaik Javeed & another. ...Petitioner/Plaintiffs

**AND**
V.V. Chalapathi & others. ...Respondents/Defendant

To,
1. V.V. Chalapathi, S/o. Subba Rayudu, aged about 52 years, Occ: Business, R/o. MIG-86, Road No.1, KPHB Colony, Hyderabad-500 072.

2. Smt. Jameela Begum, S/o. Syed Abdul Ali, aged about 49 years, Occ: Housewife, R/o. 9-38, Venkateshwara Nagar, Mallapur, Hyderabad- 500 076.

3. Bulleldule Ravi, S/o. Muni Swamy, aged about 50 years, Occ: Business, R/o. H.No.37- 72/C, J.J. Nagar, Neredmet "X" Roads, Malkajgiri (M), Medchal-Malkajgiri District- 500056. ...Respondents/Defendants

Whereas the petitioner has filed the above I.A. to condone the delay of (327) days was occurred in filing the petition in filing the petition under Order-IX, Rule-9 of C.P.C., in the above suit, in which the Hon'ble Court was passed orders to serve substitute service of Notices to the Respondents/Defendants, in the above petition. Hence you are here by directed to be present before the Court on 26.03.2024, at 10.30 A.M., either in person or through Advocate, failing which the matter will be decided exparte against you.

**(BY ORDER OF THE COURT)**
M/s. P.SUDHEER KUMAR KOMATI
REDDY ANJI REDDY
ADVOCATES
#H.No.4-111/3, First Floor, Lalitha Complex, Rampally X Road, Nagaram (V), Keesara (M), Medchal-Malkajgiri Dist.- 500083
Phone No: 9542 875129

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి స్పీకర్ అయ్యదేవర కాళేశ్వరరావు

భారత స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలను సైతం ఎదురొడ్డి పోరాటం సాగించిన మహా నాయకులలో తొలితరం తెలుగు నాయకులు కాశీనాథుని నాగేశ్వరరావు, కొండా వెంకటప్పయ్య, టంగుటూరి ప్రకాశం మొదలైనవారు కాగా మలితరం మహా నాయకులలో పట్టాభి సీతారామయ్య, అయ్యదేవర కాళేశ్వరరావు, బులుసు సాంబమూర్తి తదితరులు పేర్కొన తగిన వారు. అయ్యదేవర కాళేశ్వరరావు (జనవరి 22, 1881 – ఫిబ్రవరి 26, 1962) స్వాతంత్ర సమర యోధులు, ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకు మొదటి శాసన సభాధిపతి. కాళేశ్వరరావు పశ్చిమ కృష్ణా జిల్లా నందిగామ వాసి. 1881 జనవరి 22వ తేదీన జన్మించారు. కాళేశ్వరరావు ప్రాథమిక విద్య స్వగ్రామం నందిగామలోనే జరిగింది. ఉన్నత విద్య ఆలస్యంగా 1894–1901లో బందరులో జరిగింది. బందరులో రఘుపతి వెంకటరత్నంనాయుడుగారి శిష్యులైనారు. వేమూరి రామకృష్ణారావు వద్ద ఇంగ్లీషు అభ్యసించారు. అక్కడ డా.పట్టాభి, ముట్నూరి కృష్ణారావులతో స్నేహం ఏర్పడింది. ఇంగ్లీషులో లెక్కలలో ప్రావీణ్యం సంపాదించారు. మదరాసు వెళ్లి ఇంజనీరు కావాలనుకున్న కాళేశ్వరరావు కోరిక నెరవేరలేదు. బందరులోనే చరిత్రలో పట్టభద్రులై, కాళేశ్వర రావు ప్రతిభను గుర్తించి ఆయనను అదే స్కూలులో చరిత్ర ఉపాధ్యాయులుగా నియమించారు. 1901–1903 ఉపాధ్యాయుడిగా ఉండి మంచి పేరు తెచ్చుకున్నారు. 1904–1905 సంవత్సరాలలో కాళేశ్వరరావు మదరాసులో లా చదివి న్యాయవాది అయినారు. జమిందారీల చట్టం విషయంలోగల విశేష పరిజ్ఞానం మూలంగా పలువురు జమిందారులకు లాయరుగా పని చేశారు. మదరాసులో కొమర్రాజు లక్ష్మణరావు, కందుకూరి వీరేశలింగంలతో పరిచయం ఏర్పడింది. ఆ కారణంగా సంఘ సంస్కరణోద్యమ బీజం పడింది. రఘుపతి వెంకటరత్నం నాయుడు ప్రభావం వల్ల సంఘ సంస్కరణపై మక్కువతో బ్రహ్మ సమాజ కార్యక్రమాలలో కృషి చేశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమంలోను, హొంరూలు ఉద్యమంలోను పని చేశారు. మహాత్మా గాంధీ నాయకత్వంలోని అన్ని ఉద్యమాలలోనూ ఉత్సాహంగా పాల్గొని కారాగార శిక్షను అనుభవించారు. రాజకీయాలతో పాటు గ్రంథాల ప్రచురణలో శ్రద్ధ వహించారు. విజయవాడ లోని రామమోహన గ్రంథాలయ స్థాపనకు సహాయం చేశారు. కొమర్రాజు లక్ష్మణరావు నెలకొల్పిన విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిలో కార్యదర్శిగా పని చేశారు. కారాగారంలో ఉండగా 'ఫ్రెంచి విప్లవ చరిత్ర', 'అమెరికా సంయుక్త రాష్ట్రాల చరిత్ర', 'తురుష్క ప్రజాస్వామికం', చీనా జాతీయోద్యమ చరిత్ర', 'ఈజిప్టు చరిత్ర' అనే పుస్తకాలను రచించారు. 1926, 1937, 1946, 1955 సంవత్సరాలలో జరిగిన శాసనసభ ఎన్నికలలో విజయవాడకు ప్రాతినిధ్యం వహించారు. ప్రజా ప్రతినిధిగా విజయవాడ పురపాలక సంఘానికి అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. ఎంతోమందికి విద్యాదానము చేసారు. ఆయన విజయవాడ పురపాలక సంఘ అధ్యక్షులుగా, మద్రాసు శాసనసభకు చీఫ్ విప్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు 1939లో మద్రాసు శాసనసభకు కాంగ్రెస్ పార్టీ తరఫున విజయవాడ– బందరులకు ప్రాతినిధ్యం వహిస్తూ పోటీ చేసి ఘన విజయం సాధించారు. రాజగోపాలాచారి ప్రధానమంత్రిగా మద్రాసు ప్రభుత్వం ఏర్పడగా, దానిలో కాళేశ్వరరావు రాజగోపాలాచారికి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మద్యపాన నిషేధ చట్టం, సేల్సుటాక్సు, హరిజన దేవాలయ ప్రవేశ చట్టాల రూప కల్పనలో కాళేశ్వరరావు తన మేధాసంపత్తిని, భాషానైపుణ్యాన్ని ఉపయోగించి మన్ననలు పొందారు. 1946లో విజయవాడ నుంచి శాసనసభకు ఎన్నికైన కాళేశ్వరరావు ప్రకాశం పంతులు పక్షం వహించారు. టంగుటూరి ప్రకాశం మంత్రివర్గంలో కాళేశ్వరరావుకు మంత్రి పదవి రాలేదు కానీ ఆయన శిష్యుడు వేముల కూర్మయ్యకు మంత్రి పదవి కాళేశ్వరరావు ప్రభావం వల్ల లభించింది. ఆ ప్రభుత్వం ఏడాది లోపే పడిపోయినా కాళేశ్వరరావు ప్రకాశం పక్షాననే ఉన్నారు. 1947లో కాళేశ్వరరావు శాసన సభలో బహుభార్యత్వ నిషేధపు బిల్లును ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యానంతరం 1955లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయవాడ దక్షిణ నియోజకవర్గం నుంచి ఎన్నికై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలి శాసనసభకు అయ్యదేవర కాళేశ్వరరావు తొలి సభాపతిగా ఎన్నికయ్యారు. 1956 నుండి 1962 వరకు రాష్ట్ర శాసనసభ సభాపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. శాసన సభాపతిగా శాసనసభలో భాష తెలుగులోనే ఉండాలని 1959 డిసెంబరు 14న రూలింగ్ ఇచ్చారు. 1961 ఆగస్టు 11న సభాపతి అనుమతి లేనిదే సభలో ఎవరైనా 1962లో శాసనసభకు తిరిగి ఎన్నికయ్యారు, కానీ ఫలితాలు వెలువడడానికి ముందురోజే తుదిశ్వాస వదిలాతు.

# సంపాదకీయం

## సైన్యం పెత్తనానికి చుక్కెదురు?

బ్రిటిష్ పాలకులు కుతంత్రంగా జరిపిన దేశ విభజన అనంతరం భారత దేశంతో పోల్చుకుంటే పాకిస్తాన్ పుష్కలమైన ఆర్థిక వనరులతో సంపన్న దేశంగా ఉండెడిది. అయితే, పలు కారణాల చేత సుపరిపాలన లోపించడంతో, పాలనా యంత్రాంగంపై సైనిక నాయకత్వం ఆధిపత్యం కొనసాగుతూ ఉండడంతో స్వతంత్రించి దేశాభివృద్ధి లక్ష్యంగా పని చేసే ప్రభుత్వాలు మనుగడ సాగించలేకపోయాయి. తరచుగా సైనిక తిరుగుబాటు, ఎన్నికలు జరిగినా సైన్యం చెప్పుచేతలలో ఉండేవారే ఎన్నికవుతూ ఉండటం, సైనిక నాయకత్వం తీవ్రమైన అవినీతితో ఉండడంతో దేశం ఆర్థికంగా ఛిన్నాభిన్నం కావడం జరుగుతూ వచ్చింది. మొదటి నుంచి ప్రభుత్వంపై తమ ఆధిపత్యం కొనసాగించడం కోసం భారత్‌ను ఒక బూచిగా చూపుతూ, తాము లేకపోతే భారత్ దురాక్రమణ చేస్తుందనే భయం సృష్టించే ప్రయత్నం సైనిక నాయకత్వం చేస్తూ వచ్చింది. సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు దిగడం ద్వారా భారత్‌తో సాధారణ సంబంధాలకు అవకాశం లేకుండా సైనిక ఉద్రిక్తలకు దోహదపడుతూ వచ్చారు. బెనజీర్ భుట్టో, నవాజ్ షరీఫ్ వంటి కొందరు ప్రధానులు భారత్‌తో మంచి సంబంధాలకు చొరవ తీసుకున్నప్పటికీ వారిని అర్ధాంతరంగా గద్దె దింపారు. చివరకు ప్రధాన మంత్రి ప్రమేయం లేకుండా సైన్యాధిపతిగా ముషారఫ్ కార్గిల్ దురాక్రమణకు సాహసించడం తెలిసిందే. సైన్యపు నిర్వాకం ఫలితంగా నేడు పాకిస్తాన్ ఒక 'రోగ్' దేశంగా, తీవ్రవాదులకు ఆశ్రయం కల్పించే ప్రమాదకర దేశంగా, సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తున్న దేశంగా అంతర్జాతీయంగా అపఖ్యాతి పాలయింది. నిత్యావసర వస్తువులు గగనమై, అప్పిచ్చేవారే లేక దేశం అలమటిస్తున్న సమయంలో ఫిబ్రవరి 8న జరిగిన ఎన్నికల్లో సైన్యం బలపరిచిన పార్టీలు, నేతలకు ఆ దేశ ప్రజలు ఓ విధమైన గుణపాఠం నేర్పారు. గత ఎన్నికల్లో సైనిక మద్దతుతోనే ప్రధాన మంత్రి పదవి చేపట్టి, ఆ తర్వాత సైన్యంతో పొసగక పదవి కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్‌ను జైలులో ఉంచినా, ఆయన పార్టీకి గుర్తింపు లేకుండా చేసినా, పెద్ద ఎత్తున రిగ్గింగుకు పాల్పడినా 101 మందిని స్వతంత్ర అభ్యర్థులుగానే గెలిపించి ప్రజాస్వామ్యం పట్ల ఆ దేశ ప్రజలు తమ స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అయితే, ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేకపోవడంతో సుమారు రెండు వారాల పాటు తర్జనభర్జనలు పడిన తర్వాత చివరకు సంకీర్ణ ప్రభుత్వానికి మార్గం ఏర్పడింది. రాజకీయ విద్వేషాలను పక్కన పెట్టి అధికారం కోసం నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్తాన్ ముస్లిం లీగ్- నవాజ్ (పిఎంఎల్-ఎన్), బిలావల్ భుట్టో నేతృత్వంలోని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమయ్యారు. కేవలం తమకు ఎదురు తిరిగిన ఇమ్రాన్ ఖాన్‌ను రాజకీయంగా అంతం చేయడం కోసమే విదేశాలలో ఆశ్రయం పొందుతున్న నవాజ్ షరీఫ్‌ను దేశంలోకి రప్పించి, ఆయనపై ఉన్న కేసులను కొట్టి వేయించి, ఎన్నికల్లో పోటీపై ఉన్న ఆంక్షలను రద్దు చేయించి సైన్యం ఎంతగా మద్దతు ఇచ్చినప్పటికీ ప్రజా మద్దతు లభించలేదు. అనూహ్యమైన నగదు కొరతను ఎదుర్కొంటున్న పాకిస్తాన్ లో ఇప్పుడు ఎవరు ప్రధాని పదవి చేపట్టినా రాజకీయాలలో సైనిక జోక్యాన్ని ప్రజలు స్పష్టంగా తిరస్కరించారని ఫలితాలు వెల్లడి చేశాయి. గతంలో పలు పర్యాయాలు సైనిక తిరుగుబాటుతో సైన్యాధిపతులే దేశనాయకత్వం బాధ్యతలు చేపట్టారు. లేదా తమకు అనుకూలమైన కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పరిచారు. అయితే రాజకీయాలలో సైన్యపు ప్రత్యక్ష జోక్యం కారణంగా పాకిస్తాన్ అభివృద్ధిలో అధ్వానస్థితికి చేరుకొన్న వాస్తవాన్ని ఆ దేశ ప్రజలు ఇప్పుడు గ్రహించారు. దేశ రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఆంతరంగిక భద్రత అంశాలను ఎవ్వరు ప్రభుత్వంలో ఉన్నా సైనిక కనుసన్నలలో నిర్వహిస్తూ ఉండడం ఆ దేశాన్ని కోలుకోలేని విధంగా దెబ్బ తీస్తున్నట్లు స్పష్టమైనది. అంతర్జాతీయంగా ఆ దేశ ప్రతిష్ఠ ఎన్నడూ లేనంతగా దిగజారింది. చివరకు అరబ్ దేశాలలో సహితం పాకిస్తాన్ పలుకుబడి సన్నగిల్లుతున్నది. పాకిస్థాన్‌లో ఏ ప్రధాన మంత్రి కూడా ఐదేళ్ల పూర్తి కాలాన్ని పూర్తి చేయలేకపోవడానికి సైన్యం జోక్యమే కారణం అని చెప్పవచ్చు. 1958లో పాకిస్తాన్ తన మొదటి సైనిక తిరుగుబాటును చూసింది. జనరల్ అయూబ్ ఖాన్ ప్రెసిడెంట్ ఇస్కాందర్ మీర్జా నుండి అధికారాన్ని చేజిక్కించుకున్నాడు, తరువాతి అతనిని ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా నియమించాడు. అయూబ్ ఖాన్ మార్షల్‌లా విధించి 1969 వరకు దేశాన్ని పాలించాడు. 1971లో భారత్‌పై జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ ఓడిపోయిన తర్వాత, జుల్ఫికర్ అలీ భుట్టో 1970లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి అధ్యక్షుడయ్యాడు. మూడు సంవత్సరాల తర్వాత ప్రధాన మంత్రి అయ్యాడు. జుల్ఫికర్ 1977లో ఎన్నికలలో మళ్లీ గెలిచాడు. కానీ అదే సంవత్సరంలో జనరల్ జియా-ఉల్-హక్ చేత పదవీచ్యుతుడయ్యాడు. జియా మార్షల్‌లా విధించారు. జాతీయ, అన్ని ప్రొవిన్షియల్ అసెంబ్లీలను రద్దు చేశారు. రాజ్యాంగాన్ని సస్పెండ్ చేశారు. జుల్ఫికర్‌ను జైలులో ఉంచి, ఉరి తీశారు. 1988లో విమాన ప్రమాదంలో జియా మరణించిన తర్వాత, బెనజీర్ భుట్టో ఆధ్వర్యంలో పిపిపి తిరిగి అధికారంలోకి వచ్చింది. 1999 వరకు పిఎంఎల్-ఎన్ , పిపిపిల మధ్య అధికార పోరు కనిపించింది. వీరిలో ఎవరూ పదవీకాలం పూర్తి చేయలేదు. 1999లో రక్తరహిత తిరుగుబాటులో నవాజ్ షరీఫ్‌ను జనరల్ పర్వేజ్ ముషారఫ్ తొలగించి బహిష్కరించారు. తదుపరి తిరుగుబాట్లు లేనప్పటికీ పాకిస్తాన్ సైన్యం ప్రభుత్వాలను పరోక్షంగా పర్యవేక్షించడంపై దృష్టి సారించింది. సైనిక ప్రాయోజిత ప్రభుత్వాన్ని సృష్టించే ప్రయత్నంలో ముషారఫ్ పిఎంఎల్-ఎన్, పిపిపిలను నిషేధించారు. పాకిస్తాన్‌లోని రాజకీయ పార్టీలు సైన్యపు ఆధిపత్య ధోరణి పట్ల అసహనంతో ఉంటూ ఉన్నప్పటికీ బలహీనమైన ఆర్థిక పరిస్థితి, ఏకాభిప్రాయం లేకపోవడం కారణంగా సైనిక ప్రయత్నాలను నిరోధించలేకపోతూ వస్తున్నారు. 2018 లో క్రికెట్ ప్రపంచంలో దిగ్గజ వ్యక్తి ఇమ్రాన్ ఖాన్ పిఎంఎల్-ఎన్, పిపిపిలను రెండింటినీ సైన్యం మద్దతుతో ఓడించి చరిత్ర సృష్టించారు. చిన్న పార్టీలతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఖైబర్ పఖ్తుంక్వా, పంజాబ్‌లలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే, ఆ తర్వాత ఇమ్రాన్ పాలనతో సైన్యం విసుగు చెందటం,లెఫ్టినెంట్ జనరల్ నదీమ్ అర్జున్‌ను ఐఎస్ఐ చీఫ్ గా నియమించాలని ఇమ్రాన్ కోరినప్పుడు సైన్యంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. తదుపరి ఆర్మీ చీఫ్‌గా ఉండాలని భావించిన లెఫ్టినెంట్ జనరల్ ఫైజ్ హమీద్‌ను తదుపరి ఐఎస్ఐ డిజిగా చేయడాన్ని ఖాన్ ప్రతిఘటించారు. ఆర్మీ చీఫ్ మునీర్‌ను ఐఎస్ఐ డిజిగా కూడా ఇమ్రాన్ తొలగించారు. మాజీ ఆర్మీ చీఫ్ కమర్ జావేద్ బజ్వాతో ఇమ్రాన్ సమస్యాత్మక సంబంధం పూర్తి శత్రుత్వానికి దారితీసింది.ఉక్రెయిన్ యుద్ధం వంటి విదేశాంగవిధానాలలో సైన్యానికి వ్యతిరేకంగా ఇమ్రాన్ వ్యవహరించారు. దానితో చివరికి 2022లో అవిశ్వాస తీర్మానం ద్వారా ఇమ్రాన్‌ను తొలగించారు. అప్పటి నుండి ఇమ్రాన్‌ను ఓ 'శత్రువు'గా సైన్యం చూడటం ప్రారంభమైంది. అరెస్టయి జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో చిరకాలం ప్రత్యర్థులుగా ఉన్న రెండు ప్రధాన పార్టీలుకలిసి ఏర్పరచే సంకీర్ణం సుస్థిరత ప్రశ్నార్థకమని చెప్పవచ్చు. అయితే, పొరుగు దేశంలో స్థిరమైన ప్రభుత్వం లేకపోవడం, అస్థిరమైన సంకీర్ణం అధికారంలో ఉండటం అంటే పరోక్షంగా సైనిక పాలన ఉన్నట్లే భారత్ భావించాల్సి వస్తుంది. దానితో భారత్ భద్రతా పరమైన సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

## రాజ్ థాక్రేపై సుప్రియా సూలే విమర్శలు..

మహారాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కొనసాగుతున్నది. ఒకవైపు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చీలిక, ఆ పార్టీ ఎవరిదనే విషయంలో వివాదం కొనసాగుతున్నది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన పొత్తుపై ఊహాగానాలున్నాయి. ఎన్‌సీపీ శరద్ చంద్ర పవార్ పార్టీ నాయకురాలు, బారామతి ఎంపీ సుప్రియా సులే ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్‌థాకరేను లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. రాజ్‌తాక్రే శనివారం మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహరాజ్ పేరును ఎప్పుడూ ప్రస్తావించని శరద్ ప్రవార్ ప్రస్తుతం ఆయనను స్మరిస్తున్నారు. ఆయన తన ప్రసంగాల్లో ఛత్రపతి శివాజీ మహరాజ్ పేరును తీసుకుంటే ముస్లింల ఓట్లు పడవని భయపడి ఉండవచ్చున్న ఆయన.. ప్రస్తుతం పేరును ప్రస్తావిస్తున్నారన్నారు. దీనిపై సుప్రియా సూలే స్పందిస్తూ శరద్ పవార్ పేరు తీసుకోకుండా అతను (రాజ్‌థాక్రే) ప్రజల దృష్టిని ఆకర్షించలేడు అంటూ ఎంఎన్ఎస్ చీఫ్ పేరు ప్రస్తావించకుండా విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రజాస్వామ్య దేశమని.. పార్టీ, ఎన్నికల గుర్తు ఉండడం మన హక్కు అన్నారు. పార్టీని శరద్ పవార్ స్థాపించారు. దాన్ని ఆయన నుంచి లాక్కున్నారని.. పార్టీ, ఎన్నికల గుర్తు ఉండడం మన హక్కు కోర్టుకు వెళ్లామన్నారు. కోర్టు నిష్పక్షపాతంగా వ్యవహరించినందుకు ధన్యవాదాలు.. ఎన్నికల కమిషన్‌కు సైతం కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## నా అంతానికి ఫడ్నవీస్ కుట్ర మరాఠా కోటా ఉద్యమ నేత జరాంగే

ముంబయి: మరాఠా కోటా ఉద్యమ నేత మనోజ్ జరాంగే ఆదివారం మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌పై తీవ్ర



ఆరోపణలు చేశారు. తనను చంపేందుకు ఫడ్నవీస్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన జరాంగే తాను ముంబయికి పాదయాత్ర చేసి, ఆయన నివాసం వెలుపల నిరసన వ్యక్తం చేస్తానని ప్రకటించారు. జల్నాలోని అంతర్‌వాలి సరటిలో గంట పైగా చేసిన ప్రసంగం చివర్లో జరాంగే ఈ ప్రకటన చేశారు. ఫడ్నవీస్‌పై జరాంగే పలు ఆరోపణలు చేయడం ఆయన మద్దతుదారులకు విస్మయం కలిగించింది. జరాంగే ప్రకటనలపై ఆ తరువాత ప్రశ్నించినప్పుడు 'ఆయన ఏమి మాట్లాడారో నేను వినలేదు' అని మాత్రమే సమాధానం ఇచ్చారు. 'కొందరు వ్యక్తులను మభ్యపెట్టి నాపై తప్పుడు ఆరోపణలు చేసేలా ఒత్తిడి చేస్తున్నారు. ఈ కుట్రల వెనుక ఫడ్నవీస్ ఉన్నారు. నన్ను చంపాలని ఆయన కోరుకుంటున్నారు. సాగర్ బంగళా (ముంబయి మలబార్ హిల్‌లో ఫడ్నవీస్ అధికార నివాసం)కు నేరుగా పాదయాత్ర చేసేందుకు నేను సిద్ధం' అని జరాంగే చెప్పారు. జరాంగే ప్రకటన ఆ ప్రాంతంలో అలజడి రేపింది. ఆయన మద్దతుదారులు అధిక సంఖ్యలో అక్కడికి చేరారు. వారిలో కొంత మంది ఆయన మైక్రోఫోన్‌ను లాక్కునేందుకు ప్రయత్నించగా, తాను ఒక్కడినే ముంబయికి పాదయాత్ర చేస్తానని, తనకు కావలసింది దన్నుగా ఒక కర్ర అని జరాంగే చెప్పారు. ఈ నెల 20న మహారాష్ట్ర అసెంబ్లీలో మరాఠా కోటా బిల్లు ఆమోదం పొందిన తరువాత తనపై ఆరోపణలు చేశారని ఆయన తెలిపారు. 'ఈ వ్యక్తులు నా పొరపాట్లను ఇప్పుడే ఎలా గ్రహించి, వాటి గురించి మాట్లాడసాగారు' అని జరాంగే ప్రశ్నించారు. ఫడ్నవీస్ 'బ్రాహ్మణత్వ ఎత్తుగడల' గురించి కూడా మాట్లాడిన జరాంగే తన ఆరోపణలు 'అందరు బ్రాహ్మణుల'పై కాదని స్పష్టం చేశారు.'తన కన్నా జనాదరణ ఎక్కువ ఉన్న ఎవరినీ ఫడ్నవీస్ ఇష్టపడరు. మరాఠా ఉద్యమ కార్యకర్తలు శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేసినా ఫడ్నవీస్ కారణంగానే వారిపై పోలీస్ ఫిర్యాదులు దాఖలయ్యాయి. శాంతియుత నిరసనకు కోర్టు అనుమతి ఇచ్చింది. మరి పోలీస్ ఫిర్యాదులు ఎందుకు దాఖలయ్యాయి' అని జరాంగే ఒక ప్రాంతీయ వార్తా చానెల్‌తో అన్నారు.

## అమృత భారత్ పథకం - ప్రయాణీకులకు వరం



అమృత్ భారత్ స్టేషన్ల పథకంలో భాగంగా ఫిబ్రవరి 26, 2024 నాడు 550 రైల్వే స్టేషన్లను వర్చువల్ గా శంకుస్థాపన చేయనున్నారు. ప్రాచీన భాష సంస్కృతాన్ని ప్రోత్సహించే చర్యలో భారతీయ రైల్వేలు సంస్కృత భాషలలో ఫలకాలను ఏర్పాటు చేయాలని జోనల్ పబ్లిక్ రిలేషన్ కార్యాలయాలకు రైల్వే ఇప్పటికే సూచించింది. రైల్వేల అధునీకరణలో భాగంగా దేశ వ్యాప్తంగా 1300లకు పైగా రైల్వే స్టేషన్లు అత్యంత సాంకేతికతతో అభివృద్ధికిగాను అమృత్ భారత్ స్టేషన్ల పథకం ఫిబ్రవరి 2023లో మొదలైంది. మొదటిదశ 24 సెప్టెంబర్ 2023 న ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 06, 2023న దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ 508 రైల్వే స్టేషన్‌ల పునరాభివృద్ధికి 25,000 కోట్లకు పైగా ఖర్చు పెట్టనున్నారు. రోడ్డు క్రాసింగ్ పనులను వేగవంతం చేయడానికి మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి రైల్వే మార్చి 2, 2023న కొత్త పాలసీని జారీ చేసింది. ఈ విధానం భద్రతా పరిగణనలు, సాధ్యత మరియు ఖర్చు-ప్రభావం ఆధారంగా లెవెల్ క్రాసింగ్‌ల తొలగింపుకు ప్రాధాన్యత నిస్తుంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద స్టేషన్ల అభివృద్ధి కోసం బడ్జెట్ నిధులు ఉపయోగించబడుతున్నాయి. అయినప్పటికీ, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌లో అభివృద్ధి చేయడానికి తక్కువ సంఖ్యలో స్టేషన్‌లు కూడా అన్వేషించబడుతున్నాయి. ఈ పథకం కింద అత్యధికంగా ఉత్తర ప్రదేశ్లో 149 రైల్వే స్టేషన్లు, అత్యల్పంగా అరుణాచలప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరామ్ , నాగాలాండ్, సిక్కిం, చండీగఢ్ ( కేంద్రపాలిత ప్రాంతం ) లలో 1 స్టేషన్ ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్లో 72 , తెలంగాణాలో 39 రైల్వే స్టేషన్లు కవర్ చేయబడ్డాయి. ఈ పథకం లక్ష్యాలు: అమృత్ భారత్ స్టేషన్ పథకం భారతీయ రైల్వే నెట్‌వర్క్ అంతటా రైల్వే స్టేషన్‌లను మెరుగుపరచడం మరియు ఆధునీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈపథకం స్టేషన్లలో కొనసాగుతున్న అభివృద్ధి కోసం దీర్ఘకాలిక దృష్టిని కలిగి ఉంది. మెరుగైన స్టేషన్ యాక్సెసిబిలిటీ, చుట్టుపక్కల నగర ప్రాంతాలతో స్టేషన్లను రెండు వైపులా ఏకీకృతం చేయడం, స్టేషన్ నిర్మాణాలను అప్‌గ్రేడ్ చేయడం, మల్టీమోడల్ కనెక్టివిటీని ప్రోత్సహించడం, దివ్యాంగులకు సౌకర్యాలను అందించడం, స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల పరిష్కారాలను అమలు చేయడం, బ్యాలస్ట్‌లెస్ ట్రాక్‌లను పరిచయం చేయడం, రూఫ్‌లను ఏర్పాటు చేయడం, వెయిటింగ్ ఏరియాలు, టాయిలెట్ సౌకర్యాలు, లిఫ్ట్ మరియు ఎస్కలేటర్ సదుపాయాలు, పరిశుభ్రత, ఉచిత వైఫై అందించడం, ప్రయాణీకుల కోసం సమాచార వ్యవస్థలను మెరుగుపరచడం, 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' వంటి కార్యక్రమాల ద్వారా స్థానిక ఉత్పత్తుల కోసం కియోస్క్‌లను ఏర్పాటు చేయడం, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, వ్యాపార సమావేశాల కోసం స్థలాలను నిర్దేశించడం, ల్యాండ్‌స్కేపింగ్‌ను చేర్చడం మరియు ప్రతి స్టేషన్ యొక్క ప్రత్యేక అవసరాలను తీర్చడం వంటి సదుపాయాలతో దీర్ఘకాలంలో ఈ స్టేషన్లను శక్తివంతమైన నగర కేంద్రాలుగా మార్చడం ఈ పథకం అంతిమ లక్ష్యం. మొదటిసారిగా 1853 సం.లో ప్రారంభించబడి స్వాతంత్ర్యం అనంతరం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని దేశం మొత్తం మీద 1,15,000 కి.మీ విస్తీర్ణంలో సుమారు 67, 368 కి.మీ పొడవుగల ట్రాకును కలిగి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రయాణీకుల మరియు సరకు రవాణాన నెట్వర్క్ కలిగిన సంస్థగా మన రైల్వే వ్యవస్థ ఉంది. ఆవిరి యంత్రం ఇంజనుతో మొదలై ఇప్పుడు విద్యుత్ ఇంజనుతో అత్యంత వేగంగా నడుస్తున్న రైళ్ళను కలిగివున్న చరిత్ర మన రైల్వేలది.

**జనక మోహన రావు దుంగ**
**అధ్యాపకుడు,** శ్రీకాకుళం, 8247045230

## దారి తప్పిన టీకా!

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 2020 నాటికి ప్రతి పదింట ఏడు మరణాలు వ్యాధుల మూలంగానే సంభవిస్తాయంటూ ప్రముఖ అధ్యయన సంస్థ గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ 1996లోనే వెలువరించిన నివేదిక అక్షర సత్యమని గడచిన రెండు దశాబ్దాలను పరికించి చూస్తే అనిపించకమానదు. కొత్త సహస్రాబ్ది ఆరంభంలోనే మన దేశంలో సార్స్ మహమ్మారి వెలుగు చూస్తే, ఆ తర్వాత స్వైన్ ఫ్లూ, ఎబోలా, కోవిడ్ వంటి వైరల్ వ్యాధులు ముప్పేట దాడి చేశాయి. వీటన్నింటిలోకీ కోవిడ్ %--% 19 మనిషి మనుగడకు ప్రాణాంతకంగా పరిణమించింది. కరోనా వైరస్ గురించి మొదటిసారిగా 2019 డిసెంబర్‌లో ప్రపంచానికి తెలిసింది. అనతికాలంలోనే ఇది మారణహోమం సృష్టించింది. ఇప్పటి వరకూ కరోనా వైరస్ బారినపడి 70 లక్షల మంది అసువులు బాసినట్లు అంచనా. ఇప్పటికీ ఏదో ఓ మూల బయటపడుతున్న కోవిడ్ కేసులు.. కరోనా వైరస్ ఇంకా అంతరించిపోలేదనడానికి ప్రబల తార్కాణాలు. కోవిడ్- 19 బారినపడి కోలుకున్నవారిలో రోగ నిరోధకశక్తి సన్నగిల్లుతోందనీ, ఆటోఇమ్యూన్ వ్యాధులు, ఆర్థరైటిస్, ఊపిరితిత్తుల వ్యాధులకు గురవుతున్నారని మాత్రమే అందరికీ తెలుసు. కానీ, పులి మీద పుట్రలా మానవజాతి వెన్నులో వణుకు పుట్టించే విషయం ఒకటి తాజాగా వెలుగు చూసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశోధన విభాగమైన గ్లోబల్ వ్యాక్సిన్ డేటా నెట్‌వర్క్ నిర్వహించిన ఒక అధ్యయనంలో కోవిడ్ -19 వ్యాక్సిన్ల వల్ల 13 రకాల ఆరోగ్య సమస్యలు తీవ్రతరమైనట్లు వెల్లడైంది. తొమ్మిది దేశాల్లో 9.9 కోట్ల మందిపై జరిపిన ఈ విస్తృత అధ్యయనంలో వ్యాక్సిన్ గ్రహీతలు గుండె జబ్బులు, మెదడు, రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం వంటి వ్యాధులకు గురవుతున్నారని తేలడం కలవరం కలిగించే అంశం. కరోనా మహమ్మారి ప్రబలిన సమయంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక ఫార్మాసూటికల్ కంపెనీలు రంగంలోకి దిగి వ్యాక్సిన్లు కనుగొనే ప్రక్రియలో పడ్డాయి. ఫైజర్, మోడెర్నా, ఆస్ట్రాజెనెకా, మన దేశానికి చెందిన సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, భారత్ బయోటెక్, డాక్టర్ రెడ్డీ లాబ్స్ వంటివి ఆదరాబాదరా వ్యాక్సిన్లు రూపొందించి, మార్కెట్లోకి విడుదల చేశాయి. వ్యాక్సిన్ల పనితీరు, సమర్థతపై క్లినికల్ ట్రయల్స్ నిర్వహించేందుకు తగినంత సమయం లేకపోవడం వల్ల అప్పట్లో పలు వ్యాక్సిన్ల పనితీరుపై సందేహాలు, అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. వీటిలో కొన్ని వ్యాక్సిన్ల కారణంగా దుష్పరిణామాలు తలెత్తుతున్నట్లు తాజా అధ్యయనం లో వెల్లడైంది. ఫైజర్ -బయోఎన్టెక్, మోడెర్నాకు చెందిన వ్యాక్సిన్లను మూడు దశల్లో తీసుకున్నవారిలో ఎక్కువ మంది మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు)కు లోనవుతున్నారని బయటపడింది. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ మూడు డోసులు తీసుకున్నవారిలో పెరికార్డిటిస్ (గుండె వెలుపలి పొర వాపు) అనే జబ్బు వచ్చే ప్రమాదం 6.9% పెరిగినట్లు తేలింది. మోడెర్నా టీకాల నాలుగో మోతాదు తీసుకున్నవారిలోనూ గుండె జబ్బుల బెడద పెరిగినట్లు వెల్లడైంది. ఆస్ట్రాజెనెకా టీకా తీసుకున్నవారు కండరాలను బలహీనపరిచే గులియన్ బారీ సిండ్రోమ్ అనే వ్యాధికి సైతం గురవుతున్నారట. గ్లోబల్ వ్యాక్సిన్ డేటా నెట్‌వర్క్ అధ్యయనం నిర్వహించిన తొమ్మిది దేశాల్లో భారతదేశం లేదు. అయితే ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్, మన దేశంలో తయారైన కోవిషీల్డ్ రెండూ ఒకటే కావడం ఆందోళనకు గురిచేసే విషయం. కరోనా వైరస్ నిరోధానికి భారతదేశంలో అధికంగా వినియోగించిన టీకాలు కోవాగ్జిన్, కోవీషీల్డ్. కోవిడ్ సమయంలో ఈ రెండింటి పనితీరుపైనా విమర్శలు వచ్చాయి. ఆస్ట్రాజెనెకా, కోవిషీల్డ్ వ్యాక్సిన్లను ఐరోపా దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఆస్ట్రాజెనెకా వాడినవారిలో రక్తం గడ్డకడుతున్నట్లు వెల్లడికావడమే దీనికి కారణం. దీనిని బట్టి దాని తాలూకు ప్రభావం భారతీయులపైనా ఉంటుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇన్ని దుష్ప్రభావాలు ఉన్నప్పటికీ కోవిడ్ టీకాలతో ఉన్న ప్రయోజనాలే అధికమని అధ్యయన సంస్థ చేసిన ముక్తాయింపులో వాస్తవం లేకపోలేదు. టీకాలు తీసుకున్నవారి కంటే తీసుకోనివారినే కరోనా వైరస్ కబళించిందన్నది మరువలేని వాస్తవం. అయితే టీకాల వల్ల కలుగుతున్న ఈ విపరిణామాల బారినుంచి బయటపడటమెలా అన్నదే ఇప్పుడు అందరి ముందూ ఉన్న ప్రధాన సమస్య. వ్యాక్సిన్ల తయారీ రంగంలో అగ్రగామిగా ఉన్న భారతదేశమే ఇందుకు నడుం బిగించవలసి ఉంటుంది. వ్యాక్సిన్ల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను అరికట్టేందుకు మరొక మేలైన ఔషధంతో ముందుకు వస్తే ప్రపంచ మానవాళి మన దేశానికి రుణపడి ఉంటుందనడంలో సందేహం లేదు.

## న్యూయార్క్‌లో అగ్ని ప్రమాదం

### భారతీయ జర్నలిస్టు మృతి



న్యూయార్క్: అమెరికాలోని న్యూయార్క్ నగరంలో అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో భారత్ కు చెందిన జర్నలిస్టు మృతి చెందాడు. భారత్‌కు చెందిన ఫజిల్ ఖాన్ అనే యువకుడు (27) కొలంబియా జర్నలిజం స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ చదువుతున్నాడు. హర్లెమ్ లో ఓ ఆపార్ట్ మెంట్ లో ఫజిల్ ఖాన్ ఫ్లాట్‌కు సమీపంలో మంటల చెలరేగడంతో అతడు సజీవదహనమయ్యాడు. మంటలు పైఅంతస్థుల్లో ప్రారంభమయ్యాయని, కొందరు పైనుంచి కిందకు దూకారని స్థానికుడు అఖిల్ జోన్స్ తెలిపాడు. ఫజల్ ఖాన్ మృతి పట్ల న్యూయార్క్‌లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. అతడి తల్లిదండ్రులతో భారత్ ఎంబసీ అధికారులు మాట్లాడడంతో పాటు భారత్‌కు ఫజల్ మృతదేహాన్ని పంపిస్తామని వెల్లడించారు. అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడంతో అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేయాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిల్డింగ్ ఆదేశాలు జారీ చేసింది. భారత్ లో ప్రముఖ మీడియా సంస్థల్లో కాపీ ఎడిటర్ గా పని చేశాడు. జర్నలిజం పూర్తి చేసేందుకు 2020లో న్యూయార్క్ కు వెళ్లాడు.


## సొంత రాష్ట్రంలోనూ ట్రంప్ చేతిలో హేలీ పరాజయం

అమెరికా అధ్యక్ష రేసులో డొనాల్డ్ ట్రంప్ మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ట్రంప్ తో పోటీ పడుతున్న నిక్కీ హేలీ తన సొంత రాష్ట్రమైన దక్షిణ కరొలీనాలో ఓడిపోయారు. ఇప్పటికే నెవడా, వర్జిన్ ఐలాండ్స్, న్యూ హాంప్ షైర్, ఐయోవాలలో గెలిచిన ట్రంప్, తాజాగా దక్షిణ కరోలినాలోనూ జయకేతనం ఎగురవేశారు. ట్రంప్ కు 63 శాతం ఓట్లు రాగా, హేలీకి 36.8 శాతం ఓట్లు మాత్రమే లభించాయి. రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష ఎన్నికల బరిలోకి దిగిన నిక్కీ హేలీ గతంలో దక్షిణ కరొలినా గవర్నర్ గా రెండు పర్యాయాలు పనిచేశారు. పార్టీ అధ్యక్ష పదవికి పోటీ నుంచి హేలీ తప్పుకోవాలని ట్రంప్ వర్గం డిమాండ్ చేస్తుండగా హేలీ మాత్రం ససేమిరా తప్పుకోనంటున్నారు. పలు రాష్ట్రాల్లో మార్చి ఐదవ తేదీన జరిగే ప్రైమరీల్లోనూ తాను పోటీలో ఉంటానని హేలీ ప్రకటించారు.



## అతిథి సత్కారం.. స్వర్గానికి మార్గం!

ఒకసారి ఓ గృహిణి ప్రవక్త (స) దగ్గరకొచ్చి 'నా భర్త రోజూ ఎవరో ఒక అతిథిని ఇంటికి తీసుకొస్తాడు. రోజూ వారికి వంటలు వండి, అతిథి మర్యాదలు చేసి అలసిపోతున్నాను' అని గోడు వెళ్లబోసుకుంది. ఈ మాటలకు ప్రవక్త (స) సమాధానం చెప్పకుండా మౌనంగా ఉండిపోవడంతో ఆమె అక్కణ్నుంచి వెళ్లిపోయింది. తరువాత ప్రవక్త ఆ గృహిణి భర్తను పిలిచి 'నేను ఈ రోజు మీ ఇంటికి అతిథిగా వస్తున్నాను' అని చెప్పడంతో అతను పొంగిపోయాడు. ఇంటికి వెళ్లి భార్యతో 'ఈ రోజు ప్రవక్త (స) మన ఇంటికి అతిథిగా వస్తున్నారు' అని సంతోషంగా చెప్పాడు. ఆ మాట విని ఆమె కూడా ఎంతో ఆనందించింది. భక్తిశ్రద్ధలతో రకరకాల వంటకాలు సిద్ధం చేసింది. ఇంతలో ప్రవక్త వారింటికి వచ్చారు. ఆయనకు సకల మర్యాదలు చేశారు. భోజనం ముగించుకొని తిరిగివెళ్తున్న ప్రవక్త (స) ఆ ఇంటి యజమానితో 'నేను వెళ్లే ద్వారం వైపు చూడమని నీ భార్యతో చెప్పు' అన్నారు. ఆ మేరకు ప్రవక్త (స) వెళ్తున్న వైపే ఆమె చూసింది. ఆయన వెనకాలే పాములు, తేళ్లూ వంటి హానికర జీవాలు ఇంటినుంచి బయటికి వెళ్లడం కనిపించింది. ఆమెకు స్పృహ కోల్పోయినంత పనైంది. ఎందుకు ఇలా జరిగిందో తెలుసుకోవాలని ప్రవక్త (స) దగ్గరికి వచ్చిందామె. అదే విషయం అడిగింది. 'ఇంటికి వచ్చిన అతిథి వెళ్తూ వెళ్తూ ఆ ఇంట్లోవారి విపత్తులు, ఆపదలు, కష్టనష్టాలన్నీ తీసుకుని వెళ్లిపోతాడు. ఆ అతిథికి మంచి భోజనం వండటానికి చేసిన కష్టానికి ప్రతిఫలం ఇది' అని చెప్పారు. 'అల్లాహ్‌ను, పరలోక జీవితాన్ని నమ్మేవారు అతిథి మర్యాదలు చేయాలి. ఇంటికి వచ్చిన అతిథిని ఆపద అనుకోవద్దు. అతిథిని ఇంటికి శుభంగా భావించాలి. అతిథి సత్కార్యంలో మన మేలు దాగి ఉన్నది. ఏ ఇంటి ద్వారాలైతే అతిథుల కోసం తెరిచి ఉంటాయో.. ఆ ఇంటి వారి కోసం స్వర్గ ద్వారాలు తెరిచి ఉంటాయి. అతిథి సత్కారం స్వర్గానికి మార్గం' అనేవారు ప్రవక్త (స). హజ్రత్ అలీ (రజి) రోజూ ఎవరో ఒకరిని ఇంటికి భోజనానికి పిలిచేవారు. అతిథి దొరకని నాడు ఆ రోజు పస్తుండేవారు. ఇలా ప్రవక్త బోధనలు విన్న సహచరులు అతిథుల రాకకోసం నిరీక్షించేవారు. అంతేకాదు తమ ఇంట్లో అతిథుల కోసం ప్రత్యేక గదిని నిర్మించేవారు. దాన్ని మెహమాన్ ఖానా అని పిలుచుకునేవారు. ఇంటికి వచ్చిన అతిథిని నవ్వుతూ స్వాగతించడం, వెళ్లేటప్పుడు గడప దాకా వెళ్లి సాగనంపడం ప్రవక్త సంప్రదాయం.



ఆధ్యాత్మికం

## సిద్ధార్థ పారా మెడికల్ ఒకేషనల్ కళాశాలలో ఫేర్వెల్ పార్టీ

-సందడి చేసిన విద్యార్థులు




**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని సిద్ధార్థ పారా మెడికల్ ఒకేషనల్ కళాశాలలో విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ హరి సింగ్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ఫేర్వెల్ పార్టీలో పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రవేశించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు,పాటల ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగాకళాశాల చైర్మన్ హరి సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో స్నేహభావం తో మెలగాలన్నారు. ఉపాధ్యాయులు బోధించిన విషయాలను శ్రద్ధగా విని ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ చారి విద్యార్థిని విద్యార్థులతో పాటు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




## పోస్ట్ ఆఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోండి

- బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కిషన్



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం న్యూస్):** పోస్ట్ ఆఫీస్ సేవలను గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కిషన్ పేర్కొన్నారు.ఖమ్మంపల్లి, పోల్కంపల్లీ, చిన్న చెల్మెడ, గ్రామ ప్రజలు కేంద్ర ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించు కోవాలన్నారు. పోస్ట్ ఆఫీసు లో రకా రకాల స్కీములు ఉన్నాయన్నారు. ప్రమాద భీమా, జీవిత భీమా,(తకువ ప్రీమియం బిఎక్కువ బోనస్) రూ.500 రూపాయలతో సేవింగ్ ఖాతా ను, మినిమం రూ.100 రూపాయలతో ఆర్డి . (రిక రింగ్ డిపాజిట్) ప్రతి ఇంట్లో ఇద్దరు ఆడ పిల్లల కు (10 సంవత్సరాల లోపు)250 రూపాయలతో సుకన్య సమృద్ధి అకౌంట్ ప్రారంభించవచ్చని వివరించారు. ఇంకా ఫిక్సడ్ డిపాజిట్ ,పీపీఫ్ , తదితర పోస్ట్ ఆఫీసు కు చెందిన లాభదాయకమైన పొదుపు పతకాలు ఉన్నాయని ,సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బౌరంపేట లక్ష్మీ నగర్ -2, అంబేద్కర్ నగర్-2 వాసులకు న్యాయం చేస్తా

-కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట పరిధిలోని లక్ష్మీ నగర్-2, అంబేద్కర్ నగర్-2 ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల సమస్యలు పరిష్కరించి వారు అక్కడే నివాసించేలా చర్యలు తీసుకుంటానని కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతరెడ్డి తెలిపారు. కొలన్ హన్మంత్ రెడ్డి ఎంపీపీగా ఉన్న సమయంలో పేదలకు సర్వే నెంబర్ 578, 580లో ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగింది. ఆ స్థలంలో వున్న లక్ష్మీనగర్-2, అంబెద్కర్-2 వాసులకు భూమి పట్టాలు ఇవ్వడంతోపాటు విద్యుత్ స్తంబాలు ఏర్పాటుచేసి నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేయించారు. వారి స్థలాలలో లబ్ధిదారులు కట్టుకున్న ఇళ్లను గత ప్రభుత్వంలో కూల్చివేసినారని సిపిఐ నాయకులు ఏసురత్నం ఆధ్వర్యంలో ఆదివారం కలిసి సమస్యను వివరించారు. లక్ష్మీ నగర్ అంబేద్కర్ నగర్ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరగా వెంటనే హన్మంత్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె.యాదయ్య, కె.మల్లేశం, భిక్షపతి, నదీమ్ పాషా, శ్రీను, భాస్కర్, సత్యనారాయణ, బాగారెడ్డి, అచ్చిరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొలను గోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇందిరమ్మ కాలనీ వాసులు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ టు చెందిన పలువురు స్థానికులు బి.ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాల్వా కప్పి శు భాకాంక్షలు తెలిపారు. తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్,బట్ట మురళి,గాలి శ్రీనివాస్,గణేష్,గోల్కొండ శ్రీను,చంద్ర మౌళి,మల్లేష్ యాదవ్,రమణ,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన అంతర్జాతీయ స్థాయి విద్యానందించాలి

- సాధన గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రతిభా స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో సొంటి రెడ్డి పున్నారెడ్డి






**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన అంతర్జాతీయ స్థాయి విద్యను అందించి క్రీడలు, పోటీ పరీక్షలకు, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం125 డివిజన్ కైసర్ నగర్ లో గల సాధన గ్రూప్ ఆఫ్ పాఠశాల ప్రతిభా స్కూల్ యాజమాన్యం సభ్యులు జి.ప్రవీణ్, జి.కవితా రెడ్డి ఏర్పాటుచేసిన పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుకలకు సొంటి రెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక వేడుకలను తిలకించి ఆయన ఎంతో ముక్తుడయ్యాడు. అనంతరం సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ సాధన గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రతిభ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ వారి మానసికోలాసం కోసం క్రీడలు, పోటీపరీక్షలకు సంసిద్ధులను చేయడం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యక్ర మాలను నేర్పించాలని సూచించారు. భవిష్యత్తులో విద్యార్థుల ఆలోచన విధానాలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి కావలసిన విజ్ఞానాన్ని అందించి ప్రోత్సహించాలని ఆయన వివరించారు. సాధన గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం కరోనా సమయంలో వారి స్కూల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు స్కూలు మూసి ఉన్న సరే ప్రతినెల క్రమంగా జీతాలు ఇవ్వడం, విద్యార్థుల నుండి ఎటువంటి ఫీజులు వసూలు చేయకుండానే నిర్వహణ బాధ్యతలు భరించడం అభినందనీయమని సాధన స్కూల్ యాజమాన్యం సేవా దృక్పథంను ఆయన అభినందించారు.

### పారడైజ్ నుండి సుచిత్ర మీదుగా

## కొంపల్లి మేడ్చల్ వరకు మెట్రో రైల్ ఏర్పాటు చేయాలి

- మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- ర్యాలీకి మద్దతుగా బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :** పారడైజ్ నుండి సుచిత్ర మీదుగా కొంపల్లి మేడ్చల్ జిల్లా కేంద్రం వరకు మెట్రో రైలు మార్గం ను ఏర్పాటు చేయాలని మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మేడ్చల్ మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం బ్యానర్లను చేత పట్టుకొని సుచిత్ర లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పారడైస్ నుండి సుచిత్ర-కొంపల్లి -మేడ్చల్ వరకు మెట్రో రైలు మార్గం ఏర్పాటుచేసి మెట్రో రైల్ ను నడిపించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నా కార్యక్రమం వారికి మద్దతుగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొని ధర్నా ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వెంటనే మెట్రో రైల్ మార్గమును ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలను వారు కోరారు. ఈ కార్యక్రమం లో సంపత్ రెడ్డి, రాజా రెడ్డి, మహేందర్ రెడ్డి,జార్జ్, అరవింద్ రావు, కృష్ణ రెడ్డి , ఉదయ శంకర్, కిషన్ రెడ్డి, సుబ్బా రావు, శేఖర్ రెడ్డి, పెద్ది రెడ్డి, రాకేష్, శ్రీధర్, కిషన్, సురేష్, ఉదయ్ గుప్తా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయ అష్టమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ సూరారం 129 డివిజన్ శివలయనగర్ లో శ్రీ ముత్యాలమ్మ ఆలయ అష్టమ(8వ) వార్షికోత్సవ వేడుకలకు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పుప్పాల భాస్కర్ ను ఆలయ మర్యాదలతో శాలువా కప్పే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో చౌడయ్య, ఆంజనేయులు, లక్ష్మణ్, వీరేశం, గోపాల్, కిరణ్ కుమార్, మూర్తి, రాజ్ కుమార్, రాజు, ప్రసాద్ నాయుడు, రవితేజ స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పరంగా వెనుకబడ్డ జర్నలిస్ట్ కాలనీ సమస్యలు పరిష్కరించండి





**కొలను హనుమంత రెడ్డికి పలువురు పార్టీ శ్రేణుల వినతి**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేటలోని జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పరంగా చాలా వెనుక బడ్డదని ప్రజా సమస్యలను పరిష్కరించిన ఒక సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నేతలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి దృష్టికి తెచ్చారు. ఆదివారం జర్నలిస్ట్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఇందిర, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో పరిష్కరించకుండా మిగిలిపోయిన అభివృద్ధి పనులను సత్వరమే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లక్ష్మారెడ్డి, ఎం శ్రీనివాస్, గంగాధర్, కృష్ణంరాజు, నరసింహ రెడ్డి, రామచంద్రనాయక్, ఎ .సత్తిరెడ్డి, వర్మా రాజు, శ్రీనివాసరాజు, పితాని శ్రీనివాసరావు లు కోరారు. జర్నలిస్ట్ కాలినీలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అందుకు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన నాయకులు సమస్యలను పరిష్కార దిశగా అధికారులకు దిశా నిర్దేశం చేస్తామని హామీ ఇచ్చారు.





## బుద్ధాస్ లైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ సమావేశం ఏర్పాటు



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** బిఎల్ఐఎ హైదరాబాద్ చాప్టర్ సమావేశము ను ఆదివారం ఓల్డ్ నేరేడ్ మెట్ అంబేద్కర్ భవన్ 50 మంది బ్లీయా సభ్యులకు ప్రొఫెసర్ స్వాయాజీ రావు అధ్యక్షతన సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంనకు ముఖ్య అతిథులుగా బ్లీయా హైదరాబాద్ చాప్టర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షుని ఉపేక్ష హాజరయ్యారు వీరు బీఎల్ఐఏ వ్యవస్థాపకులు మాస్టర్ సింగ్ యున్ దమ్మసేన కొరకు వివరించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి విద్యార్థిని విద్యార్థులకు హాజరయ్యారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పెన్నులు అందజేశారు. ఫిబ్రవరి 24 వ తేదీ తుది శ్వాస విడిచిచారు వారి జ్ఞాపకార్థం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మానవతావాద అవునత్యాన్ని మన హైదరాబాద్ ప్రాంతంలో విస్తృతంగా తీసుకెళ్లాలని మానవ సేవ చేయడమే దీని లక్షమని చెప్పారు. నిరుపేద ప్రజల కోసం అనాధల కోసం అనాధ వృద్ధుల కోసం ఇది పనిచేస్తుంది అని తెలియజేశారు. దమ్మ సాహిత్యాన్ని భవిత ఉపాధిక ఉపాసకులకు సానుభూతిపరుల వద్దకు చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లియ హైదరాబాద్ చాప్టర్ ప్రధాన కార్యదర్శి మంత్రి బాలయ్య నూతన సభ్యత్వం చేర్పించాలని బ్లీయా కార్యక్రమాల గురించి రిపోర్ట్ ఇచ్చారు. ఈ సమావేశంలో బ్లీయా డైరెక్టర్లు రావుల అంజయ్య, శీలం అనిత రెడ్డి, నిమ్మ నారాయణ, కోకల సంజీవ్, సభ్యులు రాజేశ్వరరావు, వల్ల సూర్య ప్రకాష్, నల్ల బాబు, భవాని, వాణి, భక్తుల నాంపల్లి క్రాంతి కిరణ్, ట్రెజరర్ కిషోర్ కుమార్, తదితరులు విలువైన సందేశాన్ని ఇచ్చారు. అధ్యంతం ఆసక్తికరంగా సాగింది ఇందులో అంబేద్కర్ భవన్ ఓల్డ్ నేరేడ్ మెట్ కమిటీ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ సంకల్పయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

- బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావుకు ఘన స్వాగతం






**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** బిజెపి రాష్ట్ర నాయకత్వం చేపట్టిన విజయ్ సంకల్పయాత్ర ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చేరింది. విజయ సంకల్ప యాత్ర విజయ వంతం చేయుటకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నలుమూలల నుండి బీజేపీ శ్రేణులు, భారీ బైక్ ర్యాలీగా కొంపల్లి కి చేరుకొని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావ్ కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.కొంపల్లి నుండి ప్రారంభమైన ఈ యాత్ర సుచిత్ర, జీడిమెట్ల, ఐడీపీఎల్ మీదుగా జగద్గిరిగుట్ట లో స్ట్రీట్ కార్నర్ సమావేశంతో ముగుసింది.ఈ యాత్రలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ గారు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు గారు, మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ ముఖ్య నేతలు మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, దేశాన్ని ప్రగతి బాటలో నడిపాడని దేశ ఔన్నత్యం కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేపడు తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే బిజెపి పార్టీని మరోసారి అతి భారీ మెజారిటీ సాధించి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని వివరించారు. అందుకు ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కంకరబద్ధులై ఉండాలని అందుకోసం పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలని సూచించారు. అయోధ్య శ్రీరామచంద్రుని ఆశీస్సులతో బిజెపి 400కు పైగా సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.వచ్చే ఎన్నికల్లో మల్కాజ్ గిరి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, ప్రజలంతా మోడీ వైపే ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్యే ఫోటి ఉంటుందని, బీఆర్ఎస్ పార్టీ పని అయిపో యిందని అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బీజేపీ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందుబాటులో ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా




**కారేపల్లి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండలానికి సంబంధించిన పట్టభద్రుల ఓటర్ల జాబితా కారేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో తహసీల్దార్ సంపత్ కుమార్ అందుబాటులో ఉంచారు. మొత్తం 3053 మంది దరఖాస్తులు చేసుకోగా 2619 దరఖాస్తులు ధ్రువీకరించి ఫొటోలతో కూడిన జాబితాను గోడలకు అతికించారు. మార్చి 14 వరకు ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునే విధంగా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ఎమ్మెల్సీ ఓట్లకు అర్హులై డిగ్రీ పూర్తి చేసుకున్న వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు..

## దొడ్డా సత్యవాణిని పరామర్శించిన మువ్వా



**సత్తుపల్లి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డా సత్యనారాయణ సతీమణి సత్యవాణి ఇటీవల అనారోగ్యం గురికాగా వారి నివాసంలో వారిని ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దారావత్ నాగరాజు కొత్తూరు కోటేశ్వరరావు, కాల్నేని సాయిరాం, సాంబశివరావు, చెన్నారావు, సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సై రాజారాంను సన్మానించిన సొసైటీ డైరెక్టర్



**కారేపల్లి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల ఎస్సై ఎన్. రాజారాం ను సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరోలాల్ శాలువా తో సన్మానించారు. కారేపల్లి మండలంలో ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన రాజారామ్ ను సొసైటీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు శాలువా తో సన్మానించి స్వీట్లు తినిపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం ఎస్సైగా పనిచేసిన రాజారాం బదిలీపై కారేపల్లి మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ ను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూగులోతు బాబు, గూగులోత్ హచ్చు, గూగులోత్ రాంజీ తదితరులు పాల్గొన్నారు..

## మహిళలకు కుట్టుమిషన్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**కాప్రా, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):**
హౌసింగ్ బోర్డ్ ఈ రోజు చారిటీ బుల్ ట్రస్ట్ లో శిక్షణ పొందిన 50 మంది మహిళలకు ఉచితముగా కుట్టుమిషన్'లను గౌరవ ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ తో కలిసి వారి చేతుల మిధగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ మహిళలకు జీవనోపాధి ఇస్తున్న ఈ ట్రస్ట్ వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అలాగే తమనుంచి ఏలాంటి సహాయసహకరములు విద్య, వైద్యం ఏటువంటి సహాయం అయిన తప్పకుండ చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ మైనారిటీ ఇంచార్జ్ భద్రుద్దీన్, సంస్థ ఆర్గనైజేషన్ వారు అప్సర్, రహీమాన్, గౌస్ తదితరులు పాల్గోన్నారు.



## ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం



**అల్వాల్ ,ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
మల్లికార్జున స్వామి దేవస్థానం పాకాల కుంట లోని మల్లికార్జున స్వామి కళ్యాణం శోభాయానంగా జరుపుకున్నారు, తదనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం అగ్ని గుండాలు గొలుసు తెంపుట మొదలు కార్యక్రమం ఉంటాయని కమిటీ మెంబర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ , టి మల్లేష్ యాదవ్ కుమార్, నర్సింగ్ రావు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలి

- సమాజ శ్రేయస్సులో ఆర్యవైశ్యుల కృషి ఎనలేనిది
- కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్



**ఇల్లందు,ఫిబ్రవరి25(నినాదం న్యూస్):**రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల మాజీ అధ్యక్షుడు కొదుమూరి దయాకర్ డిమాండ్ చేశారు.ప్రస్తుత సమాజంలో ఆర్యవైశ్యులు రాజకీయాల్లో ముందు ఉండాలని,సంఘ అభివృద్ధి సాధించాలంటే రాజకీయ చైతన్యమే దోహదపడుతుందన్నారు.ఆదివారం ఇల్లెందు ఆర్యవైశ్య మండల పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సమాజ శ్రేయస్సులో ఆర్యవైశ్యుల కృషి కీలకమైన పాత్ర పోషిస్తుందని,కుల మతాలకు,వర్గ విభేదాలకు అతీతంగా నిరుపేద ప్రజలకు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ సమాజ సేవలు అందించడం ఒక్క వైశ్య జాతికే ఆ ఘనత దక్కిందన్నారు.సమాజ సేవలో ఆర్యవైశ్యులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నప్పటికీ రాజకీయంగా వెనుకబడి పోవడం దురదృష్టకరమన్నారు.అనేక రూపాంతరాలు చెందిన ప్రస్తుత సమాజంలో ఆర్యవైశ్యులు అభివృద్ధి చెందాలంటే రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు.రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యుల పట్ల చిన్నచూపు చూడటం వల్ల రాజకీయాల్లో ఎదగలేకపోయారన్నారు.భవిష్యత్తులో కల్పించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ఆర్య వైశ్యులు తమ వంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని పార్టీ బలోపేతానికి,గెలుపుకు ఎనలేని కృషి చేసిన కల్వ సుజాత కు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి ఆదరించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఎమ్మెల్సీ,రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవిని ఆమెకు కేటాయించి సముచిత న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని సుదీర్ఘంగా నీతిగా నిజాయితీగా వ్యవహరిస్తూ పార్టీ ఉనికికి,బలోపేతానికి కృషి చేసి పార్టీలో కొనసాగుతున్న ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవులు కేటాయించి న్యాయం చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కోదుమూరి కోటేశ్వరరావు,ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గౌరిశెట్టి కృష్ణ,నాళ్ళ భాను ప్రకాష్,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యత కమిటీ వైస్ చైర్మన్ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు .

## మేడారం సమ్మక్క, సారక్క సాక్షిగా ఉద్యమకారులను ఆదుకోవాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
మేడారం సమ్మక్క సారక్క వరసరాల లో సీతక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాదయాత్ర తోనే కాంగ్రెస్ పార్టీ అధికారంకు వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకుడు తెలంగాణ కొమురయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 గత సంవత్సరము కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ములుగు సమ్మక్క సారక్క పరిసరాల లో సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క, సారక్క పోరాటంతోనే పాదయాత్ర చేసినారు. తెలంగాణ రాష్ట్రంలో మేడారం సమ్మక్క, సారక్క దేవత సాక్షిగా సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినది రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినారు. గత ప్రభుత్వం దొరల పాలనగా మేడారం సమ్మక్క సారక్కను విమర్శించి ద్రోహిగా పాలించినందుకు గద్దె దించినారు. మేడారం సమ్మక్క సారక్క సాక్షిగా ఏ ప్రభుత్వమైనా, ఏ నాయకుడైనా విమర్శిస్తే ఇదే గతి పడుతుందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంతో మేడారం సమ్మక్క, సారక్క జాతర సీతక్క ఆధ్వర్యంలో జాతర జరగడం సంతోషకరమని, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క, సారక్క సాక్షిగా 60 సంవత్సరాల తెలంగాణ ఉద్యమకారుల పోరాటమని, ప్రపంచ ప్రజా యుద్ధనౌక గద్దర్ పోరాటమని, ఉద్యమకారులకు స్వతంత్ర సమరయోధుల పింఛన్లు ఇవ్వాలని కోరుచున్నాం. కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలో ఉద్యమకారుల ముసుగులో తెలంగాణలో అన్ని జిల్లాల్లో పాదయాత్ర చేసినామని, అన్ని ఉద్యమ సంఘాలను, ప్రజాసంఘాలను ఐక్యత చేసినామని, ప్రజలలో మార్పు తీసుకొచ్చినామని, మా ఉద్యమకారుల, మా గద్దర్ అమరుడు సాక్షిగా పోరాటం తోనే, నినాదాలు తోని, కాంగ్రెస్ పార్టీ అధికారం కు వచ్చినదని, మేడారం సమ్మక్క, సారక్క దేవతకు తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకుడు తెలంగాణ కొమురయ్య కాంగ్రెస్ పార్టీ అధికారం కు వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినందుకు మేడారం సమ్మక్క, సారక్క దేవతకు ముక్కులు చెల్లించుకుని జంపన్న పగిడిద్దరాజుకు వెంట్రుకలు తీసినాను, ఈ దేవత సాక్షిగా ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డిని మా ఉద్యమకారులను ఆదుకోవాలని కోరుచున్నా%శీ.

# రాజకీయాలకు 'మెపా' అమ్ముడుపోదు

- జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ ముదిరాజ్



**కేసముద్రం ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
మెపా( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) రాష్ట్రస్థాయిలో అనేక సంవత్సరాలనుండి ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తుంది అని మెపా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ ముదిరాజ్ తెలిపారు. కేసముద్రం లోని డివిజన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెపా పేరును కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటూ.. రాజకీయ పార్టీలకు తాకట్టు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి జాతి ద్రోహులను ముదిరాజ్ బిడ్డలు తరిమికొట్టాలని దుండి అశోక్ పిలునిచ్చారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి స్వప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు.. మెపా ఏనాడూ రాజకీయ నాయకులు, లేదా పార్టీలకు అమ్ముడు పోదనీ అన్నారు.డివిజన్ అధ్యక్షులు సింగని మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్ లో మెపా ని బలోపేతం చేస్తామని , మెపా విద్య, ఉద్యోగం, జాతి అభివృద్ధి కోసం మాత్రమే పని చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిరుత వెంకటేశ్వర్లు, మండల నాయకులు నారా బోయిన రమేష్ , కొండా సురేష్.గుండ్రపల్లి శ్రీను పాల్గొన్నారు.

# జర్నలిజంలో సుదీర్ఘ అనుభవానికి దక్కిన గౌరవం

### టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు మధు




**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25(నినాదం న్యూస్) :**
జర్నలిజం వృత్తిలో సుదీర్ఘ అనుభవం కలిగిన శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి గౌరవించడం శుభపరిణామని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధుగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఐజేయు యూనియన్ కు ప్రస్తుతం జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సౌమ్యుడు, నిగర్వి, నిరాడంబరుడు అయినటువంటి శ్రీనివాసరెడ్డి ప్రతి జర్నలిస్టు పిలిస్తే పలికే వ్యక్తిత్వం కలిగిన జర్నలిస్టు నాయకుడని, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్ గా చేసిన అనుభవాన్ని ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించడం జరిగిందన్నారు. ప్రతి జర్నలిస్టుల కష్టాలను ఎరిగిన నాయకుడిని చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి మాధవరావు, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నోముల రవీందర్ రెడ్డి, కొంతం ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొలమోని రమేష్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొండన్న యాదవ్, సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి, పొర్ణరెడ్డి, ఊసన్న, పోలిశెట్టి బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కొంతం రాజేందర్ సీనియర్ రిపోర్టర్ వెంకట్ గౌడ్ స్టాఫ్ రిపోర్టర్ రాజు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివ, స్టాప్ రిపోర్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### -కలెక్టర్ హరిచందన దాసరి



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):**
ఈ నెల 26 న (సోమవారం) నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్), తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ స్కిల్ సౌజన్యంతో రాష్ట్ర రోడ్లు ,భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో, జిల్లా యంత్రాంగం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళను నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 100 కు పైగా కంపెనీలు పాల్గొంటున్నాయని, ఈ కంపెనీలు సుమారు 5000 పైగా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించనున్నాయని ఆమె వెల్లడించారు. ఈ జాబ్ మేళా ద్వారా కల్పించే ఉద్యోగాలకు హాజరయ్యే అభ్యర్థులు ఏదైనా డిగ్రీ /డిప్లమా/పీజీ/ ఫార్మా /ఎంబీఏ /ఎంసీఏ లలో ఏదో ఒకటి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు.. ఉద్యోగార్థులు తప్పనిసరిగా వారి ధ్రువపత్రాలు, రెజ్యూమ్ కు సంబంధించి 5 సెట్లతో హాజరుకావాలని ఆమె కోరారు.

## జాతీయవాద కార్మిక సంఘం బిఎంఎస్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్) :** భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిజామాబాద్ డివిజన్ మహాసభలు ఆదివారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి గ్రూప్ (సి )లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దత్తోపంత్ ఠేంగ్డీ జీ స్థాపించిన భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబందం గా భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గ్రూప్ సి , పోస్ట్ మాన్ ఎంటీఎస్ తెలంగాణ పని చేస్తుందన్నారు. ఠేంగ్డీ జీ స్తాపించిన జాతీయ వాద కార్మిక సంఘం బి ఎం ఎస్ అని, ఈ దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా, ఇక్కడి సమస్యలకు ఇక్కడి పరిష్కారాలనే ముందుంచాలని జాతీయ వాద దృక్పథంలో బీఎంఎస్ ను ముందుకు నడిపించారన్నారు. అందరూ "హమారీ మాంగే పూరీ హెూ...చాహే జో మజ్ బూరీ హెూ" (ఎన్ని కష్టనష్టాలొచ్చినా మా డిమాండ్లను అంగీకరించాల్సిందే) అన్న మొండి ధోరణికి భిన్నంగా "దేశ్ హిత్ మే కరేంగే కామ్ కామ్ కా లేంగే పూరా దామ్ (దేశం కోసం పనిచేస్తాం. పనికి వేతనం తప్పక పొందుతాం) వంటి నినాదంతో బీఎంఎస్ ముందుకు వచ్చిందన్నారు. చీలిక వాలికలై, ముక్కముక్కలైన వితండ విదేశీ వాద కార్మిక సంఘాల "ప్రపంచకార్మికులారా ఏకం కండి" వంటి శుష్కనినాదాలకు భిన్నంగా. బీఎంఎస్"దేశభక్త కార్మికులారా ప్రపంచాన్ని ఏకం చేయండి" వంటి సార్థక నినాదంతో సంఘం పనిచేస్తుందని తెలిపారు. భారతీయ మజ్దూర్ సంఘ్ నేడు అత్యధిక నిరూపిత సభ్యత్వంతో దేశంలోనే అతి పెద్ద కార్మిక సంస్థగా నిలిచిందన్నారు. భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గ్రూప్ సి అధ్యక్షులుగా మధుసూదన్ , సాయి రెడ్డి పాల్గొన్నారు

## విద్యార్థుల భవిష్యత్తుకు ఆదర్శం పాపిల్లోన్స్ ప్లే స్కూల్



**అల్వాల్, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్) అల్వాల్:**
విద్యార్థులను చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ తో తీర్చిదిద్దుతూ మంచి భవిష్యత్ అందిస్తున్నారని డాక్టర్ శివ అన్నారు.అల్వాల్ లక్ష్మమ్మ కాలనీలో ఉన్న పాపిల్లోన్స్ ప్లే స్కూల్ 10 వార్షకోత్సవ వేడుకలు స్థానిక సంజీవ రెడ్డి ఫంక్షన్ హాల్ లో అంగ రంగ వైభవంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ కరుణశ్రీ వార్షిక కార్యక్రమాల వివరించారు.ఈ కార్యక్రమంలో టీచర్లు నవనీత, సరోజ, మానస , సుమలత, పద్మ, రజనీ , పిల్లల తల్లితండ్రులు తది తరులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేసారు.

## అంజన్న సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే పూజలు



**మల్యాల, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్ )**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన గుణాటు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ దంపతులు ఆదివారం పూజలు నిర్వహించారు. వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానానికి వచ్చిన వచ్చిన సుంకే రవి శంకర్ దంపతులకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధానంలో మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఆలయాచకులు శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మేన్నేని స్వర్ణలత బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆసం శివ తదితరులు ఉన్నారు.

## జాగృత్ ఎంక్లేవ్ వెంచర్ ప్రారంభం




**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):**
మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ కు కూత వేటు దూరంలో, జాతీయ రహదారి 44కి మరియు శ్రీశైలం చించోలి హైవే కు అనుకుని ఉన్న జాగృత్ ఎంక్లేవ్ బ్రోకర్ వెంచర్ డైరెక్టర్లు కెంద్యాల శ్రీనివాసులు, ఆంజనేయులు, వసంత్ శ్రీనివాస్, వెంకట్ నారాయణ, అశోక్, సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లడుతూ అన్ని సౌకర్యాలు కలిగిన ఏకైక వెంచర్ జాగృత్ ఎంక్లేవ్ అని తెలిపారు .ఈ వెంచర్ కు అన్ని అనుమతులతో పాటు నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రోడ్లు, వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసి నట్లు తెలిపారు.

## వెంకటేశ్వర్లు చిత్రపటానికి ఘన నివాళులు

- దశదినకర్మలో పాల్గొన్న నాయకులు, ప్రముఖులు
- జక్కుల వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించిన పలువురు నేతలు

**కారేపల్లి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
మండల పరిధిలోని తొడితలగూడెం గ్రామానికి చెందిన జక్కుల వెంకటేశ్వర్లు దశదినకర్మ కార్యక్రమ జరిగింది. కారేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ బాబాయ్ జక్కుల వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం వారి స్వగ్రామంలో దశదిన కార్యక్రమలు జరిగాయి.పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని,జక్కుల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి,ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, కారేపల్లి మండల జర్నలిస్టులు, లాయర్ సత్యనారాయణ,నాగిరెడ్డి, నామ సుధాకర్,రామచందర్,సింగరేణి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమా శంకర్,బండారి మోహన్రావు,ఎట్టి బాబు,పెద్దబోయిన శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు..

# నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఉన్న చెరువులు, కుంటలను వెంటనే నింపాలి

- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
దామరచర్ల మండలం కేంద్రంలో ఉన్న చెరువులను పరిశీలించి నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న చెరువులను కుంటలను నింపి తాగునీరు ఎద్దడిని నివారించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పలు చెరువులను పరిశీలన చేస్తూ వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా లో నాగార్జునసాగర్ ఎడమకాల పరిధిలో మంచినీటి ఎద్దడి ప్రారంభమైందని చెరువులు పూర్తిగా ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటి మంచినీటి బోర్లు ఎండిపోయి త్రాగడానికి నీరు లేక ప్రజలు చాలా దూరం నుండి ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ నీరు కూడా అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రావడం లేదు. ఇటీవల సాగర్ నుండి ఖమ్మం జిల్లా పాలేరు ప్రాజెక్టుకు ముందు జాగ్రత్తగా నీటి విడుదల చేసిన విషయం



తెలిసింది. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో గ్రామాలలో చెరువులకు కూడా ఈ విధంగా మీరు నీరు విడుదల చేసి నింపినట్లైతే ఈ ప్రాంతాలలో భూగర్భ జలాల లభ్యత వలన తిరిగి చేతిపంపు బోర్ల ద్వారా త్రాగునీటి సౌకర్యం ఏర్పడే అవకాశం ఉంది. వేసవి ప్రారంభంలోనే ఇంత నీటి కొరత ప్రారంభమైందున నిండు వేసవిలో పరిస్థితి మరింత తీవ్రత ఏర్పడే అవకాశం ఉంది అన్నారు. అదేవిధంగా కొంతమంది రైతులు బోర్లపై ఆధారపడి వేసుకున్న పంట పూర్తిగా ఎండిపోవడం జరిగింది అట్టి పంటను గొర్లు పశువులు మేపడం జరుగుతుంది. కావున రెవిన్యూ మరియు వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని గుర్తించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి పరిహాక ప్రాంతాలలో చెరువులను నింపి తద్వారా భూగర్భ జలాల నీటితో ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ రైతు సంఘం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్ సీనియర్ నాయకులు పాపా నాయక్ దయానంద్ ఎర్రనాయక్ కోటిరెడ్డి సుభాని గోపి వెంకట్ రెడ్డి విజయ్ రవి బాలు పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి నియామకం పట్ల హర్షం

**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**



తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఐజేయు అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల టీయూడబ్ల్యూజే నల్లగొండ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు రంగా శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు దొటి శ్రీనివాస్ లు ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టు అయిన శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంతగానో మేలు చేకూరనుందని అన్నారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలను శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులతో పాటు ఇల్లు, ఇళ్ల స్థలాలపై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులకు సముచితమైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇటీవల మేడారంలో పర్యటన సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నూతనంగా నియమించబడ్డ శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందినవాడు కావడం జిల్లా జర్నలిస్టులకు ఎంతగానో గర్వకారణం అన్నారు.

## జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. ఆదివారం నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎంజి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గోపాల్ రెడ్డి, ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ ఎంవి గోనారెడ్డితో కలిసి ఎంజి యూనివర్సిటీలో మెగా జాబ్ మేళా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ,యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర్ రావు, జెడ్పి డిప్యూటీ సీఈవో శ్రీనివాస్ రావు, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, ఎంజియూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ వై. ప్రశాంతి, టాస్క్ మేనేజర్ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 28న బీజేపీ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు వైవి రావు

**కేసముద్రం, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండల భారతీయ జనతా పార్టీసమావేశం పార్టీ అధ్యక్షుడు పొదిల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వెంకటేశ్వరరావు హాజరైనారు ఈ సమావేశానికి బూత్ కన్వీనర్లు శక్తి కేంద్ర ఇన్చార్జిలు మండల కార్యవర్గ సభ్యులు హాజరైనారు ఈ సమావేశంలో ఈ నెల 28వ తారీకు బుధవారం రోజు బిజెపి ప్రజాసంకల్పయాత్ర మానుకోటలో భారీ బహిరంగ సభ నిర్వహించి తదుపరి కేసముద్రం మండలం మీదుగా రోడ్ షో గూడూర్ కు బయలుదేరి వెళుతుంది కావున ప్రతి గ్రామం నుండి నాయకులు కార్యకర్తలు బూతు అధ్యక్షులు శక్తి కేంద్రా ఇన్చార్యులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రజాసంకల్పయాత్రను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు వై.వి రావు మాట్లాడినారు ఈ కార్యక్రమంలో యాత్ర ప్రముఖ



మాజీ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాధవ పెద్ది శశివర్ధను రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి మండల కోశాధికారి లంకలపల్లి శ్రీనివాస్ జూలకంటి తిరుపతిరెడ్డి మల్యాల రాములు వంటల ప్రభాకర్ రెడ్డి ఉప్పునూతల రమేష్ యుగంధర్ మంగి శెట్టి నాగయ్య ఆకుతోట శివ సుధాకర్ రమేష్ వెంకన్న లూనావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శంకర్‌పై దాడి చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి

- జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**



జర్నలిస్ట్ శంకర్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని జాతీయ బీసీ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మలహార్ రావు మండలం కొయ్యూరు ప్రెస్ క్లబ్ లో భూపాల్ పల్లి జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు శంకర్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలనీ, అట్టి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం రావడంలో జర్నలిస్టులు ఎంతో కృషి చేసి రాని, జర్నలిస్టులు ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చాలా కుటుంబాలకు న్యాయం చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులు చేసే సేవ వెలగట్టలేనిదని, వారు స్వచ్ఛందంగా సేవ చేస్తూ ప్రజలకు, ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారని తెలిపారు. జర్నలిస్టు మీద దాడులు చాలా జరుగుతున్నాయని, ఇకనుంచి జర్నలిస్టుపై ఎవరు దాడి చేసిన కఠినమైన శిక్ష విధించే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి ప్రకటన ద్వారా చేశారు. తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సేవలు గుర్తించి. జర్నలిస్టులందరికీ ప్రత్యేక జీవో తీసుకురావాలని జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయ గిరి సమ్మయ్య కోరారు.

## బంక సరళ, సంపత్ యాదవ్ అధ్యక్షతన పశ్చిమ మహిళ కాంగ్రెస్ సభ్యుల సమావేశం

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్డు లోని విశాల్ భవన్ నందు హన్మకొండ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, సంపత్ యాదవ్ అధ్యక్షతన పశ్చిమ మహిళ కాంగ్రెస్ సభ్యులు సమావేశం. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి సమిష్టిగా అందరూ కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను,100 రోజులలో ఆరు గ్యారెంటీలను నెరవేర్చిన విషయాలను ప్రజలకు వివరించాలని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో పేరుకుపోయి ఉన్న ప్రజా సమస్యలను తెలుసుకోవాలని,



సమస్యల పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకుంటానని, ప్రజల వద్దకే వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని, ఆయన మహిళా సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీఎంఎస్ నిజామాబాద్ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
పోస్టల్ డిపార్ట్ మెంట్ స్టాఫ్ వారు బీఎంఎస్ భారతీయ మజ్దూర్ సంఘ్ తరపున నిజామాబాద్ పోస్టల్ డివిజన్ శాఖ నుండి ప్రత్యేక సభ్యత్వం తో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఆదివారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులు గా తెలంగాణ సర్కిల్ సెక్రెటరీ - పి లక్ష్మి నారాయణ (పి3), తెలంగాణ సర్కిల్ సెక్రెటరీ - ఎన్ అంజన్ కుమార్(పి4), తెలంగాణా అసిస్టంట్ సర్కిల్ సెక్రెటరీ వెంకట్ లు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డివిజన్ బీఎంఎస్ అధ్యక్షుడిగా డీ మధు సుధన్, కార్యదర్శిగా బి సాయ రెడ్డి, కోశాధికారిగా శ్రీనివాస్ తో పాటు పోస్టల్ ఉద్యోగులు తో కూడిన భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు.

## అనాథ శరణాలయానికి 50 కేజీల బియ్యం, పండ్లు, స్నాక్స్ అందజేత

**తొర్రూరు, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
శుభకార్యాల సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా ప్రతి ఒక్కరూ సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలని వెలికట్ట గ్రామ మాజీ సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్ యాదవ్ అన్నారు. ఆదివారం వేలికట్ట మాజీ సర్పంచ్ పెళ్లి రోజు సందర్భంగా స్నేహానివాస్ అనాథ శరణాలయానికి 50 కేజీల బియ్యం, పండ్లు, స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పోసాని పుష్పలీల సంతోష్ యాదవ్ మాట్లాడుతూ పుట్టినరోజు పెళ్లి రోజులు తదితర శుభకార్యాలను పురస్కరించుకొని నలుగురికి సేవ చేసే గుణాన్ని అలవర్చుకొని అవసరార్థులను ఆదుకోవాలని అన్నారు. శుభకార్యాల పేరుమీద అనవసరపు ఖర్చులు చేయకుండా నలుగురికి సహాయ పడ్డప్పుడే మనిషి జన్మకు సార్ధకత లభిస్తుందని... ప్రతి ఒక్కరూ సేవ చేసే గుణాన్ని అలవర్చుకొని అవసరార్థులను ఆదుకోవాలని కోరారు. అనాధ శరణాలయానికి తమకు తోచిన విధంగా సహాయం చేసినందుకు పోసాని పుష్పలీల సంతోష దంపతులను అనాధ శరణాలయ నిర్వాహకులు



అభినందించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, కోమాల్ల దామోదర్ రావు, ప్రతి కంఠం కిరణ్, పబ్బాల రాము, వీరమనేని రాజు, అనాధ శరణాలయ నిర్వాహకులు పిల్లలు తదితరులు ఉన్నారు.

## నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, దొంతి, కెఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా హనుమకొండలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఐనవోలు కాంటెస్ట్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి కుమార్తె పోలేపల్లి నిత్యారెడ్డి నూతన వస్త్ర ఫలంకరణ కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డితో కలిసి పాల్గొని చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య, మాజీ టిపిసిసి కార్యదర్శి మర్నేని వెంకటేశ్వరరావు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమానికి నిత్యవసర సరుకుల వితరణ



**జమ్మికుంట ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
యుప్ టివి ఫౌండర్, సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల స్పందన అనాధ ఆశ్రమంలోని అనాధ పిల్లలకు యుప్ టివి సిబ్బంది నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా అనాధ పిల్లలు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి ఉదయానందన్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుప్ టీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షులుగా డేగ హనుమంత్ నియామకం...

**కోదాడ, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
అనంతగిరి మండల మల్టీపర్ప్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఆదివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించుకున్నారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సోమపంగు రాధాకృష్ణ ఆదేశాల మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతగిరి మండల మల్టీ పర్పస్ వర్కర్ యూనియన్ అధ్యక్షుడిగా డేగ హనుమంతు, ఉపాధ్యక్షులుగా పద్మ , కార్యదర్శిగా తమలపాకుల విజయ , కోశాధికారిగా గుండు సురేష్, సహాయ కార్యదర్శి జక్కం చంద్రంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ...



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఎల్లప్పుడూ ముందుంటామని... కార్మికులలో ఎవరికి ఆపద వచ్చిన వెంటనే ఆదుకుంటామని తెలిపారు. కార్మికులందరూ సంఘటితంగా ఉంటూ... సంఘం బలపేతానికి కృషి చేయాలని కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నేదునూరి రామస్వామి కుమారుడు నేదునూరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను, మంద సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజన్ బాబు, తోకల లక్ష్మారెడ్డి, సునీల్, ఎర్ర ప్రకాష్ యూత్ నాయకులు చరణ్, గొర్రె కిరణ్, శేశి, 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడ పట్టణంలో ఆదివారం సిఐటియు కార్యాలయంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు అండ్ హెల్పర్స్ కి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాన్ని అమలు చేయాలని, గత ప్రభుత్వంలో అంగన్వాడీలకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలనివారన్నారు. అంగన్వాడి వారికి రిటైర్డ్ బెనిఫిట్స్ కింద టీచర్ కు అయిదు లక్షలు ఆయాకు మూడు లక్షల రూపాయలు , పెండింగ్ లో ఉన్న రూమ్ రెంట్స్ టిఏ, డిఏలు ఇవ్వాలని పని భారాన్ని తగ్గించాలని వారన్నారు. సంక్షేమ పథకాలను కూడా అంగన్వాడీ టీచర్ ఆయాలకు వర్తించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, వారన్నారు.
అనంతరం మాతృ సంస్థ అయిన సిఐటియులో చేరడం జరిగింది. నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షురా లు గా హేమలత కార్యదర్శిగా కే. రాధతోపాటు పదిమందితో కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో సిఐటియు కోదాడ టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు బుజ్జమ్మ శాంతాబాయి గంగ ఉష రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఎంపీగా టీజెఎస్ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ కేశవులు పోటీ..?

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)



తెలంగాణలో ముఖ్యంగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పైన ఈ మధ్య తెలంగాణ వ్యాప్తంగా పెద్ద చర్చ జరుగుతుంది. సాక్షాత్తు ముఖ్యమంత్రి కూతురు కవితను ఓడించిన ధర్మపురి అరవింద్ పై పార్టీలోనే తీవ్ర అసమ్మతి ఎదురవుతుంది. టికెట్ ఇవ్వద్దని సీనియర్లంతా మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. బిజెపి నుంచి ప్రస్తుతం ఎంపీగా ఉన్న అరవింద్ కే టిక్కెట్ ఖాయమనే వార్తలు వస్తున్నాయి. పార్టీలో ప్రజల్లో కూడా తీవ్ర వ్యతిరేకత ఉండడం మూలాన కాంగ్రెస్ సరైన అభ్యర్థిని నిలబెట్టినట్టయితే అరవింద్ మీద గెలుపు సులువనే మాటలు వినిపిస్తున్నాయి. నేటి వరకు కాంగ్రెస్ తరపున ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నీ నిలబెట్టే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ కు నిజామాబాద్ జిల్లాలో ఎక్కువ మంది అభిమానులు, పరిచయాలున్న ప్రాంతం. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ కు బేషరతు మద్దతు ఇచ్చిన నేపథ్యంలో ఈసారి నిజామాబాద్ లోక్ సభ స్థానం నుంచి టీజేఎస్ తరపున ఆర్థికంగా సామాజిక పరంగా గట్టి ఆర్థిక నేపథ్యం గల పద్మశాలి కులానికి చెందడమే కాకుండా, ప్రజల్లో కామన్ మ్యాన్ వైద్యునిగా మంచి క్రేజ్ గల డాక్టర్ .బి. కేశవులును కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలో నిలబెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో పార్లమెంట్ పరిధి లోని మూడు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, చెరో రెండు స్థానాలలో కాంగ్రెస్, బీజేపీ గెలువగా, కోరుట్ల పోటీ చేసిన ధర్మపురి అర్వింద్ ఓడిపోయారు.

## ప్రెస్ అకాడమి చైర్మన్ నియామకం పట్ల హర్షం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)



తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ఐజేయు జిల్లా నాయకులు, కాటారం ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గైని రమేష్ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## పేద విద్యార్థులకు కొండంత అండ పాడి ఉదయ్‌నందన్ రెడ్డి



జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)
వీణవంక మండలకేంద్రం లో యూప్ టి వి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి జన్మదిన వేడుకలు యూత్ టీవీ ఉద్యోగులు టూరిటో మహిళా ఉద్యోగులు,వీణవంక గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో వీణవంక మండల కో ఆప్షన్ యం ఏ హమీద్, మ్యాకాల సమ్మిరెడ్డి,సింగిరెడ్డి సమ్మిరెడ్డి, వెనంపల్లి నారాయణ,అమృత ప్రభాకర్,మంతెన శ్రీధర్, సమీండ్ల బాబురావు, చిట్టీ,వెంకన్న,వీణవంక గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)
పెద్దమందడి మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధుల నుంచి మంజూరైన సిసి రహదారి నిర్మాణాన్ని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా పామిరెడ్డిపల్లి గ్రామంలో మొత్తం ఐదు స్థానాలలో 600 మీటర్ల పొడవున నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి 23 లక్షల నిధులు మంజూరయ్యాయని రహదారి నిర్మాణాన్ని నాణ్యవంతంగా నిర్మించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇందిరమ్మ గ్రామ మాజీ సర్పంచ్ సిద్దయ్య, తిక్కన్న, గ్రామ నాయకులు శ్రీశైలం యాదవ్, రఘు, నరేష్, చందు, మైబు, షౌకత్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పక్షాన పోరాడే నేతకు అరుదైన గౌరవం

కోదాడ, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)



జర్నలిస్టుల సమస్యలు తెలిసిన వ్యక్తి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా కే శ్రీనివాస్ రెడ్డి నియమించడం ప్రభుత్వం తీసుకున్న సరైన నిర్ణయం అని టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, టిడబ్ల్యూజే 143 నియోజకవర్గ యూనియన్ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడమర్తి గాంధీ లు ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జానే...?

- రాత్రికి రాత్రి కబ్జాలకు తేరలేపుతున్న వైనం...
- ఏది ప్రభుత్వ భూమి, ఏది పట్టా భూమి తెలియని పరిస్థితి...

కోదాడ, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)
లక్ష్మీపురం ఇందిరమ్మ కాలనీలో అక్రమణలపర్వం కొనసాగుతున్నది. ఖాళీస్థలం కనిపిస్తే కబ్జా చేయడం, రాత్రికి రాత్రే స్థలం చుట్టూ ప్రీక్యాస్ట్ వాల్స్, ఐరన్ రూఫింగ్తో షెడ్లు నిర్మించి తమ గుప్పిట్లోకి తీసుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పట్లో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకొని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పక్కా ఇళ్ళు కట్టించే నిమిత్తం 2007లో సుమారు 56 ఎకరాలతో రాష్ట్రంలోనే పెద్దదైన లక్ష్మీపురం ఇందిరమ్మ ఆదర్శ కాలనీ పేరుతో లే-అవుట్ చేయించారు. లే-అవుట్ చేసి కొన్ని ప్లాట్లను అర్హులకు కేటాయించారు. కొంత స్థలాన్ని సామాజిక అవసరాల కోసం అనగా కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలు, ప్రార్థనా మందిరాలు, పార్క్, విద్యుత్ సబ్-స్టేషన్ ఇతరత్రా అవసరాల కోసం ఖాళీగా ఉంచారు. లబ్దిదారులకు కేటాయించబడిన ప్లాట్లలో కొంత మంది ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని ఇళ్ళ నిర్మాణం చేపట్టి అందులో నివాసం ఉంటున్నారు. కొంత మంది లబ్దిదారులు ఆర్థిక సమస్యల కారణంగా ఇళ్ళ నిర్మాణం చేపట్టకుండా ఖాళీగా ఉంచారు. కాలక్రమంలో భూముల ధరలకురెక్కలు రావడంతో కబ్జాదారులకు చేతినిండా పని దొరికినట్లయింది. విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు తమదైన శైలిలో సినిమా సెట్టింగ్స్ మాదిరిగా రాత్రికి రాత్రే స్థలం చుట్టూ ప్రీక్యాస్ట్ వాల్స్ నిర్మించి, ఐరన్ రూఫింగ్తో షెడ్లు నిర్మించి స్థలాన్ని తమ గుప్పిట్లోకి తీసుకుంటు న్నారు. మరికొంత మంది చోటామోటా ఆక్రమణదారులు బేస్మెంట్ లెవల్లో ఆగిపోయిన స్థలం తమదే అంటూ ఏనో పత్రాలు చూపించి, అమయాకులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఒకే స్థలం అగ్రిమెంట్ల ద్వారా చేతులు మారుతుండడంతో అది అసలు ఎవరి స్థలము, ఎవరికి కేటాయించారు, ఎవరి స్వాధీనములో ఉన్నడో అర్థం కాని పరిస్థితి. సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని, ఇంకా లే అవుట్ చేయకుండా మిగిలిఉన్న భూమికి అక్రమార్కులు పత్రాలు సృష్టించి, రిజిస్ట్రేషన్లు చేయించి, దస్తావేజుల ద్వారా అమ్మకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు. మరో వైపు పరిసర ప్రాంత రైతులు కూడా ప్రభుత్వ స్థలాన్ని ట్రాక్టర్లతో దున్నించి సాగుచేసుకుంటున్నారు. ఏది ప్రభుత్వ భూమి,ఏది పట్టా భూమి తెలియని పరిస్థితి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు అధికారులు వచ్చి హడా వుడి చేయడం, వెనుతిరిగి వెళ్లడం అలవాటుగా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈవిధంగా



అక్రమార్కుల దందా కొనసాగుతుండగా సామాన్యుడు ఒక 100 గజాల స్థలంలో ఇల్లు నిర్మించుకునే పరిస్థితి లేకుండా పోయిం దని పలువురు వాపోతున్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి స్పందించి ప్రభుత్వ స్థలం సర్వే చేయించి, ఖాళీస్థలాన్ని లే-అవుట్ చేసి ఇళ్ళస్థలాలను అర్హులైన పేదలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆక్రమిస్తే చర్యలు..ఆర్డీఓ సూర్యనారాయణ**

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే నోటీసులు ఇస్తాం. ఆక్రమణ దారులపై చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు.

# జొన్న పంట రక్షణకు పాట్లు

- రైతుల వినూత్న ఆలోచనలు

నూతనకల్, జనవరి 25 (నినాదం న్యూస్)
విత్తనాలు భూమిలో వేసినప్పటి నుంచి జొన్న, శనగ పలు రకాల పంటలు చేతికొచ్చే వరకు రైతులకు ఇతర జీవుల నుంచి ప్రతి రోజు పోరాటమే చేతికొచ్చిన పంటలను రక్షించుకునేందుకు రైతులు శ్రమిస్తున్నారు. విన్నత్వంగా ఆలోచిస్తూ పంట చేనుల్లో కొత్త పరికరాలను ఏర్పాటు చేసుకొని పక్షులు, జంతువులు అటువైపు రాకుండా జాగ్రత్త పడుతున్నారు. నూతనకల్ మండల కేంద్రంలోని టీక్యాతండా రైతు భూక్య చంద్రు తన 30 గుంటల భూమిలో జొన్న పంటను సాగు చేస్తున్నాడు ఉదయం, సాయంత్రం సమయంలో పక్షులు, కోతులు ఇతర జీవులు పంటచేను పై పడి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. పంటను కాపాడుకోవాలని లక్ష్యంతో జొన్న చేను మధ్యలో మంచె మీద నిలబడి నలువైపులా తిరుగుతూ ఇనుప డబ్బా, ఖాళీ సీసాలు, డప్పు మోగిస్తూ, పంటను కాపాడుకుంటున్నాడు రైతు.

**ఇలా సౌండ్ చేస్తే జంతువులు రావు**

జొన్న పంటలో పక్షుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.పంట చేతికి వచ్చే



సమయంలో ఎన్ని పనులున్నా మానుకొని మరీ కుటుంబంలో ఒకరు పగలంతా కావలి కాయల్సివస్తుంది. డప్పు, ఇనుప డబ్బా, ఖాళీ నీటి బాటిళ్లు,గాజు సీసాలతో ఈ విధంగా రైతులు తమకు వచ్చిన ఆలోచనలతో పంటలను కాపాడుకోగలుగుతున్నామని రైతు పేర్కొన్నాడు.

## విద్యార్థులకు ప్రతిభ పరీక్ష




సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)
విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికితీయుటకు ప్రతిభా పరీక్షలు దోహదపడతాయని సృజన పాఠశాల యాజమాన్యం మిర్యాల శ్రీనివాసరావు, రవికుమార్ అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని సృజన పాఠశాల విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల అనేక పోరాటాలు నిర్వహిస్తూనే విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడం కొరకు ఎస్ఎఫ్ఐ తనవంతు బాధ్యతగా ప్రతిభ పరీక్షలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధని యాకుల శ్రీకాంత్ వర్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినయ్, ప్రవీణ్, గోపికృష్ణ ,జ్యోత్స్న ,సైదాని, సాయి , తరుణ్ ఇతరులు పాల్గొన్నారు.

## జాగృత్ ఎంక్లేవ్ వెంచర్ ప్రారంభం

మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)
మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరెట్ కు కూత వేటు దూరంలో, జాతీయ రహదారి 44కి మరియు శ్రీశైలం చించోలి హైవే కు అనుకుని ఉన్న జాగృత్ ఎంక్లేవ్ బ్రోకర్ వెంచర్ డైరెక్టర్లు కెంద్యాల శ్రీనివాసులు, ఆంజనేయులు, వసంత్ శ్రీనివాస్, వెంకట్ నారాయణ, అశోక్, సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లడుతూ అన్ని సౌకర్యాలు కలిగిన ఏకైక వెంచర్ జాగృత్ ఎంక్లేవ్ అని తెలిపారు. ఈ



వెంచర్ కు అన్ని అనుమతులతో పాటు నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రోడ్లు, వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసి నట్లు తెలిపారు.

## తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కరువయ్యాయి

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)
గత పదేళ్లుగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో ఉద్యోగాలు కరువయ్యాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. అదివారం నగరంలోని దుబ్బ అక్షరాధామ్ స్కూల్ లో జెన్ పాక్ట్ వారు నిర్వహిస్తున్న జాబ్ మేళా ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఇది సువర్ణ అవకాశం అని, కేంద్ర ప్రభుత్వం కూడా నిరుద్యోగ నిర్మూలన కోసం అనేక సెల్ఫ్ ఎంప్లాయ్ స్కీమ్స్ తీసుకురావడం జరిగిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఇందూర్ లో రాబోయే రోజుల్లో



నిరుద్యోగ యువత కోసం నా వంతు గా వారికీ కేంద్రం ప్రభుత్వ పథకాల నుండి సహాయ సహకారాలు అందిస్తారని, ప్రైవేట్ ఐటి కంపెనీలతో కూడా త్వరలో మాట్లాడి బిగ్ జాబ్ జాబ్ మేళా ఏర్పాటు చేస్తానని తెలిపారు. అలాగే ఇంటర్వ్యూ లో ఉద్యోగం సాదించిన వారికి సంవత్సరానికి 2.3 నుంచి 2.4 లక్షల వరకు జీతం చెల్లిస్తారన్నారు. ఉద్యోగానికి ఎంపికైన వారు హైదరాబాదు లోని హఫీజ్ పేట్ లో పనిచేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలొ జెన్ పాక్ట్ ఎహ్ ఆర్ వైష్ణవి, బిజెపి నాయకులు అసెంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం, అసెంబ్లీ కోకన్వీనర్ నారాయణ యాదవ్, కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పీఎంకే ఫౌండేషన్

- మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం...



జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)
జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన ఏం డి ముస్తఫా శనివారం రోజున అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మృతుని కుటుంబానికి రూ 5000 ఆర్థిక సహాయం అందజేశారు. మృతి చెందిన వ్యక్తి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ గండి రంజిత్ కుమార్ గౌడ్ గిరవేన రాజయ్య యాదవ్ తాటిగంటి వీరస్వామి మొగిలిపాక లక్ష్మణ్ గౌడ్ గండి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మనలో ఒకడు..మనకై ఒకడు..

- నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ఆయన ప్రథమ లక్ష్యం..
- రైతులు అధైర్య పడవద్దు మీకు అండగా ఉంటా...
- చివరి సాగు పంట కోసం నీళ్ల కోసం కృషి చేస్తాం.
- రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్

జమ్మికుంట, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)
హుజురాబాద్ నియోజకవర్గం లోనికమలాపూర్ మండల గ్రామాల రైతులకు సాగునీరు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని,రైతులకు సాగు పంటలకు సరిపడే నీళ్లు అందించేందుకు కృషి చేస్తానని రైతులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ రైతులకు భరోసాను కల్పించారు. కమలాపూర్ మండలంలోని పలు గ్రామాల రైతులు సాగునీరు అందడం లేదని ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన ఎస్సారెస్పీ అధికారులు సహాయ సహకారాలు అందించాలని,ఎస్.ఆర్.యస్ పి అధికారులతో ఫోన్లో మాట్లాడి రైతులకు ఎలాంటి సమస్య రాకూడదని వారికి నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కమలాపూర్ మండలంలోని



శనిగరం,లక్ష్మీపురం, గుంటూరుపల్లి గ్రామాలకు చెందిన రైతులు తమ పంట పొలాలకు ఎస్ ఆర్.ఎస్.పి.కెనాల్ ద్వారా సాగు నీళ్లు అందడం లేదని శనివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ను కలిసి తమ అవేదన వ్యక్తం చేశారు. డి.బి.యం.22ఎ 22బి ద్వారా తమ గ్రామాలకు పంటలకు సరిపోవు సాగునీరు అందడంలేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. డిబిఎం22ఎ 22బి కెనాల్ ద్వారా సాగు నీరు విడుదల చేస్తూ వారబందీ పెట్టడం వల్ల చివరి ఆయకట్టు పంటలకు నీరు అందడం లేదని, రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో పంటలకు సాగునీరు సమస్య ఉందని శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేయాలని రైతులు కోరారు. రైతుల సాగు నీరు సమస్య పరిష్కారం



కొరకు ఎస్.ఆర్ ఎస్.పి. అధికారులతో వోడితల ప్రణవ్ ఫోన్లో మాట్లాడుతూ రైతుల సాగు నీళ్లు కొరకు ఎస్ ఆర్ ఎస్ పి. అధికారుల సహ సహకారాలు రైతులకు అందించాలని కోరారు. సాగునీరు అందించకపోతే పంటలు ఎండి పోయి రైతులు నష్టపోతారని రైతులకు సాగునీరు అందిచలని కోరారు. రైతుల సమస్యలను స్పందించిన ఎస్సారెస్పీ అధికారులు రైతులకు సాగునీరు వచ్చే విధంగా పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తామనీ, ఈ వారంలో రైతులకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తామని ఎస్ ఆర్.ఎస్ .పి అధికారులు వోడితల ప్రణవ్ ఫోన్ లో హామీ ఇచ్చారు. అధికారులు ఇచ్చిన హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వొడితల ప్రణవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆందోళన కలిగిస్తున్న హార్ట్ఎటాక్స్



### ఇటీవల గుండెపోటుతో మృత్యుబారిన పడిన యువ వైద్యులు
### చర్చనీయాంశంగా మారిన వారి ఆరోగ్య పరిస్థితి

హైదరాబాద్ : గుండెపోటుతో ఇటీవల 40 ఏళ్ల వయసులోపు వైద్యులు మృతిచెందడం అందరినీ కలిచివేసింది. వైద్యులతో పాటు పలువురు చిన్న వయసులో గుండెపోటు బారిన పడిన మృత్యువాతపడటం చర్చనీయాంశంగా మారింది. సామాన్యులు, ప్రముఖులు అంటూ తేడా లేకుండా చిన్న వయసులో యువత గుండెపోటు బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గతంలో సినీ నటులు తారకరత్న, సిద్ధార్థ్ శుక్లా, పునీత్ రాజ్‌కుమార్, రాజ్ కౌశల్‌తో పాటు ఏపి మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వంటి ప్రముఖులు 40 ఏళ్ల వయస్సులోనే ప్రాణాలు కోల్పోయారు. గతంలో దాదాపు 60 ఏళ్లు పైబడిన వారే గుండెపోటుతో మరణించారన్న వార్త వినే వాళ్లం కానీ ప్రస్తుతం 40 ఏళ్లు ఉన్న యువత కూడా వేగంగా గుండెపోటు బారిన పడుతుండటం ఆందోళనకు గురిచేస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. సహజంగానే వైద్యులు, సెలబ్రిటీలు, ఉన్నత ఉద్యోగాలు చేసేవాళ్లు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరిస్తుంటారు. గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన ఫిట్‌నెస్‌పై పూర్తి శ్రద్ధ తీసుకున్నారు. అయినా, వీరు చిన్న వయస్సులోనే గుండెపోటుతో మరణించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించే యువకులు సైతం గుండెపోటుకు గురవుతున్నారు. బయటి నుంచి చూడటానికి చాలా ఫిట్‌గా, ఆరోగ్యంగా కనిపిస్తున్నా కానీ ఇలాంటి వ్యాధులు మీ శరీరం లోపల పెరుగుతుంటాయని డాక్టర్లు పేర్కొంటున్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఈ సమస్య నుంచి బయటపడగలుతారని సూచిస్తున్నారు.

గుండెపోటు ఎందుకు వస్తుంది?


గుండెకు రక్త ప్రసరణ అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు గుండెపోటు వస్తుంది. కొవ్వు, కొలెస్ట్రాల్ మొదలైనవి రక్త ప్రవాహాన్ని ఆపడానికి కారణం కావచ్చు. ఇవి రక్తంలోకి ప్రవేశించిన వెంటనే గడ్డకట్టడం ఏర్పడి రక్త ప్రసరణను అడ్డుకుంటుంది. ఈ అంతరాయం కలిగిన రక్త ప్రసరణ గుండె కండరాల భాగాన్ని దెబ్బతీస్తుంది. యువతలో కూడా గుండెపోటు దారితీసే కారణాలు ప్రధానంగా వృత్తిపరమైన ఒత్తిడితోపాటు ధూమపానం, మద్యపానం, జంక్‌ఫుడ్, శారీరక శ్రమ లేకపోవడం, రక్తపోటు,అధిక కొలెస్ట్రాల్, జన్యుపరమైన కారణాల వల్ల యుక్త వయసులో గుండెపోటుకు గురవుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఒత్తిడి అనేది మనసునే కాదు మొత్తం శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. డిప్రెషన్ ఒత్తిడి హార్మోన్లను విడుదల చేస్తుంది. తద్వారా ధమనులను ప్రతికూలంగా ప్రభావితం చేయడంతో అవి కుంచించుకుపోతాయి. డిప్రెషన్ జీవనశైలిపై గణనీయమైన ప్రభావాన్ని చూపడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులకు కారణమవుతుందని పలు అధ్యయనాల్లో తేలింది. అందుకే సాధ్యమైనంత వరకు ఒత్తిడి దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## షుగర్ పేషెంట్స్ ఉదయాన్నే ఈ ఆహారాలను అస్సలు తినొద్దు.. డేంజర్!!



డయాబెటిస్.. ఇప్పుడు మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారి. షుగర్ వ్యాధి శోకటం అంటే చెట్టుకు చెదలు పట్టినట్టే అని పెద్దలు చెప్తారు. ఎప్పుడైతే షుగర్ వ్యాధి ఉన్నట్టు తెలుస్తుందో అప్పటి నుండి ఆహార అలవాట్లను, జీవన శైలిని తప్పనిసరిగా జాగ్రత్తగా చూసుకోవాలి. ఏది పడితే అది తినటం, ఎప్పుడు పడితే అప్పుడు తినటం చెయ్యకూడదు. క్రమబద్ధమైన జీవన సరళితో షుగర్ ను ఎప్పటికప్పుడు కంట్రోల్ లో ఉంచుకోవాలి. 5 ఇక షుగర్ పేషెంట్స్ ఉదయాన్నే అల్పాహారంగా కొన్ని పదార్థాలను అస్సలు తీసుకోకూడదు. చాలా మంది ఉదయాన్నే ఫ్రూట్ జ్యూస్ లు ఆరోగ్యం అని తాగుతూ ఉంటారు. కానీ షుగర్ పేషెంట్స్ ఫ్రూట్ జ్యూస్ ల విషయంలో జాగ్రత్త వహించాలి. ఫ్రూట్ జ్యూస్ లు తాగటం వలన షుగర్ పేషెంట్ లలో చెక్కెర స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. కాబట్టి ఫ్రూట్ జ్యూస్ లు తాగటం ఉదయం పూట అస్సలు మంచిది కాదు. పండ్ల రసాల కంటే బత్తాయి, బొప్పాయి వంటి పండ్లను తినటం మంచిది. షుగర్ పేషెంట్స్ చాలా మంది ఉదయాన్నే పాన్ కేకులు తినకూడదు. అవి రుచిగా మనకు సంతృప్తిని కలిగించేవిగా ఉన్నప్పటికీ వాటి వలన రక్తంలో చెక్కెర స్థాయిలు పెరుగుతాయి. కాబట్టి పాన్ కేకులకు షుగర్ పేషెంట్స్ దూరంగా ఉండాలి. అంతేకాదు చాలా మంది ఉదయాన్నే స్మూతీలు చేసుకుని తాగుతూ ఉంటారు. దయాబెటిస్ పేషెంట్స్ కు స్మూతీలు మంచివి కాదు. ఇందులో పాలు, పెరుగు వివిధ రకాల పండ్లు, చెక్కెర ఉంటాయి. కాబట్టి స్మూతీలు తాగటం దయాబెటిస్ పేషెంట్స్ ను డేంజర్ లోకి నెడుతుంది. కాబట్టి దయాబెటిస్ బాధితులు స్మూతీలకు దూరంగా ఉండాలి . బాధితులు క్యాండీలను అస్సలే తినకూడదు. ఉదయాన్నే వీటిని తినటం మన ఆరోగ్యాన్ని మనమే చేతులారా పాడు చేసుకోవటం అవుతుంది. అల్పాహారంగా తీసుకునే క్యాండీ లలో ప్రోటీన్లు తక్కువగా ఉంటాయి. ఇవి చెక్కెరతో నిండి ఉంటాయి. కాబట్టి షుగర్ పేషెంట్స్ క్యాండీలకు దూరంగా ఉండాలి .

## ఈ పద్ధతులతో ఖచ్చితంగా బరువు తగ్గి స్లిమ్ అవుతారు!!




ప్రస్తుత సమాజంలో ఊబకాయం అతిపెద్ద సమస్య. విపరీతంగా బరువు పెరిగి ఆ బరువు కారణంగా ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు, సమాజంలో ఎంతోమంది ఉన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే బరువును అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. తర్వాత మళ్లీ బరువు తగ్గాలంటే చాలా సమయం పడుతుంది. టక్కున బరువు తగ్గాలంటే అది సాధ్యమయ్యే పని కాదు. అయితే చాలామంది బరువు తగ్గడం కోసం విపరీతంగా వర్కౌట్స్ చేయడం, తిండి మానేయడం అంటే పనులు చేస్తూ ఉంటారు. అయితే అది ఏమాత్రం మంచిది కాదు అని చెబుతున్నారు వైద్యులు. బరువు తగ్గాలంటే కొన్ని పద్ధతులు పాటించాలని, కొన్ని బ్యాడ్ హాబిట్స్ మార్చుకోవాలని చెబుతున్నారు. బరువు తగ్గడం కోసం నిరంతరాయంగా చేయవలసిన పనులను చేస్తూ, ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే బరువు తగ్గి, ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారు ఏం చేయాలంటే.. ప్రతి రోజు నీటిని పుష్కలంగా తాగాలి. ఎనిమిది గంటలపాటు నిద్రపోవాలి. తెల్లవారుజామునే నిద్ర లేవాలి. ఉదయం ఒక అరగంట పాటు వ్యాయామం చేయాలి . కాఫీలు, టీలు తాగడం మానుకోవాలి. పాల పదార్థాలు, స్వీట్లు, కేకులు, ఐస్ క్రీమ్స్, వంటివి తినడం పూర్తిగా మానేయాలి. కూల్ డ్రింక్స్ తాగకూడదు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు సాధ్యమైనంత ఎక్కువగా తినాలి. బయట ఆహారాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ఇంట్లో కూడా బాగా ఆయిల్ ఎక్కువ వేసిన ఫుడ్స్, డీప్ ఫ్రై చేసిన ఫుడ్స్ ను తినకూడదు. కార్బోహైడ్రేట్ ఉండే ఆహారం తినకుండా చూసుకోవాలి. ధూమపానం, మద్యపానం చేసే అలవాటు ఉన్నవారు తక్షణం బట్టి మానుకోవాలి. ఎంత పని ఉన్నప్పటికీ అల్పాహారాన్ని, మధ్యాహ్న భోజనాన్ని, రాత్రి డిన్నర్ ను తొందరగా పూర్తి చేసుకోవాలి.

నినాదం అవని

www.ninadam.co.in

## వీటిని నూనెలో వేసి రాయండి.. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది!



అమ్మాయిలైనా, అబ్బాయిలైనా అందరూ జుట్టు విషయంలో మాత్రం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే చాలామంది జుట్టు విషయంలో ఖరీదైన చికిత్సలు కూడా తీసుకుంటుంటారు. కానీ కరివేపాకు, మందార ఆకులు, వేప ఆకులతో కలిపిన నూనెను వాడితే అద్భుత ప్రయోజనాలున్నాయి. వీటికి గోరింటాకు ఆకులను కూడా కలిపితే జుట్టు బాగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇవి సహజ పద్ధతిలో జుట్టును పెంచుతాయి కాబట్టి వెంటనే ప్రయోజనాలు కనపడవు.. కాస్తంత ఓర్పు ఉండాలి.. ఎక్కువ కాలం ఉపయోగించాలి.. అప్పుడే మంచి ఫలితాలను అందుకుంటారు. పార్లర్లలో చేసే చికిత్సలకు దూరంగా ఉండాలి. వాటిల్లో కెమికల్స్ ఉంటాయి. కరివేపాకును మెత్తగా రుబ్బి పేస్ట్ లా చేయాలి. దాన్ని కొబ్బరినూనెలో వేసి మరిగించాలి. దాన్ని చల్లబరిచిన తర్వాత తలకు పట్టించాలి. నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఒక గంటసేపు అలా వదిలేసి తర్వాత తేలికపాటి షాంపూతో స్నానం చేయాలి. కరివేపాకుతో హెయిర్ మాస్క్ చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జుట్టు పెరుగుతుంది. మందార ఆకులను పేస్ట్ లా చేసి జుట్టుకు పట్టించాలి. దీనివల్ల వెంట్రుకలు మృదువుగా మారతాయి. మందార ఆకులను గోరింట ఆకులతో కలిపి రుబ్బుకోవాలి. వాటికి వేప ఆకులను కూడా జోడించాలి. తలలో దురదను దగ్గిస్తుంది. ఈ పేస్ట్ లో పెరుగు కూడా కలుపుకోవచ్చు. తలపై ఈ పేస్ట్ ను పూర్తిగా పట్టించి గంటసేపు అలా వదిలేయాలి. అనంతరం తలస్నానం తర్వాత జుట్టు ఆరిపోవడానికి ఎటువంటివి వాడొద్దు. తడి జుట్టు దానంతటదే ఆరిపోనివ్వాలి. హెయిర్ డ్రయ్యర్ ను అసలు వాడొద్దు. జుట్టు ఆరిపోయిన తర్వాత కావాలంటే నూనె రాసుకోవచ్చు.

నినాదం మార్కెట్


## టాప్ 8 సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.1 లక్షల కోట్లు లబ్ధి.. రిలయన్స్ దూకుడు ఇలా




గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో టాప్-10 సంస్థల్లో ఎనిమిది సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,10,106.83 కోట్లు పెరిగింది. వాటిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా లబ్ధి పొందింది. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 716.16 పాయింట్లు (0.97 శాతం) పెరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) భారీగా లబ్ధి పొందాయి. మరోవైపు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్ సంయుక్తంగా రూ.38,477.49 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.43,976.96 కోట్లు పుంజుకుని రూ.20,20,470.88 లక్షల కోట్లకు చేరుకున్నది. శుక్రవారం రిలయన్స్ షేర్ తాజా 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,996.15లకు దూసుకెళ్లింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.27,012.47 కోట్లు పుంజుకుని రూ.7,44,808.72 కోట్లకు చేరుకుంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) రూ.7,235.62 కోట్లు పెరిగి రూ. 6,74,655.88 లక్షల కోట్లకు పెరిగింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ. 8,548.19 కోట్లు పెరిగి రూ.5,13,640.37 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,534.71 కోట్లు పెరిగి రూ.5,62,574.38 కోట్ల వద్ద ముగిసింది.భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,149.94 కోట్లు పెరిగి రూ. 6,77,735.03 కోట్లకు చేరుకున్నది. తద్వారా ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ స్థానాన్ని ఎస్బీఐ అధిగమించింది. దీంతో దేశంలోనే టాప్-5 కంపెనీల్లో ఒకటిగా ఉందని బీఎస్ఈ తెలిపింది. ఇక భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,855.73 కోట్లు పెరిగి, రూ.6,34,196.63 కోట్ల వద్ద స్థిర పడింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.793.21 కోట్లు పెరిగాయి. మరోవైపు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 27,949.73 కోట్లు తగ్గి రూ.14,66,030.97 కోట్లవద్ద నిలిచింది. ఇన్ఫీ ఎం-క్యాప్ రూ.10,527.76 కోట్లు తగ్గి రూ. 6,96,045.32 కోట్లు కోల్పోయింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగగా, తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్బీఐ, ఎల్ఐసీ, భారతీ ఎయిర్ టెల్, హిందూస్థాన్ యూనీ లివర్, ఐటీసీ నిలిచాయి.

## రూ.2000 నోట్ల విషయంలో కీలక పరిణామం.. రిజర్వు బ్యాంక్ తాజా ప్రకటన

చాలా కాలంగా దేశంలో డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహం జరుగుతోంది. ఈ క్రమంలో 2016లో మోదీ సర్కార్ అనూహ్యంగా పెద్ద నోట్ల రద్దును ప్రకటించి కొత్త కరెన్సీని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే డీమానిటైజేషన్ సమయంలో లిక్విడిటీని వేగంగా పెంచేందుకు రూ.2000 నోట్లను దేశంలో ముద్రించిన సంగతి తెలిసిందే. స్వల్ప కాలంలో దానికి ఉద్దేశించిన పని పూర్తి కావటంతో రిజర్వు బ్యాంక్ క్లీన్ నోట్ పాలసీ పేరుతో గడచిన ఏడాది ఈ నోట్లను సర్క్యూలేషన్ నుంచి వెనక్కి తీసుకుంటున్నట్లు పెద్ద ప్రకటన చేసింది. దీనికి ముందు చాలా కాలంగా 2000 నోట్లను ముద్రించటం నిలిపివేసి క్రమంగా వాటిని బ్యాంకింగ్ వ్యవస్థల ద్వారా సేకరించింది. నోట్లను చెలామణి నుంచి వెనక్కి తీసుకున్నప్పటికీ అవి లీగల్ టెండర్ గా కొనసాగుతాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆదివారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం



ప్రస్తుతం సర్క్యులేషన్ లో ఉన్న వీటి విలువ గత ఏడాది ఫిబ్రవరి కాలంలోని 8.2 శాతంతో పోల్చితే 3.7 శాతానికి తగ్గినట్లు వెల్లడించింది. వాస్తవానికి రిజర్వు బ్యాంక్ తీసుకున్న ఈ చర్య కారణంగా దేశంలోని బ్యాంకులు జనవరిలో అధిక డిపాజిట్లను నమోదు చేశాయి.: ఒకరికి ఎన్ని డీమ్యాట్ ఖాతాలు ఉండొచ్చు.. వాటివల్ల లాభనష్టాలు, వివరాలు.. మే 19, 2023న సెంట్రల్ బ్యాంక్ రూ.2,000 డినామినేషన్ నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించు కుంటున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈరోజున వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న 2000 నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లు. దీంతో జనవరి 31 నాటికి రూ.2,000 నోట్లలో దాదాపు 97.5 శాతం బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి వచ్చాయి. కానీ దాదాపు రూ.8,897 కోట్ల విలువైన 2000 రూపాయల నోట్లు మాత్రం ఇప్పటికీ ప్రజల వద్ద ఉన్నాయని రిజర్వు బ్యాంక్ వెల్లడించింది. తొలుత రిజర్వు బ్యాంక్ ఈ నోట్లను బ్యాంకుల ద్వారా మార్చుకునేందుకు సెప్టెంబర్ 30, 2023 వరకు గడువు ఇవ్వగా.. తర్వాత దానిని అక్టోబర్ 7 వరకు పొడిగించింది. ఇప్పటికీ వీలుని ప్రాంతీయ రిజర్వు బ్యాంక్ కార్యాలయం లేదా పోస్టాఫీసు ద్వారా మార్చుకునేందుకు వెసులుబాటును అందుబాటులో ఉంచింది.

## ఉబర్‌తో కలిసి పనిచేస్తాం: అదానీ

గౌతమ్ అదానీ.. శనివారం ఉబర్ సీఈవో దారా ఖోస్రోవ్‌షాహితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భారత పర్యటనలో ఉన్న ఆయనను అదానీ కలుసుకోవడం ప్రాధాన్యం సంతరించుకున్నది. దీంతో భవిష్యత్తులో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్టు సంకేతాలిచ్చారు. 'భారత్‌లో ఉబర్ విస్తరణకోసం ఆయన తీసుకుంటున్న చర్యలు స్ఫూర్తిదాయకం. ప్రత్యేకంగా దేశీయ డ్రైవర్ల గౌరవాన్ని పెంచడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. భవిష్యత్తులో ఆయనతో పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నాను' అని గౌతమ్ అదానీ తన ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. రేవుల నుంచి ఎనర్జీ వరకు సేవలు అందిస్తున్న అదానీతో సమావేశం కావడం చాలా సంతోషంగా ఉన్నదని, ముఖ్యంగా మొబిలిటీ సేవలు అందించడానికి తీసుకుంటున్న చర్యలను దారా అభినందించారు. అయితే దారాతో ఉన్న ఫొటోను పోస్ట్ చేసిన అదానీ.. ఎక్కడ కలిసిన విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ వారం మొదట్లో భారత పర్యటనకు వచ్చిన దారా.. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ)తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. కాగా, వచ్చే పదేండ్లకాలంలో అదానీ గ్రూపు 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ప్రకటించింది.

### ఎల్ఐసీ పాలసీ గడువు తీరిపోయిందా.. అయితే క్లెయిమ్ చేసుకోండిలా..

ఒక్కసారి మీ ఎల్ఐసీ పాలసీ గడువు తీరిపోతే.. మెచ్యూరిటీ నగదు మొత్తాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కస్టమర్లు ఇందుకోసం క్లెయిమ్ చేసుకోవాలి. ఆన్‌లైన్‌లోనూ ఈ మెచ్యూరిటీ క్లెయిమ్‌ను దాఖలు చేయవచ్చు. ఎల్ఐసీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఇందుకు వీలున్నది. పాలసీదారులు ఏం చేయాలి?ముందుగా పాలసీదారులు తమ బ్యాంక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాల్సిందిగా ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఆఫ్ ఇండియా సూచిస్తున్నది. అలాగే పాలసీ సొమ్మును పొందేందుకు కేవైసీ (నో యువర్ కస్టమర్)ని కూడా దాఖలు చేయాల్సి ఉంటుంది. ఎండోమెంట్ మెచ్యూరిటీ క్లెయిమ్స్ ఎండోమెంట్ పాలసీల్లో గడువు తీరిన తర్వాతే చెల్లింపులు జరుగుతాయి. ఈ మేరకు పాలసీ వ్యవధి పూర్తవడానికి కనీసం రెండు నెలల ముందైనా సంస్థ తమ కస్టమర్లను అలర్ట్ చేస్తుంది. కావాల్సిన పత్రాలను సమర్పిస్తే లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమవుతుంది. పూర్తయిన డిశ్చార్జీ ఫామ్, పాలసీ డాక్యుమెంట్, నెఫ్ట్ ఫామ్, కేవైసీ వంటివి అవసరం. మనీ-బ్యాక్ పాలసీల్లో..రూ.5 లక్షలదాకా మొత్తా ల చెల్లింపులకు పాలసీ డాక్యుమెంట్‌తో పనిలేదు. జీవన్ ఆనంద్ ప్లాన్ కింద రూ.2 లక్షల వరకు కూడా పాలసీ బాండ్ల అవసరం లేదు. ఈ రకమైన పాలసీల్లో పాలసీ వ్యవధి మొత్తంగా నగదు భరోసా ఉంటుంది. కాలానుగుణ చెల్లింపులుంటాయి.

## భారత వాణిజ్య వేత్త చేతికి 'ఎలిజబెత్-2' మహారాణి రేంజ్ రోవర్ కారు..

### ఇవీ కారు స్పెషాలిటీస్..!

ఒకనాడు 'రవి అస్తమించని సామ్రాజ్యా'నికి అధిపతి బ్రిటన్ మహారాణి ఎలిజబెత్-2 దర్జాయే వేరు. ఆమె ఎక్కడికైనా వెళ్లడానికి రేంజ్ రోవర్ కారును ఉపయోగించే వారు. ఇటీవలే ఆమె మరణించడంతో ఎలిజబెత్-2 రాణి వాడిన ఈ రేంజ్ రోవర్ కారును భారత వాణిజ్యవేత్త, పూనావాలా గ్రూప్ ఎండీ యోహాన్ పూనావాలా సొంతం చేసుకున్నారు. బ్రామ్లీ యాక్షనీర్స్ వెబ్‌సైట్‌లో ఈ కారు ధర రూ.2.25 కోట్ల పై చిలుకు (2,24,850 పౌండ్లు) పలుకుతుంది. ఎలాంటి వేలం ప్రక్రియ చేపట్టకుండానే యోహాన్ పూనావాలా ఈ కారును ప్రైవేట్‌గా కొనుగోలు చేసి సొంతం చేసుకున్నారు. ఎంత ధరకు సొంతం చేసుకున్నారన్న సంగతి వెల్లడించలేదు. అయితే, దివంగత మహారాణి ఎలిజబెత్-2 వినియోగించిన ఈ కారు రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఇప్పటికీ కొనసాగిస్తుండటం ఆసక్తికర పరిణామం. విశేష చరిత్ర గల ఈ కారు సొంతం చేసుకున్నందుకు పూనావాలా ఆనందం వ్యక్తం చేశారు. తొలి రిజిస్ట్రేషన్ నంబర్ అలాగే కొనసాగించడం తనకు అదనపు బోనస్ అని తెలిపారు. ఎంతో అద్భుతమైన ఆటోమోటివ్ చరిత్ర గల కారు సొంతం చేసుకున్నందుకు సంతోషిస్తున్నానని ఆయన చెప్పారని ఓ ఆంగ్ల దినపత్రిక తెలిపింది. మామూలు పరిస్థితుల్లో రాజ కుటుంబం ఆధీనం నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆ కారు నంబర్ మార్చేస్తారు. కానీ మరణించిన మహారాణి ఎలిజబెత్-2 వాడిన రిజిస్ట్రేషన్ నంబర్ ఓయూ16 ఎక్స్‌వీహెచ్ ఇప్పటికీ కలిగి ఉండటం అదనపు బోనస్ అని పూనావాలా తెలిపారు. ఐవరీ ఆపోలహల్స్టరీతో లోయర్ బ్లూ పెయింట్ వేసిన 2016 రేంజ్ రోవర్ ఎస్డీవీ8 ఆటోగ్రఫీ ఎల్‌డబ్ల్యూబీ కారు దాదాపు 18 వేల మైళ్లు ప్రయాణించింది. ఎలిజబెత్-2 మహారాణి వినియోగించడానికి వీలుగా ఈ రేంజ్ రోవర్ కారును డిజైన్ చేశారు. రహస్య లైటింగ్, పోలీస్ ఎమర్జెన్సీ లైటింగ్ సహా స్పెషల్ మార్పులు ఉన్నాయి. మహారాణి తేలిగ్గా కారు ఎక్కి దిగడానికి వీలుగా వెనుకభాగంలో గ్రాబ్ హ్యాండిల్స్ జోడించారు. ఇలా ఎలిజబెత్-2 రాణి కోసం మార్పులన్నీ యథాతథంగా కొనసాగించాలని భావిస్తున్నానని యోహాన్ పూనావాలా చెప్పారు.



# మున్సిపల్ కార్పొరేషన్‌కు 100 కోట్ల నిధులు మంజూరుపై పలువురి హర్షం

**గోదావరిఖని, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
రామగుండం మున్సిపల్ అభివృద్ధి కొరకై రూ.126కోట్లు సీఎం గ్రాంట్స్ రూ.10కోట్లు, డీఎంఎఫ్‌టీ నుంచి రూ.16కోట్లు, మున్సిపల్ గ్రాంట్స్ క్రింద రూ.100కోట్లు మంజూరు చేయించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్,మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్ మహంకాళి స్వామి హాజరై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రి శ్రీధర్‌బాబు,ఏమ్మెల్యే మక్కాన్‌సింగ్,వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రామగుండం ప్రాంతాన్ని బీఆర్‌ఎస్ పాలకులు నిర్వీర్యం చేశారని, కేవలం పేపర్‌లలో ప్రకటనలకు పరిమితమై అంకెల గారడీ చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రజాపాలన రూ.126కోట్లు రామగుండం అభివృద్ధికి



మంజూరు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కి దక్కిందన్నారు.ఎన్నికల్లో మక్కాన్‌సింగ్ గెలిస్తే ఏమి చేయడని బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు ప్రచారం చేశారని,కానీ మక్కాన్‌సింగ్ గెలిస్తే ఏం చేస్తాడన్నదానికి ఇది నిదర్శనమన్నారు. వంద రోజుల్లో రూ.126కోట్లు తీసుకువచ్చిన మక్కాన్‌సింగ్ రాబోయే ఐదేళ్లలో ఎన్ని నిధులైనా తీసుకువచ్చి రామగుండంను అభివృద్ధి చేస్తాడనే నమ్మకం ఏర్పడిరదన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను తొలగించేందుకు, రామగుండానికి పూర్వవైభవానికి తీసుకురావడానికి నూతన పవర్ ప్రాజెక్టుల కోసం మక్కాన్‌సింగ్ ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎండీ ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, పాతిపెల్లి రవి, పెంద్యాల మహేష్, బొమ్మక రాజేష్, సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శంకర్, గట్ల రమేష్, తాళ్లపెల్లి యుగంధర్, చుక్కల శ్రీను, దాసరి సాంబమూర్తి, ఉమాదేవి, అనుమ సత్యనారాయణ, పంజా శ్రీను, గడ్డం శేఖర్, దూళికట్ట సతీష్, ఫజల్, నజీమొద్దీన్, ఉదయ్ రాజ్, నజీమ్, మారెంగుల రమేష్, మాలెం మధు, అబిద్,శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడి రవి,గడ్డం శ్రీను, గుంపుల తిరుపతి, బోడకుంట రజిత,గఫూర్, కుంట సది, చెరుకు శంకర్, చంద్రమోహన్, పత్తెం రాజు,ఆడెపు రవి, మల్లేష్‌యాదవ్, బ్కెరిమల్ల రాజ్‌కుమార్, గోపగోని మల్లయ్య, మొబిన్, రాంటెంకి శ్రీను,బొంతల లచ్చన్న,దాముక పవన్, శ్యాంసుందరచారి, జనగామ స్వామి, రామ్‌రాజ్, వీరారెడ్డి, జనగామ సది, ఆసీఫ్, ఇండ్ల ఓదెలు,తిరుపతిరెడ్డి, ఉపేంద్రచారి,రామిళ్ల శివ పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మార్కెట్ చౌరస్తా వద్ద 300మందికి అల్పాహారం ఉచితంగా పంపిణీ చేశారు.భవన నిర్మాణ కార్మికులకు,నిరుపేదలకు,కూలీలకు అల్పాహారం ఉచితంగా పంపిణీ చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రత్నం రాజం,కంటెవాడ నగేష్ కుమార్,గంట శ్రీనివాస్,కోయవాడ శంకర్ గౌడ్, రమేష్, ముత్తె వెంకటరాజం, రామ్మోహన్ రావు, వెంకటస్వామి, మేకల రాజం, రమేష్,సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి ఖిల్లాను టూరిస్ట్ స్పాట్‌గా ఏర్పాటు చేస్తాం

- చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని బొక్కల గుట్ట గాంధారి ఖిల్లాను టూరిస్ట్ స్పాట్‌గా ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కృషి చేస్తామని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరలో పాల్గొని కాలభైరవుడినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఖిల్లాలోని జీడికోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారంగా త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.అంతేకాకుండా వందల సంవత్సరాల చరిత్ర కలిగిన గోండు రాజుల చరిత్రను చిరుస్తాయిగా చరిత్ర పుటల్లో నిలిచిపోయేలా గాంధారి ఖిల్లాను టూరిజం స్పాట్ గా ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రితో కలిసి కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,క్యాతనపల్లి చైర్ పర్సన్ జంగం కళ,పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు,ఆదివాసీ నాయక్ పొడు కుల పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనం నుండి వనంలోకి పెద్ద బుగ్గ సమ్మక్క, సారలమ్మ

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామ పంచాయతీలో పెద్ద బుగ్గ సమ్మక్క సారలమ్మ జాతర 4రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగింది.రాష్ట్రం నలమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కలు తీర్చుకున్నారు.పెద్ద బుగ్గ సమ్మక్క సారలమ్మ గద్దల వ్యవస్థాపకులు చుంచు వెంకటమ్మ మాట్లాడుతు 2014లో అమ్మవారు తమ కలలోకి వచ్చి అమ్మవారి గద్దెలను ప్రతిష్టించాలని చెప్పడంతో ఈ విషయాన్ని అనాటి సర్పంచ్ మంద రవి తో చర్చించి వారి సహకారంతో సమ్మక సారలమ్మ గద్దెలను తన స్వంత ఖర్చులతో స్థాపించడం జరిగిందన్నారు.జాతరను పురస్కరించుకొని ఎమ్మెల్యే గడ్డం వినోద్ 2లక్షల రూపాయలు విరాళం అందజేయడం గొప్ప విషయం అన్నారు.వ్యవస్థాపకురాలు చుంచు వెంకటమ్మ ఆధ్వర్యంలో ప్రతి జాతరకు కమిటీ వేస్తు జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారని,6వ జాతరకు కూడా ప్రజలు,ప్రజా ప్రతినిధుల,భక్తుల



సహకారాలతో విజయవంతంగా పూర్తి చేసుకున్నామని అన్నారు.ఇక్కడ అమ్మవార్లకు ముడుపులు కడితే కచ్చితంగా కోరికలు తీరుతాయని భక్తులు నమ్ముతుంటారని అన్నారు.జాతర సందర్భంగా భక్తులు అమ్మవార్లకు సమర్పించుకున్న వస్త్రాలు,నగదు జాతర హుండీ లెక్కింపులు జరగాయన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన హృదయ నేత మాజీ ఎమ్మెల్యే దాసరి జన్మదిన వేడుకలు...

- ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు..

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
జన హృదయ నేత మాజీ ఎమ్మెల్యే దాసరి మ నోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు.ఈ మేరకు ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో జన హృద య నేత పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనో హర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎంపీపీ పొన్నమ నేని బాలాజీ రావు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పా ల రామారావు,మాజీ మార్కెట్ చైర్మన్ బుర్ర శ్రీని వాస్ గౌడ్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్ళ ప ల్లి మనోజ్ గౌడ్,సుద్దాల సింగిల్ విండో చైర్మన్ మహిపాల్ రెడ్డి,ఎంపీటీసీ శీలంశంకర్,పకీర్ యా దవ్,మండల కన్వీనర్ దీకొండ భూమేష్ కౌన్సిల ర్లు కూకట్ల గోపి,గుర్రాల శ్రీనివాస్,అనమాల అ రుణ బాపురావు,సీనియర్ బీ ఆర్ఎస్ శ్రేణులు మొల్గురి అంజయ్య గౌడ్,అనేడి మహిపాల్ రెడ్డి, తిప్పరపు



దయాకర్,పల్లా సురేష్, సూర శ్యామ్, వాసు,కుమార్ బాబు,రామచంద్ర రెడ్డి,గొట్టం మ హేష్, కాదాసిసంజీవ్,జాగిరి రమణ గౌడ్, వేయి కండ్ల నరేందర్,మల్లికార్జున్,కంకణాల తిరుపతి ,బోయిని శ్రీనివాస్,కనవేని సతీష్, కూకట్ల విజ య్,రాకేష్,చింతల రాము,బొజ్జ సతీష్, మనోహ ర్,తడక మడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నా రు.అలాగే మండలంలోని పలు గ్రామాలలో మా జీ ఎమ్మెల్యే దాసరి జన్మదిన వేడుకలను ఘనం గా నిర్వహించారు.

## నిజాయితీ చాటుకున్న మహిళ..

- పోయిన బంగారం పోలీసుల సమక్షంలో బాధితురాలికి అప్పగింత

**పెద్దపల్లి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
బంగారం అంటే ఆడవాళ్లకు ఎంత ప్రీతిపాత్రమో అందరికీ తెలిసిందే అలాంటిది బంగారమే నడుస్తుంటే కాలికి తగిలి దొరికితే ఎవరు మాత్రం తీసుకొని దాచుకోకుండా ఉంటారు. అలాంటిది దొరికి న బంగారాన్ని పోలీసుల సమక్షంలో బాధితురాలికి అప్పగించి ఒక మహిళ మానవత్వాన్ని చాటుకుంది. వివరాల్లోకెళితే కాగజ్ నగర్ గ్రామానికి చెందిన కోమరోజు కమల చక్రపాణి అనే మహిళ తన కుటుంబంతో కలిసి తుర్కలమద్దికుంట గ్రామానికి సమ్మక్క, సారలమ్మ జాతరకు వచ్చారు. ఆ జాతర లో రెండు తులాల బంగారం 3000 రూపాయల నగదును ఆమె పోగొట్టుకోగా అదే గ్రామానికి చెందిన చల్లోజు కవిత సత్యనారాయణ కి బంగారం నగదు దొరకడంతో పోలీసులకు సమాచారం అందించింది. దీంతో పోలీసులు బాధిత మహిళకు సమాచారం అందించి పెద్దపల్లి సీఐ కృష్ణ ఆధ్వర్యంలో బంగారం నగదును అందించారు. ఈ సందర్భంగా నిజాయితీ చాటుకున్న



మహిళలను పోలీసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ కమిటీ చైర్మన్ ముత్యాల రాజ్యం ,బ్రహ్మణపల్లి నర్సయ్య సభ్యులు తదితరులు ఉన్నారు.

# బియ్యం మాయం చేసిన వారెవరు..?

- కొందరిపైనే చర్యలు!
- రికవరీపై ఉసెత్తని ఉన్నతాధికారులు!
- ఎక్కడ సిఐడి విచారణ?

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎం.ఎల్.ఎస్ పాయింట్ లో, 8399 క్వింటాళ్ల బియ్యం దాదాపు మూడు కోట్ల రూపాయల విలువైన బియ్యం, 2 సంవత్సరాల క్రితం మాయమైనట్లు 2022 సెప్టెంబరులో జరిగినా ఆకస్మిక తనిఖీలలో బహిర్గతమైంది. ఎమ్మెల్యే పాయింట్ కు బియ్యం సరఫరా కాకుండానే వచ్చినట్లు రికార్డులు సృష్టించారు. రూపాయలు 3 కోట్ల విలువైన బియ్యాన్ని మింగేశారని తనిఖిల్లో అధికారులు తమ ప్రాథమిక విచారణలో గుర్తించారు. దాదాపు రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న బియ్యం ఎవరు మాయం చేశారనేది వేలుగులోకి రాలేదు. ఈ బియ్యం కుంభకోణంలో పాత్రధారులు ఎవరనేది గుర్తించలేదు. గుర్తించినప్పటి ప్రభుత్వంలోని పెద్దల హస్తం ఉన్నదని తెలుస్తోంది. కొందరిని రక్షించడానికి ఈ కుంభకోణం అసలు సూత్రధారులను తప్పించార ని తెలుస్తోంది. మూడు కోట్ల రూపాయల విలువైన 8399 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేయకుండానే,చేసినట్లు తప్పుడు రికార్డులు తయారు చేశారని తెలుస్తోంది. ఇందులో అధికారుల సహాయ సహకారాలు ఉన్నట్లు సమాచారం. ఈ కుంభకోణాన్ని విచారణ చేసిన పోలీసులు అసలు సూత్రధారులను తెల్చలేకపోయారు.పోలీసులు అసలు పాత్రధారులను గుర్తించిన,గత ప్రభుత్వ హాయంలోని పెద్దలు ఇందులో ఉండడంతో తమ దర్యాప్తును మమ అనిపించారు.అనవసరంగా పెద్దలతో వైరం ఎందుకని ఆలోచించి,దర్యాప్తును ముగించారు.ప్రస్తుతం ప్రభుత్వం మారినందున ,సరైన దారిలో దర్యాప్తు చేపడుతారు అని అందరూ ఆశిస్తున్నారు.దాదాపూ 3కోట్ల రూపాయల బియ్యం ఎం.ఎల్.ఎస్.పాయింట్ కు రాకుండానే వచ్చినట్లు రికార్డులు తయారు చేసి,అక్రమాలకు పాల్పడిన వారిపై ఎటువంటి చర్యలు లేకపోవడం అందరినీ విస్మయానికి గురి చేసింది.ఒక వైపు ఈ కుంభకోణం విచారణ ఎటు తేలకుండా ఉండడంతో,అప్పటి బి.అర్.ఎస్.ప్రభుత్వం కేసును సి.ఐ.డి.కి అప్పగించారు. అప్పడినుండి ఈ కేసు దర్యాప్తు అతీగతీ లేకుండా పోయింది.ఇంత పెద్దఎత్తున అక్రమాలు జరిగిన ఎటువంటి చర్యలు లేకపోవడంతో , రైస్ మిల్లర్ల అక్రమాలు కొనసాగుతుండడం గమనార్హం.గత వారం రోజులుగా పౌరసఫరాలశాఖ టాస్క్ ఫోర్స్ టీం ,రైస్ మిలులలో తనిఖీలు నిర్వహించగా, కగజనగర్ మండలం వేంపల్లి గ్రామ సమీపంలోనీ రైస్ మిల్లుల్లో దాదాపు 36 వేల బస్తాల ధాన్యం లేకపోవడంతో రైస్ మిల్లు యజమాని పై 6ఏ కేసు నమోదు చేశారు.రైస్ మిల్లర్ల పై కటిన చర్యలు లేకపోవడంతో తో వారు షర మామూలుగానే తమ అక్రమాలు కొనసాగిస్తున్నారు.ఇంత జరుగుతున్నా జిల్లాలోని రైస్ మిల్లర్లు యదావిధిగా తమ అక్రమాలు కొనసాగిస్తుండడం కొసమెరుపు.ప్రజా ప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉండటం,అధికార్లకు భారీ ఎత్తున లంచాలు అందజేయడం జరుగుతుందని సమాచారం.అందుకే అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఓ వైపు తనిఖీలు జరుగుతున్న విషయం తెలిసిన సిర్పూర్(టి) మండలంలోని ఓ మిల్లుకు తనిఖీ కి వెళ్ళిన అధికారులు ,మిల్లు యజమానికి సమాచారం ఇచ్చారు,కాగా తన ఆరోగ్యం బాగా లేదని , తాను మిల్లు వద్దకు రాలేనని తెలిపాడు.దీంతో చేసేది ఏమి లేక ,మిల్లుకు సీలు వేసి వచ్చారు.మిల్లు లోని రికార్డులు తారు మారు చేసే అవకాశం ఉన్నదని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. కాగా 2 సంవత్సరాల క్రితం .ఎం.ఎల్.ఎస్.పాయింట్ లో జరిగిన అవకతవకలు,అక్రమాలపై గో డౌన్ ఇంఛార్జి నీ , డి.ఎస్. ఓ.ను సస్పెండ్ చేశారు. ఆ అధికారి తనకున్న పరపతితో వేరే జిల్లాలో పోస్టింగ్ పొందినట్లు సమాచారం గో డౌన్ ఇంఛార్జి మాత్రం ఇందులో బైలైనట్లు తెలుస్తోంది.అసలు దోషులు తప్పించుకొని దర్జా గా తిరుగుతున్నారు.ఈ ప్రభుత్వమైనా సివిల్ సప్లయ్ శాఖలోని భారీ తిమింగలాలు పట్టుకొని , అక్రమాలను ప్రోతసాహానిస్తున్న నాయకులను కటకటాల వెనక్కి పంపాలని స్థానికులు కోరుతున్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతను పరామర్శించిన ఎమ్మెల్యే విజ్జన్న



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించారు. ఈ మేరకు ఇటీవల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత భర్త రమేష్ గౌడ్ గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. ఈ విషయం తెలిసిన ఎ మ్మెల్యే విజయ రమణారావు ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మాజీ చైర్ పర్సన్ నివాసంలో పుట్టెడు దుఃఖంతో ఉన్న మాజీ చైర్ పర్సన్ ముత్యం సునీతను ఓదార్చి,మనోధైర్యం కల్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనతోపాటుమాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అంతటి అన్న య్యగౌడ్,పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,ము న్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ ,కాంగ్రెస్ శ్రేణులు సాయిరి మహేందర్,కుమార్ కిషోర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

## నీలం పెళ్లిరోజున సేవా కార్యక్రమాలు

**గోదావరిఖని, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని నియోజకవర్గం లో సామాజిక సేవ గుణం కలిగిన నీలం బిక్షపతి పెళ్లి రోజున చాలా చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మాట్లాడుతూ, నీలం బిక్షపతి బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎంతో క్రియాశీలకగా ఎన్నో కార్యక్రమాలు చేసి, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన మంచి మనసున్న వ్యక్తి అని బిక్షపతిని అభినందించారు. రానున్న కార్పొరేషన్ ఎలక్షన్ లో కూడా డివిజన్లో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, ప్రజలు మంచి నాయకున్ని ఎంచుకునే దిశగా బిక్షపతి పేరును ప్రస్తావిస్తున్నారని పలువురు అన్నారు. ఈ సందర్భంగా నీలం బిక్షపతికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- ఒకరు సీరియస్

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా చెన్నూరు సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ఘోర ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత పడ్డారు.మరొకరు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు.చెన్నూరు సిఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం చెన్నూరు మండలం ఓత్కులపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి కంకణాల దేవేందర్ రెడ్డి (40)శనివారం తన పనుల నిమిత్తం బైక్ పై చెన్నూరు వెళ్లాడు.రాత్రి తిరిగి గ్రామానికి వస్తుండగా కత్తరసాల బ్రిడ్జి వద్ద చెన్నూరు కు చెందిన మెకానిక్ మహమ్మద్ సైఫ్(22),మహమ్మద్ అబిద్ ఎదురయ్యారు.అదే సమయంలో చెన్నూరు వైపు వెళ్తున్న బొలెరో వాహనం వీరి రెండు బైకులను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో దేవేందర్ రెడ్డి,సైఫ్ అక్కడికక్కడే మృతిచెందారు.అబిద్ సీరియస్ గా ఉండడంతో గమనించిన స్థానికులు అతడిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు సిఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.కాగా మృతుడు దేవేందర్ రెడ్డి కి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.సైఫ్,అబిద్ లు అవివాహితులు.

## సామాజిక చైతన్య స్ఫూర్తి సంతు రవిదాస్ జయంతి వేడుకలు



**కరీంనగర్, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**
తెలంగాణ సాహితీ జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో సంతు రవిదాస్ ఒక వ్యక్తి కాదు ఒక ఉద్యమము సామాజిక సమస్త కోసం నిరంతరం పోరాడి గ్రామీణ ప్రజా జీవితాలను చైతన్యం చేసిన గొప్ప తాత్వికవేత్త ఆయన స్ఫూర్తితో ఉత్తర భారతదేశంతో పాటు దక్షిణ భారతదేశంలో కూడా ఆయన స్ఫూర్తి పొందిన ఈయన స్ఫూర్తితో మీరాబాయి ఆమె భక్తురాలు అయింది భక్తకవిగా ప్రవక్తగా అణగారిన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు ఆధ్యాత్మిక భావాన్ని కాకుండా సామాజిక భావాలను కూడా విస్తృతం చేసిన గొప్ప వ్యక్తి అని తెలంగాణ సాహితి జిల్లా ప్రధాన కార్యదర్శి, 19 డివిజన్ కార్పొరేటర్ ఎద్దుల రాజశేఖర్ ఉద్బోధించారు, ముఖ్య అతిథిగా పాల్గొని వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి సభ్యులు లక్ష్మీనారాయణ రాజశేఖర్ రెడ్డి, సదానందం, గిరిధర్ రావు, బిరుదుల ప్రవీణ్ ,దేవదాస్,మాచర్ల కిషోర్ గౌడ్, మహంకాళి ఎల్లయ్య, కిషోర్,లక్ష్మీ నారాయణ,పద్మ లత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి, ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్)**



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి వేడుకలను నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి బెక్కం (ప్రశాంత్) అంజమ్మ, కనుకుర్తి కార్తీక్ కోఆప్షన్ సభ్యులు ఫాహీమ్, బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి పట్టణ వార్డు అధ్యక్షులు వెన్నం రవీందర్ కోట సమ్మయ్య గౌడ్, చొప్పరి అన్వేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వైద శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

# గాంధారి మైసమ్మకు ఘనంగా మొక్కులు

## ముగిసిన గిరిజన జాతర - సంస్కృతిని చాటిన ఆదివాసీలు



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** ఆదివాసీల ఇల వేల్పు గాంధారి మైసమ్మ జాతర బొక్కలగుట్ట అడవుల్లో ఘనంగా జరిగింది. శుక్ర వారం మొదలైన ఆదివారం రాత్రి ఈ ప్రాంత అతిపెద్ద గిరిజన జాతర ముగిసింది. మంచిర్యాల జిల్లా లోని అటవీ ప్రాంతంలో జరిగిన ఈ జాతరలో తెలంగాణ లోని ఆదివాసీల తో పాటు చుట్టుపక్కల రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర, చత్తీస్గఢ్ తదితర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున ఆదివాసీలు ఇక్కడకి చేరుకుని జంతు పశు బలులతో మైసమ్మకు నైవేద్యం సమర్పించి వేడుకలలో పాల్గొన్నారు. మైసమ్మను అత్యంత భక్తితో కొలిచే హిజ్రాలు భారీ సంఖ్యలో మూడు రోజులపాటు ఇక్కడ భక్తులకు ఆశీర్వాదం అందించారు. శుక్రవారం గోదావరి నదీ జలాలను సేకరించి దేవతలను కొలవడం, శనివారం భీమన్న, పోచమ్మ లకు పూజలు చేసి అదే రోజు రాత్రి మైసమ్మ తల్లికి పట్నం వేసి నైవేద్యం సమర్పించారు. ఆదివారం పెద్ద ఎత్తున వంట, వార్పు చేసుకుని తల్లికి నైవేద్యం పెట్టారు. సహజ సిద్ధంగా వెలిసిన మేడి చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆదివాసి కుల పెద్దలు ఆదివారం సాయంత్రం దర్బార్ నిర్వహించారు. దాదాపు కిలోమీటర్ పైగా ఉండే గుట్ట పైకి భక్తులంతా కాలినడకనే వెళ్లారు. మామూలు సమయంలో అత్యంత భయంకరంగా ఉండే ఈ దట్టడవి జాతర జరిగే ఈ మూడు రోజులు మాత్రం భక్తజనంతో కిక్కిసిపోతుంటుంది. మాదశుద్ధ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏడాది ఈ జాతర నిర్వహిస్తుంటారు. ఆదివాసీల ఆరాధ్య దైవంగా కొలవబడే మైసమ్మ విగ్రహం వద్దకు చేరుకోవాలంటే ఎంతో ప్రయాసను ఎదుర్కోవాలి. పెద్ద పెద్ద రాళ్లు రప్పలతో కూడిన మార్గం గుండా నడిచి వెళ్ళాలి. ముందుగా ముఖద్వారం వద్ద కాలభైరవున్ని, హనుమంతున్ని దర్శించుకుని మైసమ్మ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుండి వివిధ దేవతామూర్తులను, పలు విగ్రహాలను సందర్శించి చివరగా నాగశేషుని ఆలయం వద్దకు చేరుకొని ఆయన దర్శనంతో తిరుగు ప్రయాణం అవుతారు. మైసమ్మ వద్దకు చేరుకోవడం ఒక ఎత్తైతే నాగదేవుని విగ్రహం దగ్గర చేరుకోవడం మరో ఎత్తని చెప్పవచ్చు. ఏదేమైనా మూడు రోజులు జరిగిన ఈ ఆదివాసి గిరిజన జాతరకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యాతనపల్లి మున్సిపల్ తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ పారిపెల్లి తిరుపతి నెల రోజులుగా ఏర్పాట్లు పర్యవేక్షించగా రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.



**టూరిజం స్పాట్ కు కృషి : ఎమ్మెల్యే వివేక్.**

మందమర్రి మండలం బొక్కల గుట్ట గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర లో పాల్గొని కాలభైరవుడిని దర్శించుకున్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, క్యాతనపల్లి చైర్ పర్సన్ జంగం కళ లు జీడికోటలో దర్బార్ లో పాల్గొన్నారు. ఆదివాసి ప్రతినిధులు, ఆలయ కమిటీ పెద్దలు ఇక్కడి సమస్యలపై వివేక్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర కు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం కింద త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గాంధారి ఖిల్లాను టూరిజం స్పాట్ గా ఏర్పాటు చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు.

### కాంగ్రెస్ పార్టీ లో చేరిన డిప్యూటీ మేయర్

# మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు



**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయం, తార్నాక నుండి భారీ ర్యాలీ గా బయలుదేరి ముందుగ గన్ ఫౌండ్రీ లో ఉన్నా అమరవీరుల స్థూపం ధగరా అమరులకు నివాళులు అర్పించు ఆ తదనంతరం గాంధీ భవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీప దాస్ మున్షి గౌరవనీయులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అంబర్ పేట్ కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ మేయర్ బొంతు రామ్ మోహన్ , మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసిఉద్దీన్, టిటియుసి శివ కుమార్, టిటియుసి పవన్ కళ్యాణ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా ఆపొద్దు



**హైదరాబాద్:** స్థానికులకు ముందస్తు సమాచారం లేకుండా ఏ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపేసినా, రికార్డులో చూపకుండా ఎల్‌సీలు తీసుకొని పనులు చేపట్టినా సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీడీసీఎల్ అధికారులు హెచ్చరించారు. అనధికారికంగా ప్రైవేట్ కాంట్రాక్టర్లు చేపడుతున్న పనులకు మద్దతు తెలిపే అధికారులు, సిబ్బందిని సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. సైబర్‌సిటీ సర్కిల్ కొండాపూర్ డివిజన్ అల్లాపూర్ సెక్షన్‌లో శుక్రవారం ఓ లైన్‌మన్ అనధికారికంగా విద్యుత్ సరఫరా నిలిపివేసి, ఇద్దరు ఆర్టిజన్లతో కలిసి ఓ ప్రైవేట్ భవనానికి విద్యుత్‌తీగలు మార్చడంపై ఫిర్యాదులు వచ్చాయి. దీంతో విచారణ చేపట్టిన అధికారులు ముగ్గురు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేశారు. వేసవిలో నమోదయ్యే సమ్మర్ డిమాండ్, విద్యుత్ సరఫరాలో తలెత్తే అంతరాయాలపై టీఎసఎస్పీడీసీఎల్ సీఎండీ ఎండీ ముషారఫ్ ఫరూఖీ ప్రతిరోజు ఉదయం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. తరుచూ అంతరాయాలు తలెత్తే ప్రాంతాలను గుర్తించి సంబంధిత డివిజన్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్ సరఫరా లేదంటూ తప్పుడు ఫోన్ నెంబర్లతో ఫిర్యాదులు చేసినా, సోషల్ మీడియాలో ఫేక్ ఐడీలతో మెసేజ్‌లు పంపినా వారిపై సైబర్ క్రైంలో ఫిర్యాదులు చేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

# లాస్య నందిత కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్



**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఆదివారం ఉదయం మాజీ మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డితో కలిసి కారా?నాలోని ఆమె నివాసానికి వెళ్లిన కేటీఆర్.. నందిత చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆమె తల్లి, సోదరిని ఓదార్చారు. అనంతరం మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో లాస్య నందిత మరణించారన్న వార్త విని షాక్‌కు గురయ్యానని చెప్పారు. విదేశాల్లో ఉండటం వల్ల ఆమె అంత్యక్రియలకు రాలేకపోయానని తెలిపారు. లాస్య నందితను గత 10 రోజులుగా అనేక ప్రమాదాలు వెంటాడాయని పేర్కొన్నారు. ఏడాది క్రితమే ఆమె తండ్రి సాయన్న మరణించారని తెలిపారు. ఆమె కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు వద్ద ఔటర్ రింగ్‌రోడ్డుపై ఆమె ప్రయాణిస్తున్న కారు ఓ గుర్తుతెలియని భారీ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొన్ని.. అదుపుతప్పి రోడ్డు పక్కనున్న రెయిలింగ్‌ను గుద్దుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో కారు ముందు సీట్లో కూర్చున్న నందిత తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు.

## నాని పవర్పుల్ లైనప్.. వ్వాటే స్టోరిస్!



నాచురల్ స్టార్ నాని 'దసరా' మూవీతో పాన్ ఇండియా మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేసిన ఈ మూవీ మంచి సక్సెస్ సాధించింది. ఈ సినిమా తర్వాత నాని ఇమేజ్, మార్కెట్ అమాంతం పెరిగిపోయింది. దసరా తర్వాత వచ్చిన 'హాయ్ నాన్న' కూడా డీసెంట్ హిట్ అందుకుంది. ఈ రెండు సినిమాల్లో నాని కంప్లీట్ డిఫరెంట్ రోల్స్ తో అలరించాడు. కంటెంట్ ఉన్న కథలు ఎంచుకొని టాలీవుడ్ లో వన్ ఆఫ్ ద ఫైనెస్ట్ పర్ఫామెర్ గా పేరు తెచ్చుకున్న నాని త్వరలోనే 'సరిపోదా శనివారం' అంటూ మరో డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఆడియన్స్ ని అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమా తర్వాత నాని లైనప్ చాలా స్ట్రాంగ్ గా ఉంది. నిన్న నాని బర్త్డే సందర్భంగా అతని అప్కమింగ్ మూవీస్ కు సంబంధించి అప్డేట్స్ వచ్చాయి. ముందుగా సరిపోదా శనివారం గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ కాస్త సినిమా పై అంచనాలను పెంచేసింది. హింసకి దూరంగా ఉండే ఓ సాధారణ యువకుడు వారంలో ఒక్కరోజు అది కూడా శనివారం హింసాత్మకంగా మారితే ఎలా ఉంటుందినే యూనిక్ పాయింట్ తో ఈ సినిమా ఉండబోతోంది. నానితో 'అంటే సుందరానికి' సినిమాని డైరెక్ట్ చేసిన వివేక్ ఆత్రేయ ఈసారి తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి ఓ యూనిక్ పాయింట్ తీసుకొని కంప్లీట్ కమర్షియల్ మూవీని తెరకెక్కిస్తున్నారు. దీని తర్వాత సాహో డైరెక్టర్ సుజిత్ తో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పేరుతో అనౌన్స్మెంట్ వీడియో రిలీజ్ చేశారు. ఈ వీడియోలో సినిమా ఎలాంటి పాయింట్ తో ఉంటుందో చెప్పే ప్రయత్నం చేసారు. వైలెంట్ ని తగ్గించి సంగీతానికి ప్రయారిటీ ఇవ్వాలంటూ ఇందులో చూపించారు. కొందరు విలన్స్ పరిగెడుతుంటారు. వారిని ఓ వ్యక్తి కొట్టి పడేస్తాడు. ఆ తర్వాత అతని లైఫ్ ఎలాంటి మలుపులు తిరిగింది అనేది సినిమా ప్రధాన కథాంశమని చూపించారు. అంతేకాదు ఓ హింసత్మకమైన వ్యక్తి అహింసాత్మకంగా మారితే అతని జీవితం ఎలా తలకిందులు అయింది అనేది ఈ సినిమాలో చూపించబోతున్నారు. ఇందులో నాని పవర్ ఫుల్ రోల్ లో కనిపించబోతున్నాడు. సినిమాలో అతను హింసను ఎందుకు వీడాడు? ఆ తర్వాత ఆయన లైఫ్ ఇలా చేంజ్ అయింది అనే థీమ్ తో ఈ సినిమా ఉంటుందని అనౌన్స్మెంట్ వీడియో చూస్తే అర్థమవుతుంది. '%ా+%' లాగే ఇందులోనూ గన్స్, బుల్లెట్స్ ని హైలైట్ చేసి చూపించారు. దీని తర్వాత బలగం వేణుతో విలేజ్ బ్యాక్ డ్రాప్ రూరల్ ఎమోషనల్ డ్రామా చేయబోతున్నాడు నాని. దిల్ రాజు ప్రొడక్షన్లో రూపొందనున్న ఈ సినిమాకి 'ఎల్లమ్మ' అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు టాక్. మొత్తంగా ఈసారి నాని పలు ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తో ఆడియన్స్ ని అలరించబోతున్నాడు.

## 'యానిమల్' సక్సెస్‌పై రష్మిక సైలెన్స్ దేనికి?



పుష్ప రాజ్ ప్రియురాలు శ్రీవల్లిగా చెరగని ముద్ర వేసిన రష్మిక మందన్నకు యానిమల్ గీతాంజలిగాను అంతే పేరొచ్చింది. ట్రైలర్ చూసి రష్మిక మరీ ఓవర్ యాక్టింగ్ చేస్తోందని విమర్శించిన వాళ్లే సినిమా చూశాక రష్మిక యాప్ట్‌గా తన పాత్రలో జీవించిందని ప్రశంసించారు. రష్మిక మాత్రమే ఆ పాత్రకు సూటబుల్ అని కూడా కొంద రు ప్రశంసించారు. అయితే తనపై వచ్చిన విమర్శలకు కానీ, పొగడ్తలకు కానీ రష్మిక మందన్న ఏనాడూ మీడియ ఎదుట స్పందించింది లేదు. అయితే ఇప్పటికి తనకు సమయం కుదిరిందని తాజా పరిణామం చెబుతోంది. యానిమల్ రిలీజ్ తర్వాత రష్మిక పూర్తిగా తదుపరి చిత్రం కోసం షూటింగ్‌లో బిజీ అయిపో యింది. ఇప్పుడు యానిమల్ భారీ విజ యం గురించి సుదీర్ఘమైన నోట్ రాసింది. అందుకే తాను కొంత సమయాన్ని వెచ్చించి యానిమల్ అద్భుత విజయాన్ని ఎలా స్వాధించాలనుకుంటోందో తెలిపింది. యానిమల్ రిలీజ్ తర్వాత తన కొత్త చిత్రం సెట్ లోకి తిరిగి జాయిన్ అవ్వాల్సి వచ్చింది.




తెలుగు అమ్మాయి శోభితా ధూళిపాళ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎంత మంది తెలుగు హీరోయిన్లు ఉన్నా శోభిత మాత్రం టాలీవుడ్ ని దాటి బాలీవుడ్ కి దూసుకెళ్లిన నటి. ట్రెండ్ కి తగ్గట్టు తనని తాను మౌల్డ్ చేసుకుంటూ నార్త్ బ్యూటీలకు ఏమాత్రం తక్కువ కాదని ప్రూవ్ చేస్తుంది. అమ్మడు ఆ రకంగా ట్రెండ్ ని ఫాలో అవుతుంది కాబట్టే ఆ రేంజ్‌లో ఫాలోయింగ్ దక్కించుకుంది. పుట్టి పెరిగింది తెనాలి అయినా! అమ్మడిలో తెనాలి లక్షణాలు ఎక్కడా కనిపించవు. మోడ్రన్ కల్చర్ కి అలవాటు పడిన బ్యూటీ నిరంతరం అలాగే హైలైట్ అవుతుంటుంది. తెలుగు సంప్రదా యంలో కని పించడం అన్నది చాలా రేర్. శోభిత ఫ్యాషన్ ఎంపికలు..క్యారెక్టర్ల ఎంపిక వంటివి ఆమెని మరింత ఇంకా ముందుకు తీసుకెళు న్నాయి. తాజాగా శోభిత న్యూడిజైన్ లో ఇన్ స్టాకి ఎక్కేసింది. ఇదిగో ఇక్కడిలా షోల్డర్ లెస్ డిజైనర్ ఔట్ ఫిట్ లో శోభిత తన్మయం చెందిస్తుంది. కుర్చీలో శోభిత.. ఆ ముందు టీపాయిలా కనిపిస్తున్న కర్టెన్ లాంటి డిజైన్‌లో తళుకులీనింది. టాప్ లో బ్లాక్ పీస్ ధరించి అంతే మత్తెక్కించే పని పెట్టుకుంది. బాటమ్ డిజైన్ సంథింగ్ స్పెషల్ ఉండేలా చూసు కుంది. కుర్చున్న చైర్ కి మ్యాచ్ అయ్యేలా ఇలా స్టైలిష్ డిజైన్ లో మలిచారు. ఔట్ ఫిట్ లో శోభిత పర్ఫెక్ట్‌గా సెట్ అయింది. కుర్చీలో శోభిత కూర్చున్నా? డిజైన్ చూసి కుర్చీ ముందున్న టీపాయి అనుకోవడం సహజం. ఇక అమ్మడి అలంకరణ గురించి చెప్పేదేముంది. శోభిత మ్యాకప్.. స్కిన్ టోన్..చెవులకు రింగులు ప్రతీది మరింత అందంగా మలిచాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. శోభిత అందానికి కుర్రా ళ్లంతా ఫిదా అవుతున్నారు.



## కుర్చీలో శోభిత టీపాయిలా!

నినాదం సినిమా



## హాట్ సింగర్ స్టేజ్ నే ఊపేసిందిగా!

ఆండ్రియో జర్మేనియా నటిగా మ్యాకప్ వేసుకున్న దగ్గర నుంచి తనలో హాట్ యాంగిల్ వెండి తెరపై హైలై ట్ అవుతుంది తప్ప! బిహెండ్ ది స్క్రీన్ చాలా రేర్ గా నే అలాంటి దుస్తుల్లో కనిపిస్తుంది. లైవ్ పెర్ఫా ర్మెన్స్ లు ఇవ్వడం అన్నది అయితే బాగా తగ్గించేసింది. చాలా అరుదుగానే స్టేజ్ పెర్ఫార్మెన్స్ ఇస్తుంది. వాటితోనే అభిమానులు ఫిదా అవ్వాలి తప్ప అంతకు మించి నో అనేస్తుంది. మరి ఏమనుకుందో ఏమోగానీ అమ్మడు ఇప్పుడిలా సడెన్ గా ఓ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చి ఐయామ్ ఎలైవ్ అగైన్ అనే సింది. ఆండ్రియో మరోసారి రచ్చ రంబోలా చేసిన లైవ్ పెర్ఫార్మెన్స్ ఒచ్చిన స్టాఫ్ ఒకటి నెట్టిం ట వైరల్ అవుతుంది. అందులో ఆండ్రియో హాట్ పెర్ఫార్మెన్స్ కి అంతా ఫిదా అవ్వాల్సిందే. ఆ రేంజ్ లో అమ్మడు వలపు బాణం వేసి కుర్రాళ్లని స్పాట్ లో లాక్ చేసింది. ఇదిగో ఇక్కడిలా సొగసైన దుస్తుల్లో ఆంద్రి యో దూరిపోవడం..ఆపై తడిపొడి అందాల్లో మైక్ పట్టుకుని పాట అందుకుంటే? కింద కుర్రాళ్లంతా రచ్చ రచ్చ చేయడం మాములుగా లేదు. ఆండ్రియా అలా గెంతుతూ పాట పాడుతుంటే? కుర్రాళ్ల గుండెలు ఝల్లుమనేవి. మరోవైపు ఆండ్రియో బ్యూటీ దాడిని తట్టుకోవడం చిన్న విషయమా? షోల్డర్ లెస్ ఔట్..అదీ తొడ పిక్కల వరకూ. అందులో ఆండ్రియో గెంతుంతుంటే? స్టేజ్ కింద నుంచి రెట్టించిన ఉత్సాహంతో కుర్రాళ్లంతా ఉరక లేయడం. ఆ కిక్కే వేరప్పా. మొత్తంగా ఆండ్రియో స్పేజ్ పెర్ఫార్మెన్స్ యువతలో చర్చనీయాంశంగా మారింది. ఆండ్రియో నుంచి ఇలాంటి పెర్ఫార్మెన్స్ కోసం ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నాం. ఇప్పటికీ సాధ్యమైంది? అంటూ ఓ నెటి జనుడు కామెంట్ పోస్ట్ చేసాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741